
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-1-2024 బుధవారం సంపుటి : 29 సంచిక : 334 పేజీలు : 10+4 వెల : 6.50



కొత్త ప్రపంచాన్ని సృష్టిస్తున్న యువత నైపుణ్యం: మోడీ 5లో

సింగరేణి సిఎండిగా బలరామ్‌కు అదనపు బాధ్యత 7లో







## కాళేశ్వరంపై వారంలో న్యాయ విచారణకు ఆదేశం



### ప్రాజెక్టు అవినీతికి బిజెపి వత్తాసు

### మేడిగడ్డను సందర్శించని కిషన్‌రెడ్డి

### నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్

**హైదరాబాద్, జనవరి2,ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి బహిర్గతం చేయడానికి వారం రోజుల్లో జుడీషియల్ విచారణ వేస్తామని నీటి పారుదలశాఖ, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతాప్రమాణాలు పాటించకుండా ఎవరు తప్పు చేసినా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. మంగళవారం మీడియాసెంటర్ పబ్లిసిటిసెల్‌లో ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మెరుగు కోసమే ఏర్పాటైన పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిబంధనలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మార్పు చేసి బిఆర్‌ఎస్ కోసమే రుణాలు ఇచ్చాని ఆరోపించారు. కెఎల్‌ఐపి ప్రాజెక్టు కోసం ఏకంగా లక్షా 27వేల కోట్ల రూపాయలు దోచుకుందాం అని బిఆర్‌ఎస్ బిజెపి కలిసి మంజూరు చేయించుకున్నాయని విమర్శించారు. కాళేశ్వరం రీడిజైన్లను అదనపు అంచనాలను కేంద్రప్రభుత్వం ఎందుకు అంగీకరించిందని ఉత్తమ్ ప్రశ్నించారు. పదేళ్లుగా బిజెపి బిఆర్‌ఎస్ కలిసే ఉన్నాయని ఆయన ఆరోపించారు. అందుకే ఢిల్లీలో లిక్కర్ స్కామ్‌లో కూడా కల్వకుంట్ల కవితను అరెస్టు చేయలేదని ఉత్తమ్ ≫2

కాళేశ్వరంపై సిబిఐ విచారణకు సిద్ధమా: కిషన్‌రెడ్డి 3లో

# కేంద్ర నిధులు పెంచండి

### ఆరోగ్యం, విద్యలో మౌలిక సదుపాయాల నిధులు ఇవ్వండి

### నమామి గంగే తరహాలో మూసీ రివర్ ఫ్రంట్

### వెనుకబడిన జిల్లాల అభివృద్ధి గ్రాంట్ రూ.1800 కోట్లు పెండింగ్

### అర్బన్ గ్రోత్ హబ్‌గా హైదరాబాద్

### సిఎం రేవంత్, డిప్యూటీ భట్టితో నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ కుమార్ భేటీ


మంగళవారం హైదరాబాద్‌లో సిఎం రేవంత్, డిప్యూటీ భట్టితో భేటీ అయిన నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి2:** 16వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి ఇచ్చే నిధుల కేటాయింపు పెరిగేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీతి అయోగ్‌ను కోరారు. ఆరోగ్యం,విద్యలో మౌలిక సదుపాయాల కల్పన కోసం నిధులు కేటాయింపు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సచివాలయంలో నీతిఅయోగ్ వైస్ చైర్మన్ సుమన్‌కుమార్ బేరీ బృందం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలతో సమావేశమయ్యారు.రాష్టసమగ్ర ప్రగతి,అభివృద్ధి అంశాలు,విధాన కార్యక్రమాలు, సహకారంపై చర్చించారు. సమర్థవంతమైన పాలనకు మార్గదర్శక సూత్రంగా కో-ఆపరేటీవ్ ఫెడరలిజం ప్రాముఖ్యతను సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. నీతి అయోగ్, రాష్ట్ర ప్రభుత్వం ఎదుర్కొంటున్న సవాళ్లు పరిష్కరించడానికి కలిసి పనిచేయడానికి అంగీకరించాయి. రాష్ట్రాభివృద్ధి,కీలక రంగాలకు సంబంధించి ప్రాధాన్యతను, రాష్ట్ర అవసరాలను ముఖ్యమంత్రి నీతి అయోగ్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి తమవంతుగా సహకారమందిస్తామన్నారు. కేంద్రం నుంచి అందవలసిన న్యాయమైన కేటాయింపులు, వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం రాష్ట్రానికిచ్చే నిధులు, వనరుల మంజూరు గురించి చర్చించారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లోని సెక్షన్ 94(2) ప్రకారం వెనుకబడిన జిల్లాల అభివృద్ధి గ్రాంట్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.1800 కోట్ల నిధుల విడుదల గురించి చర్చించారు. వినూత్న పాలనా పద్ధతులు, విజయవంతమైన నమూనాలను పరస్పరం సహకరించుకోవాలని అంగీకారం కుదిరింది. స్థానిక సమస్యలు పరిష్కరించడంలో మెరుగైన పద్ధతలను అవలంబించాలని నీతి అయోగ్ సూచించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,సైబర్ సెక్యూరిటీ,డేటా సైన్సెస్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి, రాష్టంలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో గ్రాడ్యుయేషన్ కోర్సులను అభ్యసిస్తున్న యువతలో నైపుణ్యాలను పెంపొందించాలి అని నీతి అయోగ్ వైస్ చైర్మన్ సూచించారు. సోలార్ ఎనర్జీని వినియోగించుకోవడంపై సమావేశంలో చర్చించి రాష్ట్రానికి సహకరించాలని కోరింది. చర్చల్లో భాగంగా రాష్ట్ర సామర్థ్యాలను పటిష్టం చేయడానికి ≫2

# కొత్త మార్గాల్లో 'మెట్రో'



### డిపిఆర్ సిద్ధం చేయాలని సిఎం రేవంత్ ఆదేశం

### ఎయిర్‌పోర్టుకు మెట్రో.. ఎంజిబిఎస్ వయా ఓల్డ్ సిటీ

### 2,3 దశల విస్తరణ, నిర్మాణంపై సిఎం రేవంత్ సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జనవరి2:** నగరంలోని ప్రధాన ప్రాంతాలను కలుపుతూ వెళ్లేలా మెట్రో రైలు నిర్మాణం జరగాలని,దీనికి ప్రతిపాదనలు తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మెట్రోరైలు రెండోదశ, మూడవ దశ విస్తరణ, నిర్మాణంపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. సమీక్షలో భాగంగా మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి రెండో దశ ప్రతిపాదనలపై సమగ్రంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. అత్యధిక మంది ప్రయాణీలకు ఉపయోగపడే విధంగా మెట్రోరైలు ప్రాజెక్టును తీర్చిదిద్దాలని సూచించారు. దీనికోసం హెచ్ఎండిఏ కమిషనర్‌తో సమన్వయం చేసుకుంటూ కొత్త ప్రతిపాదనలు తయారు చేయాలని మెట్రోరైలు ఎండీని ఆదేశించారు. దారుల్‌షిఫా జంక్షన్ నుంచి షాలిబండ వరకు గల మెట్రోరైల్ స్ట్రెచ్ మార్గాన్ని రోడ్డును వెడల్పు చేయాలన్న హెచ్ఎంఆర్ఎల్ చేసిన ప్రతిపాదనలపై పాతబస్తీ ప్రజాప్రతినిధులతో సంప్రదించి దారుల్‌షిఫా జంక్షన్ నుంచి ఫలక్‌నుమా జంక్షన్ వరకు రహదారిని 100 ఫీట్ల వరకు విస్తరించే సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సిఎం సూచించారు. దీని వల్ల పాతనరగం ఇతర ప్రాంతాలతో సమానంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. మెట్రోరైలు నిర్మాణ ప్రణాళికలో భాగంగా పాతనగరంలో వారసత్వ,మతపరమైన నిర్మాణాలు 103 ఉన్నాయని తెలిందని వీటికి నష్టం జరగకుండా చూడాలని ఆకాంక్షించారు. ఈ ప్రక్రియలో అవసరమైతే తానే స్వయంగా కలుగజేసుకుంటానని, ఓల్డ్ సిటీ ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుంటామని పేర్కొన్నారు.

గత ప్రభుత్వం రాయదుర్గం నుంచి శంషాబాద్ ఏయిర్‌పోర్టు వరకు రూ. 6,250కోట్లతో నిర్మించతలపెట్టిన 31 కిలోమీటర్ల ఏయిర్‌పోర్టు మెట్రో ప్లాన్‌ను ప్రస్తుతానికి నిలిపివేయాలని కోరారు. ఈ మార్గంలో ప్రయాణానికి ఇబ్బందులు లేకుండా వెడల్పైన అవుటర్ రింగ్ రోడ్డు ఉందని, దీనికి బదులుగా ఏయిర్ పోర్టుకు మెట్రోను ఎంజీబీఎస్ వయా ఓల్డ్ సిటీతో పాటు ఎల్బీనగర్ నుంచి కూడా కనెక్ట్ చేయాలని అన్నారు. అదే విధంగా నాగోల్ నుంచి ఎల్బీనగర్ వరకు గల 5 కిలోమీటర్ల మేర దూరాన్ని కూడా కలుపుతూ ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. ఏయిర్‌పోర్టు మెట్రోకు సంబంధించి మార్చిన అలైన్‌మెంట్ ప్రకారం వయా ఓల్డ్ సిటీ,ఎల్బీనగర్‌కు సంబంధించి ట్రాఫిక్ అధ్యయనం చేయడంతో పాటు డిపిఆర్ త్వరగా సిద్ధం చేయాలని హెచ్ఎంఆర్ఎల్ ఎండీకి సిఎం సూచించారు. లక్ష్మిగూడ-జల్‌పల్లి-మామిడిపల్లి మార్గంలో కొత్తగా మెట్రో నిర్మాణం కోసం అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా రోడ్డు మధ్యలో 40 ఫీట్ల వెడల్పుతో నిర్మాణం చేసే ప్రణాళికను పరిశీలించాలని సూచించారు. దీనివల్ల నిర్మాణ వ్యయం ≫2


మంగళవారం హైదరాబాద్‌లో ఓ పెట్రోల్ బంక్ వద్ద వాహనదారుల రద్దీ దృశ్యం

## దేశవ్యాప్తంగా ట్రక్కర్ల సమ్మె విరమణ

### కేంద్ర హోంశాఖ చర్చలు సఫలం

### పెట్రోలు కొరతతో హైదరాబాద్‌లో బారులు తీరిన వాహనాలు

**న్యూఢిల్లీ, జనవరి 2:** కేంద్రప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన న్యాయసంహిత చట్టంలో హిట్ అండ్ రన్‌కేసులకు సంబంధించి శిక్షలు జరిమానాలు రెట్టింపుచేయడంపై దేశవ్యాప్తంగా రెండు రోజులపాటు నిర్వహించిననిరసన, సమ్మెనుట్రక్ యజమానులు నిలిపివేసారు.కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్‌భల్లాతో అఖిలభారత మోటార్ ట్రాన్స్‌పోర్టు యూనియన్ ≫2

# నేడు ఢిల్లీకి షర్మిల



### కాంగ్రెస్‌లో విలీనానికి వైఎస్సార్‌టిపి రెడీ

**హైదరాబాద్, జనవరి 2 ప్రభాతవార్త:** వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పాటు విలీనం చేసేందుకు సర్వం సిద్ధమైందన్నారు. బుధవారం వైఎస్ షర్మిల ఢిల్లీ వెళ్లనున్నారు. పార్టీలో చేరడంతో పాటు వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ విలీనం చేయడం తదితర అంశాలపై మంగళవారం షర్మిల అందుబాటులో ఉన్న పార్తీ నేతలతో లోటస్‌పాండ్‌లోని పార్టీ కార్యాలయంలో అత్యవసర భేటి నిర్వహించారు. పార్టీ విలీనం, భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించిన అంశాలపై నేతలతో ఆమె చర్చించారు. కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయడం, నాయకులు పదవులు తదితర అంశాలకు సంబంధించిన ఊహాగానాల నేపథ్యంలో ఈ భేటి జరిగినట్లు తెలిసింది. గురువారం ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీల సమక్షంలో ఆమె పార్టీని విలీనం చేయనున్నట్లు సమాచారం. ఏపి పిసిసి చీఫ్‌గా పనిచేయాలని ఏఐసిసి పెద్దలు కోరారని, అయితే దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పినట్లు సమాచారం. అలా కాకపోతే ఏఐసిసి జనరల్ సెక్రటరీ ≫2

## సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాలకు మంగళం?

**హైదరాబాద్, జనవరి2(ప్రభాతవార్త):** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోభాగంగా సింగూర్ నుంచి సాగునీటిని మళ్ళీంచేందుకు సంగమేశ్వర బసవేశ్వర ఎత్తిపోతల పథకాలను నిర్మించాలనే ప్రతిపాదనకు రాష్ట్రప్రభుత్వం మంగళంపాడనున్నట్లు తెలుస్తోంది. బసవేశ్వర సంగమేశ్వర ఎత్తిపోతల పథకాలకు 2021లో రాష్ట్రప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన కొండపోచమ్మ రిజర్వాయర్ నుంచి సింగూరుకు 20 టిఎంసిల నీటిని తరలించి ఈ రెండు లిఫ్ ఇరిగేషన్ ద్వారా 3.84 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించాలని నాటి బిఆర్‌ఎస్ పాలకులు భావించారు. దీనికిగాను రూ.4,500 కోట్ల అంచనా వ్యయం కలిగిన టెండర్లు కూడా ఖరారు చేసినారు. నిర్మాణపనులు మాత్రం ప్రారంభం కాలేదు.సంగమేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ 12 టిఎంసిల సామర్థ్యంతో నిర్మిస్తే 2.19లక్షల ఎకరాలకు ≫2

### 6 వరకే 'ప్రజా పాలన'

## దరఖాస్తులు స్వీకరణ

-మంత్రి పొన్నం

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ జరుగుతున్నది. ఈనెల 6వ తేదీతో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగియనుంది. దీంతో ప్రభుత్వం గడువును పెంచుతుందా? లేదా? అనే చర్చ రాష్ట్రవ్యాప్తంగా సాగుతోంది. ఈ నేపథ్యంలో దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ క్లారిటీ ఇచ్చారు. ఈనెల 6వ తేదీ వరకు మాత్రమే అప్లికేషన్లు స్వీకరిస్తామనీ, ఆ తరువాత గడువు పొడిగింపు ఉండదని స్పష్టం చేశారు. మంగళవారం తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడిన మంత్రి పొన్నం అర్హులైన వారికి కుటుంబానికి ఒకటిచొప్పున మాత్రమే ప్రభుత్వమే అప్లికేషన్ ఫారమ్‌లను అందజేస్తుందనీ,వాటి ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని ≫2




# బిఆర్‌ఎస్ మళ్లీ దూకుడు!

### లోక్‌సభ ఎన్నికలకు పార్టీ సమాయత్తం

### నేటి నుంచి నియోజకవర్గాల వారీగా సమావేశాలు

### పాల్గొననున్న కెటిఆర్, కేశవరావు, పోచారం, హరీష్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 2:** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో పరువు నిలబెట్టుకునేందుకు బిఆర్‌ఎస్ ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించుకుంటుంది. ఈ మేరకు పార్లమెంట్ నియోజకవర్గాలవారీగా సమావేశాలు నిర్వహించేందుకు సన్నద్ధమమైమైంది. ఈమేరకు తెలంగాణ భవన్ వేదికగా 3వ తేదీ నుంచి నియోజకవర్గాల వారీగా సన్నాహక సమావేశాలు జరగనున్నాయి. పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశాల మేరకు బుధవారం నుంచి సన్నాహక సమావేశాలు నిర్వహించనున్నారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, పార్టీ సెక్రటరీ జనరల్ కేశవరావు, మాజీ స్పీకర్ మధుసూధనాచారి, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కడియం శ్రీహరి, జగదీష్ రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి,మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి తదితర నేతలు సమావేశాలు నిర్వహించనున్నారు. ఈనెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు తొలివిడతా రోజుకు ఒక లోక్‌సభ నియోజకవర్గం చొప్పున సమావేశాలు జరుగుతాయి. సంక్రాంతి తర్వాత 16వ తేదీ నుంచి 21వ తేదీ వరకు రెండో దఫా సమావేశాలు నిర్వహించారు. ఆదిలాబాద్ నియోజకవర్గంతో సన్నాహక సమావేశాలు ప్రారంభం కానుండగా ఆ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్యులని ఆహ్వానించనున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై సన్నాహక భేటీలో చర్చిస్తారు. ముఖ్యనేతల అభిప్రాయాలు తీసుకొని పటిష్టమైన కార్యాచరణ రూపొందించనున్నారు. సన్నాహక సమావేశాల అనంతరం క్షేత్ర స్థాయిలో ప్రచార పర్వాన్ని బిఆర్‌ఎస్ చేపట్టనుంది. తేదీల వారిగా పార్లమెంట్ నియోజకవర్గం సన్నాహక సమావేశాల వివరాలు ఇలా ఉన్నాయి. 3న ఆదిలాబాద్,4న కరీంనగర్,5న చేవెళ్ల, 6న పెద్ద పల్లి, 7న నిజామాబాద్, 8న జహీరాబాద్, 9న ఖమ్మం, ≫2


మగళవారం జపాన్ విమానాశ్రయంలో మంటల్లో కాలిపోతున్న విమానాలు

## భగ్గుమన్న విమానాలు

### టోక్యో విమానాశ్రయంలో రెండు ప్లేన్లు ఢీ..

ఐదుగురు దుర్మరణం 2లో



హిట్ అండ్ రన్ కేసులకు వ్యతిరేకంగా మంగళవారం నాగ్‌పూర్‌లో ఆందోళన చేస్తున్న డ్రైవర్లు

# బిఆర్ఎస్ మళ్లీ దూకుడు!

≫ 10న వరంగల్, 11న మహబాబాబాద్, 12న భువనగిరి నియోజకవర్గాల సన్నాహక సమావేశాలు జరుగనున్నాయి. సంక్రాంతి పండుగ తర్వాత 16న నల్లగొండ, 17న నాగర్‌కర్నూల్, 18న మహబూబ్‌నగర్, 19న మెదక్, 20న మల్కాజ్‌గిరి, 21న సికింద్రాబాద్, హైదరాబాద్ నియోజకవర్గాల సన్నాహక సమావేశాలు జరుగనున్నాయి. ఈ సమావేశాలకు ఆయా పార్లమెంట్ పరిధిలోని ముఖ్యులందరినీ ఆహ్వానించనున్నారు. ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల ఎంపీలు, నియోజకవర్గం పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, జెడ్పీ చైర్మన్లు, మేయర్లు, మాజీ మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు, మాజీ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు మొదలుకొని పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు సమావేశాలకు హాజరవుతారు. తెలంగాణ భవన్‌లో జరిగే ఈ సమావేశాల్లో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. సమావేశానికి హాజరయ్యే ముఖ్యనేతల అభిప్రాయాలు తీసుకుని పటిష్టమైన కార్యాచరణను రూపొందించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం స్వల్ప ఓట్ల శాతం తేడాతోనే అనేక సీట్లు చేజారిన నేపథ్యంలో... వాటిపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా జరగబోతున్న ఈ సమీక్షల అనంతరం ప్రజాక్షేత్రంలో ప్రచార పర్వాన్ని బలంగా నిర్వహించేందుకు కూడా పార్టీ యాంత్రాంగం కసరత్తు చేస్తోంది.

# నేడు ఢిల్లీకి షర్మిల

≫ పోస్టు ఇస్తామని హామి ఇచ్చినట్లు సమాచారం. అంతేకాకుండా తాను రెండు రాష్ట్రాలలో స్టార్ క్యాంపెయినర్‌గా ఉంటనని పేర్కొన్నట్లు తెలిసింది. లోటస్‌పాండ్‌లో సమావేశం అనంతరం కాంగ్రెస్‌లో చేరికపై మీడియా అడిగిన ప్రశ్నలకు షర్మిల స్పందించలేదు. రెండు రోజుల్లో స్పష్టత ఇస్తానని వెల్లడించారు. ఇటీవల మంగళగిరి ఎమ్మెల్యే ఆర్‌కె షర్మిలతో కలిసి నడుస్తానని చెప్పిన విషయంపై స్పందిస్తూ ఆర్కె దన్యవాదాలుతెలిపారు. కాగా మంగళవారం లోటస్‌పాండ్‌లో ముఖ్యనేతల సమావేశం అనంతరం ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి కడపకు వెళ్లారు. అక్కడ నుంచి ఇడుపులపాయలో ఉన్న తండ్రి సమాధి వద్ద నివాళులు అర్పించి, కుమారుడు రాజారెడ్డి వివాహం సందర్భంగా నూతన వధూవరులతో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. బుధవారం షర్మిల ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. అక్కడ పార్టీ ముఖ్యనేతల సమావేశం అనంతరం విలీనం చేయనున్నట్లు తెలిసింది. అయిగే గత నెలలో ఏపి నేతలతో కాంగ్రెస్ అగ్రనేతలు సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో షర్మిల కాంగ్రెస్‌ప పార్టీలో చేరబోతున్నారని ఏపి అధ్యక్షులు రుద్రరాజు స్వయంగా పేర్కొన్నారు. లోటస్ పాండ్‌లో ముఖ్యనేతలతో షర్మిల సమావేశం అనంతరం ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి తూడి దేవేందర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ షర్మిల త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరతారన్నారు. షర్మిలకు ఏఐసిసి కీలక పదవి దక్కే అవకాశం ఉందని చెప్పారు. పార్టీ నేతలకు కీలక పోస్టులు వస్తాయని షర్మిల హామి ఇచ్చారన్నారు.

# ట్రక్కర్ల సమ్మె విరమణ

≫ నాయకులు చర్చలుజరపడం, ఆపై కేంద్రం నుంచి స్పష్టమైన హామీ రావడంతో తాము సమ్మెను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం సాయంత్రం ట్రాన్స్‌పోర్టుయూనియన్‌తో కేంద్ర హోంశాఖ విస్తృత చర్చలుజరిపింది. సమావేశం అనంతరం హోంశాఖ కార్యదర్శి అజయ్ భల్లా మాట్లాడుతూ కొత్తనిబంధన ఇంకా అమలులోకి రాలేదని, ట్రాన్స్‌పోర్టు సంఘాలతో విస్తృత చర్చలుజరిపన తర్వాతనే తుదినిర్ణయం తీసుకుంటామని తెలియజేసారు. అందరితో చర్చించిన తర్వాతనే కొత్త నిబంధన అమలుకు వస్తుందని హామీ ఇచ్చారు. ట్రక్కుడ్రైవర్లు సమ్మెను విరమించాలనికోరడంతో సంఘాలు తమ సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించాయి. కొత్తనిబంధనల కారణంగా హిట్ అండ్‌రన్‌కేసుల్లో జరిమానాను రెట్టింపుచేయడంతోపాటు కనీసం పదేళ్లపాటు కఠిన కారాగారశిక్షను కూడా ప్రస్తావించడంతో రహదారులపై ఇక తాము వాహనాలు నడపడం కష్టమని చెపుతూ ట్రక్ యజమానులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. డిల్లీ, ముంబయి, కోల్‌కత్తా, అహ్మదాబాద్, లక్నో, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లోకూడా ట్రక్కులు, ఆయిల్ ట్యాంకర్లు లేకపోవడంతో మొత్తం వాహనాలన్నీ నిలిచిపోయాయి. ఆయిల్ ట్యాంకర్లు రాకపోవడంతో పలుచోట్ల బైకులకు రెండు లీటర్లు, కార్లు వంటి వాటికి ఐదు లీటర్లకు మించి పోసిన సందర్భాలు కనిపించలేదు. అన్ని పెట్రోలు బంకులవద్ద బారులు తీరిన బైకర్లు, కార్ల యజమానులు కనిపించారు. ఇక రెండు తెలుగురాష్ట్రాలకు సంబంధించి ఎలాంటి ఆటంకాలు ఉండవని ఆలిండియా పెట్రోలియం డీలర్స్ కన్సార్టియమ్ జాయింట్ సెక్రటరీ రాజీవ్ అమరమ్ తెలిపారు. బుధవారం నాటికి పెట్రోలు బంకులన్నింటికీ ఆయిల్ ట్యాంకర్లు వెళతాయని, పరిస్థితి సాధారణ స్థాయికి వస్తుందని రాజీవ్ తెలిపారు. కొత్త చట్టంలో ఏడు లక్షల జరిమానా, పదేళ్ల జైలుశిక్ష ఉంటేనే ఇలాంటినేరాలుతగ్గుతాయని సిఫారసులుచేసారు. ఈ నిబంధనను ఎత్తివేయాలనికోరుతూ తీవ్రస్థాయిలో నిరసన తెలిపారు. తక్షణమే సవరణలు తీసుకురావాలనికోరారు. ఒక్క తెలంగాణలోనే 5.80 లక్షల గూడ్స్ వాహనాలు వాటిలో 1.80 లక్షలవరకూ భారీ వాహనాలు నిత్యం రవాణారంగంలో రాకపోకలు సాగిస్తుంటాయి. కొన్ని బంకుల్లో పెట్రోలు డీజిల్ సమృద్ధిగా ఉన్నప్పటికీ శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందన్న వాదనతో పోలీసులు వీటినికూడా మూయించివేసారు. దీనితో మహానగరంలో పెట్రోలుకోసం కటకట ఏర్పడింది.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:02/01/24

DAY - SINGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 297644
2nd Prize Rs.7000/- 23605
3rd Prize Rs.3500/-
00359 06556 23514 37507 51576
53302 73676 75437 85923 99023
4th Prize Rs.200/-
0914 0961 1156 2778 3006 3290 4310
4614 5981 6343
5th Prize Rs.100/-
1426 2364 2688 3282 4760 7070 7626
8822 8876 9964
6th Prize Rs.50/-
0208 2035 3939 5491 6993 8249 9443
0249 2038 4164 5551 7175 8276 9454
0324 2131 4216 5797 7251 8313 9487
0572 2146 4221 5850 7327 8423 9504
0884 2298 4429 5870 7407 8456 9780
0908 2514 4459 5893 7517 8495 9866
1097 2546 4467 5936 7579 8501 9877
1119 2699 4643 6107 7621 8606 9963
1418 2845 4647 6190 7675 8641 9971
1480 2867 4846 6368 7680 8644 9976
1665 2873 4903 6491 7682 8755
1702 2876 5006 6563 7947 8768
1757 3275 5225 6792 8153 8965
1874 3675 5415 6837 8184 9085
1920 3904 5432 6980 8209 9396

DAY - KUIL SERIES Dr No:220
1st Prize Rs.100000/- 862981
2nd Prize Rs.7000/- 54323
3rd Prize Rs.3500/-
00032 04493 12647 20687 34388
53169 54169 56522 91422 97230
4th Prize Rs.200/-
1282 1366 1728 5828 6657 8021 8030
8121 8646 9936
5th Prize Rs.100/-
0717 0750 2125 2425 4242 6051 6169
7602 7686 9013
6th Prize Rs.50/-
0033 1537 2890 4432 5946 7711 9115
0334 1578 2986 4513 6021 7758 9244
0393 1588 3009 4559 6043 7759 9269
0509 1605 3054 4620 6315 7764 9421
0528 1658 3434 4624 6495 7780 9424
0548 1904 3436 4833 6566 7932 9552
0626 1947 3664 4887 6680 8053 9553
0689 2105 3803 4962 6800 8085 9682
0925 2179 4029 5186 6879 8209 9903
0973 2307 4147 5439 6895 8569 9981
1204 2418 4201 5511 6935 8720
1215 2471 4211 5556 7158 8813
1250 2511 4367 5733 7191 8837
1331 2671 4393 5824 7345 8908
1531 2743 4430 5832 7347 9100

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:02/01/24

DAY - ROSA SERIES Dr No:220
1st Prize Rs.100000/- 184678
2nd Prize Rs.7000/- 28996
3rd Prize Rs.3500/-
01067 07857 23032 34404 43012
51835 57338 74995 79051 86442
4th Prize Rs.200/-
0689 1714 2086 3209 4423 4597 4724
4745 8642 9133
5th Prize Rs.100/-
1283 1530 1685 2388 5581 5849 6116
6125 7808 8976
6th Prize Rs.50/-
0065 1920 3238 4330 6002 7343 8932
0225 1967 3271 4462 6047 7465 9097
0408 2118 3282 4673 6140 7538 9135
0545 2177 3507 4735 6156 7607 9157
0558 2414 3547 4805 6167 8028 9182
0569 2421 3559 4812 6376 8048 9349
0847 2557 3606 4911 6506 8070 9383
1040 2594 3637 4936 6546 8091 9411
1056 2679 3830 4987 6711 8249 9701
1219 2823 3925 5024 6804 8338 9705
1481 2923 4000 5380 6856 8467
1554 2979 4004 5384 6978 8663
1663 3076 4021 5586 7108 8698
1811 3186 4032 5626 7140 8781
1906 3214 4123 5914 7192 8885

DAY - DEAR SERIES Dr No:220
1st Prize Rs.100000/- 437939
2nd Prize Rs.7000/- 89424
3rd Prize Rs.3500/-
17596 20337 26734 37406 48224
53527 73886 86317 89357 91945
4th Prize Rs.200/-
1914 2026 2861 3384 5056 6019 6090
6802 8668 9762
5th Prize Rs.100/-
0905 1786 1993 4249 5783 6447 7499
9149 9650 9711
6th Prize Rs.50/-
0070 1297 2715 4077 5831 7166 8904
0217 1308 2770 4133 5906 7341 8991
0255 1449 2785 4177 6189 7419 9089
0283 1516 2799 4280 6268 7482 9384
0306 1525 2857 4389 6381 7715 9618
0372 1581 2878 4429 6451 7772 9635
0417 1816 3012 4811 6471 7861 9727
0456 1838 3211 4829 6683 8368 9742
0640 2021 3313 4960 6748 8380 9852
0731 2306 3422 4988 6819 8457 9945
0752 2481 3506 5306 6822 8470
0821 2483 3764 5384 6907 8588
1115 2553 3815 5485 6940 8632
1258 2619 3960 5678 7093 8653
1274 2660 4053 5700 7159 8784

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:02/01/24

DAY - THANGAM SERIES Dr No:220
1st Prize Rs.100000/- 338307
2nd Prize Rs.7000/- 41299
3rd Prize Rs.3500/-
02913 29700 58680 74756 79359
82172 83981 86872 94954 95207
4th Prize Rs.200/-
0190 1475 2801 3190 3717 4596 5911
7100 8271 8670
5th Prize Rs.100/-
0009 0168 1282 1936 2229 3067 4566
4641 5983 8310
6th Prize Rs.50/-
0046 1549 2815 3949 5664 7129 8409
0141 1695 2861 4144 5756 7401 8499
0206 1698 2990 4204 6084 7410 8703
0304 1733 3012 4421 6151 7428 8934
0383 1753 3167 4512 6166 7473 8939
0467 1782 3194 4572 6243 7487 9054
0471 1815 3200 4685 6281 7607 9282
0515 1931 3273 4703 6353 7668 9327
0626 1974 3307 4754 6476 8019 9432
0639 2048 3365 4868 6571 8037 9816
0737 2081 3479 4905 6690 8040
1014 2210 3779 4974 6740 8046
1439 2382 3817 5244 6756 8134
1513 2404 3902 5419 7065 8270
1519 2553 3947 5662 7079 8389

DAY - VAIRAM SERIES Dr No:79
1st Prize Rs.50000/- 761962
2nd Prize Rs.7000/- 42077
3rd Prize Rs.3500/-
04285 05824 16435 21161 32421
61127 61218 65202 69738 90667
4th Prize Rs.200/-
0840 1102 1923 4455 6050 7517 9254
9353 9755 9943
5th Prize Rs.100/-
0786 2093 3260 4072 4380 5377 6477
7808 8811 9865
6th Prize Rs.50/-
0348 1290 2771 3762 5079 7019 8945
0387 1353 2855 3865 5160 7171 9045
0465 1542 2921 3959 5407 7237 9082
0518 1583 2932 4088 5560 7263 9286
0552 1660 2940 4165 5788 7417 9363
0593 1669 3028 4177 5963 7452 9651
0627 1914 3094 4374 6052 7466 9712
0735 2017 3271 4423 6086 7597 9776
0875 2022 3289 4443 6087 7991 9958
0973 2043 3339 4612 6211 8177 9968
0978 2159 3439 4684 6253 8199
1013 2247 3457 4895 6288 8204
1151 2363 3519 4974 6753 8296
1270 2555 3577 4998 6920 8365
1278 2616 3692 5062 6934 8929

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:02/01/24

DAY - NALLANERAM SERIES Dr No:220
1st Prize Rs.50000/- 544231
2nd Prize Rs.7000/- 40934
3rd Prize Rs.3500/-
03209 33441 38383 53062 53298
54963 61144 62650 81085 84158
4th Prize Rs.200/-
0114 0353 0561 0863 1819 4094 6759
7539 7730 9405
5th Prize Rs.100/-
0208 5669 5724 5957 6451 6662 9306
9369 9564 9734
6th Prize Rs.50/-
0081 1915 3420 4774 6174 8063 8728
0463 1947 3434 4839 6203 8097 8785
0483 2056 3495 4875 6323 8210 8868
0568 2086 3659 5012 6326 8287 8870
0665 2134 3713 5090 6331 8382 8886
0686 2207 3774 5270 6427 8384 8981
0869 2244 3779 5481 6625 8416 9051
1016 2380 3805 5490 6827 8463 9225
1088 2484 3876 5572 7094 8465 9629
1135 2575 4035 5579 7187 8528 9730
1231 2629 4157 5604 7214 8534
1368 2728 4449 5620 7388 8559
1569 2812 4559 5768 7519 8607
1618 2844 4679 5977 7524 8609
1642 2904 4687 5991 7789 8624

DAY - MANI SERIES Dr No:79
1st Prize Rs.50000/- 672244
2nd Prize Rs.7000/- 44417
3rd Prize Rs.3500/-
05499 23127 24051 41378 56520
57311 61784 64686 65659 95906
4th Prize Rs.200/-
0143 0405 5649 6262 6509 6953 7059
7294 9141 9436
5th Prize Rs.100/-
0071 1928 2461 2905 3358 4153 4338
6380 7718 9667
6th Prize Rs.50/-
0028 1474 2840 4199 5647 7836 8927
0057 1801 2924 4343 5761 7900 8930
0065 1909 2975 4361 5807 7994 9055
0233 2034 3006 4366 5823 8050 9085
0241 2088 3206 4548 5863 8082 9166
0312 2092 3281 4593 6013 8101 9177
0526 2199 3424 4793 6485 8161 9193
0743 2207 3501 4916 6576 8215 9271
0784 2356 3690 5016 6625 8239 9968
0809 2401 3747 5018 6900 8568 9979
0881 2495 3886 5295 7173 8594
1014 2549 3891 5359 7454 8637
1139 2647 4046 5510 7551 8724
1346 2687 4075 5562 7717 8768
1382 2699 4094 5619 7723 8819

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:02/01/24

DAY - KUMARAN SERIES Dr No:220
1st Prize Rs.50000/- 945683
2nd Prize Rs.7000/- 23933
3rd Prize Rs.3500/-
11496 14443 31602 34798 38399
52940 55810 59816 85366 97078
4th Prize Rs.200/-
0445 0880 1722 4253 4977 5007 6630
8014 9335 9701
5th Prize Rs.100/-
0043 0418 2928 3734 4708 4775 5071
5171 8657 9444
6th Prize Rs.50/-
0057 1087 2259 4488 5896 7486 8940
0099 1096 2379 4679 5959 7496 9011
0139 1272 2800 4731 6154 7567 9035
0371 1319 2821 4923 6334 7612 9229
0457 1360 2910 4927 6376 7656 9305
0614 1362 2988 5012 6478 7667 9309
0647 1398 3021 5140 6547 7987 9447
0796 1457 3311 5150 6584 8172 9827
0819 1523 3568 5153 6797 8278 9859
0871 1686 3682 5393 6823 8316 9956
0876 1768 3896 5470 6898 8448
0890 1940 3970 5545 6905 8513
0900 2046 4128 5572 6908 8692
0915 2047 4235 5653 7057 8696
0932 2129 4264 5864 7406 8799

DAY - VISHNU SERIES Dr No:220
1st Prize Rs.50000/- 965841
2nd Prize Rs.7000/- 53257
3rd Prize Rs.3500/-
15164 17066 26825 33503 46951
65866 65870 69927 80253 92417
4th Prize Rs.200/-
2759 3982 4267 4549 4896 5083 6051
6208 9275 9844
5th Prize Rs.100/-
0542 0873 1327 2676 4765 5686 6438
6735 8587 8802
6th Prize Rs.50/-
0076 1786 3237 4481 6150 7275 8469
0212 1794 3353 4526 6159 7308 8580
0293 1848 3371 4617 6250 7340 8807
0588 1857 3381 4849 6340 7399 8855
0646 1931 3651 5032 6431 7455 8988
0982 1965 3675 5077 6449 7502 9177
1023 2517 3746 5086 6574 7568 9260
1178 2544 3861 5140 6597 7604 9359
1365 2735 4044 5289 6633 7832 9588
1519 2744 4060 5376 6775 7854 9736
1691 2885 4138 5404 6829 8256
1701 2942 4144 5464 6887 8283
1749 3140 4226 5474 6889 8296
1775 3174 4327 5588 6891 8425
1779 3190 4356 6079 7073 8429

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:02/01/24

SWARNALAXMI SERIES Dr No:220
1st Prize Rs.50000/- 351345
2nd Prize Rs.7000/- 73948
3rd Prize Rs.3500/-
16439 27136 27894 38638 49623
51728 62734 73638 84490 95194
4th Prize Rs.200/-
1485 1980 2223 3378 3723 4421 5376
6302 7464 8257
5th Prize Rs.100/-
0950 2715 3513 3882 4167 5021 5327
6980 7709 7779
6th Prize Rs.50/-
0019 1881 3582 5035 5832 7149 9176
0135 2119 3643 5083 5846 7301 9221
0342 2176 3747 5203 5952 7431 9287
0387 2207 3765 5224 6078 7557 9401
0392 2272 3871 5241 6104 8099 9488
0513 2412 4182 5367 6155 8128 9572
0821 2430 4234 5396 6244 8168 9632
0931 2584 4438 5425 6792 8191 9657
1055 2777 4474 5518 6794 8361 9709
1148 2848 4513 5547 6859 8469 9826
1175 2973 4541 5555 6905 8912
1388 3151 4591 5588 6952 8967
1434 3152 4602 5635 6973 9057
1730 3436 4796 5765 7062 9128
1751 3555 4801 5795 7089 9134

DAY - LION SERIES Dr No:79
1st Prize Rs.50000/- 126833
2nd Prize Rs.7000/- 61889
3rd Prize Rs.3500/-
15616 26361 37710 48318 59343
59802 61189 72841 83705 94499
4th Prize Rs.200/-
3377 3560 3903 5554 5592 5740 6131
6634 6796 9988
5th Prize Rs.100/-
0503 1192 1666 1724 3107 3824 4479
5304 6392 9589
6th Prize Rs.50/-
0030 1883 3227 4542 6690 7624 9346
0081 1981 3451 4670 6746 7831 9371
0208 2140 3527 4694 6815 8050 9385
0266 2149 3581 4885 6818 8162 9416
0486 2190 3626 4908 6857 8209 9420
0547 2243 3627 4980 6900 8436 9436
0600 2338 3792 5498 6914 8639 9444
0877 2438 3817 5515 6940 8663 9498
0904 2680 3863 5564 6964 8768 9522
1085 2693 4171 5701 6967 8777 9699
1261 2694 4217 5991 6968 8821
1294 2751 4367 6301 7071 8956
1331 2954 4393 6552 7209 9037
1502 3149 4510 6580 7493 9141
1654 3187 4523 6625 7535 9231

# కాళేశ్వరంపై వారంలో న్యాయ విచారణకు ఆదేశం

≫ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి బహిర్గతం చేస్తామని ప్రజలకు ఇచ్చిన మాటప్రకారం జుడీషియల్ విచారణచేస్తాం. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి సాగునీటి ప్రాజెక్టు కార్పొరేషన్‌లకు నిధులు ఇవ్వలేదని కానీ బ్యాంక్ రూరల్ ఎలాక్ట్రిఫిషల్ ద్వారా లోన్స్ కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం లోన్ ఇచ్చింది. కిషన్‌రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టుపై చేసిన వ్యాఖ్యలు సత్యదూరం అని ఆయన విమర్శించారు. బిజెపి బిఆర్ఎస్ పదేళ్ళపాటు కలిసి పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పదిరోజులు కాలేదు మామపై బురదను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షా27వేల కోట్ల రూపాయల రుణం కేంద్రం ఇవ్వలేదా అని ఆయన ప్రశ్నించారు. మేడిగడ్డ వద్ద ఐదు ఫీట్లు పియర్స్ కుంగితే కిషన్‌రెడ్డి ఎందుకు క్షేత్రస్థాయిలో పరిశీలకు వెళ్ళలేదని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వమే కదా ఫైనాన్స్ చేసింది మీకు కనీస బాధ్యతలేదా అని ఆయన ప్రశ్నించారు. ప్రాజెక్టు అంచనా వ్యయం 80వేల కోట్లను ఏకంగా లక్షా27కోట్ల రూపాయలకు ఎందుకు అనుమతి ఇచ్చారని ఆయన అడిగారు. ప్రతిపక్షనాయకులపై తప్పుడు కేసులు పెట్టి ఇడిసిబిఐ ఉసిగొలిపే బిజెపి నాయకులు ఎందుకు కెసిఆర్ పై ఇడికేసులు పెట్టలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ఏటిఎం అని అనే మోడి, అమిత్‌షా, నడ్డా ఎందుకు విచారణకు ఆదేశించలేదు. లిక్కర్ స్కామ్‌లో ఎందుకు కవితను అరెస్టుచేయలేదు. పదేళ్ళపాటు లక్షకోట్లు బిఆర్ఎస్ తిన్నారని ఆరోపించిన మీరు ఎందుకు సిబిఐ విచారణ చేయలేదు. మేడిగడ్డ డ్యామేజ్ నిర్మాణ సంస్థ భరించాలి. ఇరిగేషన్‌పై శ్వేత పత్రం విడుదల చేస్తాం. బిజెపి బిఆర్ఎస్ 3500 రోజులు కలిసి పనిచేశాయి. ఇరిగేషన్‌లో జరిగిన అవినీతిలో బిజెపి బిఆర్ఎస్ ఇరువురు భాగస్వాములే అని ఆయన అన్నారు.

# 6 వరకే 'ప్రజా పాలన' దరఖాస్తులు స్వీకరణ

≫ చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని సిబిఐ దర్యాప్తు చేయించకుండా గత బీఆర్ఎస్ పాలకులను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడే యత్నం చేస్తోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ కేసీఆర్ ప్రతిపాదిత బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి చిలుకపలుకులు పలుకుతున్నారనీ, కేసీఆర్ స్క్రిప్టునే కిషన్ రెడ్డి చదివి వినిపించారని వ్యాఖ్యానించారు. సిబిఐ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తుందనీ, రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసినా రాయకపోయినా కేంద్ర మంత్రి హోదాలో కేంద్ర పెద్దలకు లేఖ రాసి విచారణ జరిపించవచ్చని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ పాలన ఉన్నప్పటికీ తామే అడ్డుపడుతున్నట్లు కిషన్ రెడ్డి మాట్లాడుతున్నారనీ, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండే సిబిఐ విచారణ జరిపితే ఏం జరుగుతుందో అందరికీ తెలుసన్నారు. సిబిఐ దర్యాప్తు చేస్తున్న లిక్కర్ స్కాం, సహారా స్కామ్‌లతో పాటు ఇతర అంనేక స్కామ్‌లలో ఎంతమందికి శిక్ష పడిందో చెప్పాలని డిమాండ్ చేశారు. అనవరస రాజకీయం కాకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం నిధులు విడుదల చేసేలా కిషన్ రెడ్డి సహకరించాలని సూచించారు. కేంద్రం తీసుకున్న న్యాయ సంహిత 2023 చట్టంపై దేశవ్యాప్తంగా ట్రక్కు డ్రైవర్లు ఆందోళన చేస్తుంటే కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. డ్రైవర్ల ధర్నా చాలా సెన్సిటివ్ ఇష్యూ అనీ, ఈ విషయంలో బీజేపీ రాష్ట్ర ఎంపీలు వెంటనే కేంద్రం జోక్యాన్ని కోరాలని ఈ సందర్భంగా మంత్రి పొన్నం స్పష్టం చేశారు.

# కొత్త మార్గాల్లో 'మెట్రో'

≫ తగ్గుతుందని తెలిపారు. ఇదే మార్గంలో ట్రాన్సిట్ ఓరియెంటెడ్ డెవలప్‌మెంట్ కోసం స్ట్రెచ్ వెంట అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని సూచించారు. ఓల్డ్ సిటీతో పాటు దాని చుట్టుపక్కల అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. కొత్త అలైన్‌మెంట్ వల్ల తక్కువ దూరంతో అత్యధిక ప్రయాణ ప్రయోజనం జరిగేలా నిర్మాణ వ్యయం తక్కువయ్యేలా చూడాలని సిఎం ఆదేశించారు. అదేవిధంగా ప్రస్తుత మెట్రోకారిడార్లకు సమీపంలో ఉన్న ప్రాంతాలకు మెట్రోరైలు విస్తరణ చేపట్టి నగరం నలుదిశలా అభివృద్ధి జరిగేలా సిద్ధం చేయాలని మెట్రో రైల్ ఎండీని ఆదేశించారు. మెట్రో రైలు విస్తరణకు సంబంధించి ప్రతిపాదనలు ఈ విధంగా ఉన్నాయి. మియాపూర్-చందానగర్-బిహెచ్‌ఈఎల్- పటాన్‌చెరు (14కిలో మీటర్లు), ఎంజీబీఎస్-ఫలక్‌నుమా-చంద్రాయణగుట్ట, మైలార్‌దేవర్‌పల్లి-పీ7 రోడ్డు-ఏయిర్ పోర్టు (23 కిలోమీటర్లు), నాగోల్-ఎల్బీనగర్-ఓవైసి హాస్పటల్-చంద్రాయణగుట్ట- మైలాదేవర్‌పల్లి- ఆరాంఘర్-న్యూహైకోర్టు ప్రతిపాదిత ప్రాంతం రాజేంద్రనగర్(19కిలోమీటర్లు), కారిడార్3లో భాగంగా రాయదుర్గం నుంచి ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ వరకు(విప్రో జంక్షన్ నుంచి అమెరికన్ కాన్సులేట్) వయా బయోడైవర్సిటీ జంక్షన్, ట్రిపుల్ ఐటీ జంక్షన్, ఐఎస్‌బీ రోడ్డు(12 కిలోమీటర్లు), ఎల్బీనగర్-వనస్థలిపురం-హయాత్‌నగర్(8 కిలోమీటర్లు) ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయి. వీటికి సంబంధించి ప్రణాళికలు త్వరగా సిద్ధం చేసి సెంట్రల్ అర్బన్ డెవలప్‌మెంట్ అండ్ హౌసింగ్ మినిస్టర్ హర్దీప్‌సింగ్ పూరికి డ్రాఫ్ట్ లెటర్‌ను సిద్ధం చేసి పంపించాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్‌డెవలప్‌మెంట్ ముఖ్యకార్యదర్శితో మెట్రో రైలు ఎండీని సిఎం ఆదేశించారు. 40 కిలోమీటర్ల మేర మూసి రివర్ ఫ్రంట్ ఈస్ట్-వెస్ట్ కారిడార్‌ను మెట్రో రైలు ప్రాజెక్టులో చేర్చాలని సూచించారు. తారామతి నుంచి నార్సింగి వయా నాగోల్, వయా ఎంజీబిఎస్ చేపట్టాలని పేర్కొన్నారు. శ్రీశైలం హైవేపై ఏయిర్‌పోర్టు ప్రాంతం నుంచి కందుకూరు వరకు మెట్రోరైలు కనెక్టివిటీని కూడా ప్లాన్ చేయాలని సూచించారు. ఇక్కడ ఫార్మాసిటీ కోసం భూములను ఈ ప్రాంతంలో సేకరించడం జరిగిందని, అందువల్లే మెట్రో కనెక్టివిటీ అవసరమని అన్నారు. జెబిఎస్ మెట్రో స్టేషన్ నుంచి శామీర్‌పేట్ వరక కండ్లకోయ, మేడ్చల్ వరక మెట్రో రైలు మూడవ దశ విస్తరణ జరగాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో సిఎస్ శాంతికుమారి, ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్‌రెడ్డి, సిఎంఓ కార్యదర్శి షానవాజ్ ఖాసీం, సిఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం తమిళనాడులోని తిరుచిరాపల్లి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టును ప్రారంభించిన అనంతరం నమూనా పరిశీలిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో సిఎం స్టాలిన్ తదితరులు

# భగ్గుమన్న విమానాలు

## టోక్యో విమానాశ్రయంలో రెండు ప్లేన్లు ఢీ..

## ఐదుగురు దుర్మరణం

**టోక్యో, జనవరి 2:** జపాన్ ఎయిర్‌పోర్టులో మంగళవారం ఘోరప్రమాదంసంభవించింది. రాజధాని టోక్యోలోని ఓ విమానాశ్రయం రన్‌వేపై ఉన్న విమానంలో అనూహ్యంగా మంటలు చెలరేగాయి. హోకియాడో నుంచి వస్తున్న జపాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన జెఎఎల్-516 విమానం ప్రమాదానికి గురైంది. హనెడా ఎయిర్ పోర్టులో ల్యాండ్ అవుతుండగా మంటలు వ్యాపించినట్లు అంతర్జాతీయ మీడియాపేర్కొంది. దీంతో విమానంలోని 379 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బందిని తక్షణమే ఖాళీ చేయించారు. ఈ ప్రమాదంలో ఐదుగురు మృత్యువాత పడిన అధికారులు తెలిపారు. విమానంనుంచి పెద్దఎత్తున మంటలు ఎగిసిపడుతున్న ఫొటోలు, విడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. తర్వాత అగ్నిమాపక సిబ్బంది విమానాశ్రయానికి చేరుకుని.. దాదాపు 70 ఫైర్‌ఇంజిన్‌లతో మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గల స్పష్టమైన కారణం తెలియరాలేదు కానీ.. విమానం ఎయిర్‌పోర్టులో ల్యాండ్‌అవుతుండగా అక్కడే ఉన్న కోస్ట్‌గార్డ్ విమాన్నా ఢీకొనడం వల్లే ఈ ఘటన జరిగినట్లు విమానాశ్రయ అధికారులు జాతీయ మీడియా ఎన్‌హెచ్‌కెకు తెలిపారు. ప్రమాద ఘటనపై విచారణ జరుపుతున్నట్లు పేర్కొన్నారు. అయితే కోస్టుగార్డ్ ఎయిర్‌క్రాఫ్ట్‌లో మొత్తం ఆరుగురు సిబ్బంది ఉండగా.. వారిలో పైలట్ ప్రమాదం నుంచి తప్పించుకోగా మిగతా అయిదుగురు మరణించినట్లు విమానాశ్రయ అధికారులు తెలిపారు. ఘటన తర్వాత హనెడా విమానాశ్రయాన్ని పూర్తిగా మూసివేసినట్లు చెప్పారు.

# సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాలకు మంగళం?

≫ ఆయకట్టుకు సాగునీరు వస్తుందని అంచనావేశారు. దీని నిర్మాణంకోసం 2,653 కోట్ల రూపాయలు వ్యయం చేయాలని అంచనాలు రూపొందించారు. జహీరాబాద్, నారాయణఖేడ్, ఆందోల్ నియోజకవర్గాల్లో ఈ ఎత్తిపోతలకు ఆయకట్టు ఉంది. సంగమేశ్వర నిర్మాణం కోసం 2337 కోట్ల రూపాయలకు కాంట్రాక్టర్ ఒప్పందం జరిగింది. మూడు పంపుహౌజ్‌లు నిర్మాణం చేయాలని ప్రణాళికలో పేర్కొన్నారు.

దీనికోసం 140మెగావాట్‌ల విద్యుత్ అవసరం అవుందని భావించారు. 206.4 కిమి మేరకు ప్రధాన కాల్వ తవ్వాల్సి ఉంది. ఇక బసవేశ్వర లిఫ్ట్‌తో 8టిఎంసిలు వినియోగించి లక్షా 65వేల ఎకరాలకు నీరు అందించాలనే లక్ష్యంతో టెండర్ పిలిచారు. రూ.1428 కోట్లతో కాంట్రాక్టు ఒప్పందం చేసుకొన్నారు. ఈ పథకంకు 70 మెగావాట్స్ విద్యుత్ అవసరం అవుతుంది. ఈ పథకంకు నాబార్డు 2వేల కోట్ల రూయాలు రుణం ఇవ్వడానికి అంగీకరించినా పనులు ముందుకు సాగలేదు.

కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం దుబారాను తగ్గించడానికి ఈ రెండు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణాలను నిలిపివేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. మంత్రి దామోదరరాజనర్సింహా ఇటీవల నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశమై చిన్నచిన్న ఎత్తిపోతల పథకాలతో ఎక్కువ ఆయకట్టు పరిధిలోకి తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించినట్లు తెలిసింది.

## వారం - వర్జ్యం

తేది : 03-01-2024, బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
సప్తమి రా.7.49, ఉత్తర మ.2.45
వ.రా.12.08-1.55,
దు.ఉ.11.57-12.41, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం ఉ9.10-9.40,
రాహుకాలం 12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఆరోగ్యం నలతగా ఉంటుంది.

**వృషభం:** భూ వివాదాలు తీరి లబ్ది పొందుతారు. అనుకోని అతిథుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి

**మిథునం:** కొత్త పనులు చేపడతారు. మీ అంచనాలు, ఊహలు నిజమవుతాయి.

**కర్కాటకం:** అందరిలోను ప్రత్యేక గుర్తింపు పొందుతారు. ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**సింహం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆరోగ్య సమస్యలను అధిగమిస్తారు.

**కన్య:** ఉద్యోగులకు ఎదురైన ఒత్తిడులు సన్నిహితుల సాయంతో తొలగించుకుంటారు. ధనలాభం.

**తుల:** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. నూతన అవకాశాలు లభిస్తాయి.

**వృశ్చికం:** కుటుంబంలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. దైవదర్శనం.

**ధనుస్సు:** తండ్రి నుండి కీలక సమాచారం అందుతుంది. పోటీపరీక్షలలో పాల్గొంటారు.

**మకరం:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం:** ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. నూతన వ్యక్తులు పరిచయమైన సహాయం అందిస్తారు

**మీనం:** వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురైనా అధిగమిస్తారు. ధన, వస్తు లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కేంద్ర నిధులు పెంచండి

≫ గాను స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్(ఎస్ఐటి)ను రాష్ట్రంలో ఏర్పాటుపై దృష్టి సారించారు.

**మూసీ రివర్ ఫ్రంట్...**

అంతర్జాతీయ అత్యుత్తమ స్థాయిలో పిపిపి మోడల్ ద్వారా సబర్మతి రివర్ ఫ్రంట్, నమామి గంగే వంటి ప్రాజెక్టుల మాదిరిగానే మూసి రివర్ ఫ్రంట్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి కోసం సాంకేతిక సహకారం అందించాలని కోరారు. మురుగునీటి శుద్ధి ప్లాంట్స్ ఏర్పాటు కోసం సహకరించాలని కోరారు.

**అర్బన్ గ్రోత్ హాబ్‌గా హైదరాబాద్**

హైదరాబాద్‌ను కాలుష్యరహిత నగరంగా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వ సహకారం అందించాలని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని సిఎం నీతి ఆయోగ్‌ను కోరారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, ప్రజల సంక్షేమం, శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని భాగస్వామ్యంతో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు. నీతి ఆయోగ్ పాలక మండలిలో రాష్ట్ర భాగస్వామ్యం కావాలని నీతి ఆయోగ్ కోరింది. నిర్మాణాత్మక మద్దతు, సహకారం నీతి ఆయోగ్‌కు అందిస్తామని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నీతి ఆయోగ్ నుంచి వైస్ చైర్మన్ సుమన్‌కుమార్, మెంబర్ విజయకుమార్, డైరెక్టర్ జనరల్ సంజయ్‌కుమార్, డైరెక్టర్ అభినేష్ డాష్, ముత్తు కుమార్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

## ఆరేళ్ల చిన్నారి మృతి

## మరో మహిళకు గాయాలు

## కుటుంబసభ్యులకు నచ్చజెప్పిన పోలీసులు

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్‌లోని గంగులూరు పోలీసు స్టేషన్ పరిధిలోని ముంతవండిలో పోలీసులకు నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పుల్లో ఆరు నెలల బాలిక మృతిచెందింది. బాలిక తల్లితో పాటు ఇద్దరు డీఆర్‌జీ సైనికులు బుల్లెట్ గాయాలయ్యాయి. దీంతో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఎన్‌కౌంటర్‌లో పలువురు నక్సల్స్ గాయపడ్డారని పోలీసులు తెలిపారు. సోమవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో గంగులూరు పోలీసు స్టేషన్ పరిధిలోని ముంతవంటి గ్రామ అడవుల్లో పోలీసులకు నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఇద్దరు డీఆర్‌జీ జవాన్లకు గాయాలయ్యాయి. మరో పోలీసులపై కాల్పులు జరుపుతూ గ్రామంలోకి చొచ్చుకువచ్చారు. ఈ క్రమంలో మావోలపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో గ్రామానికి చెందిన ఆరు నెలల చిన్నారికి బుల్లెట్ తగిలి చనిపోయింది. అదే సమయంలో బాలిక తల్లి చేతికి బుల్లెట్ గాయమైంది. కాల్పులు జరుపుతూ అడవిలోకి పారిపోయారు. కాల్పుల అనంతరం గాయపడ్డ వారిని హుటాహుటిన వైద్యశాలకు తరలించారు పోలీసు ఉన్నతాధికారులు. ఈ ఎన్‌కౌంటర్‌లో బైరంగడ్ ఏరియా కమిటీ కార్యదర్శి చంద్రన్నతో పాటు పలువురు గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ఘటన తరువాత డీఆర్‌జీ, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది గాలింపులు చేపట్టారు.

# 5 నుంచి అద్దె బస్సుల యజమానుల సమ్మె

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** తమ సమస్యలు పరిష్కరించని పక్షంలో ఈనెల 5 నుంచి సమ్మెకు దిగుతామని టీఎస్‌ఆర్టీసీ అద్దె బస్సుల యజమానులు స్పష్టం చేశారు. మంగళవారం అద్దె బస్సుల యజమానుల సంఘం ప్రతినిధులు మీడియాతో మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో ప్రయాణికుల సంఖ్య బాగా పెరిగిందనీ, రద్దీ పెరిగితే బస్సులు పాడవు తాయని పేర్కొన్నారు.

ఎక్కువ సంఖ్యలో ప్రయాణికులు ఎక్కడం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత అంటూ ప్రశ్నించారు. ప్రమాదానికి ఇన్సూరెన్స్ రాకపోతే తమపై కేసులు పెడుతున్నారనీ, కొత్త బస్సులకు టెండర్లు పిలిస్తే ఎవరూ టెండర్లు వేయడం లేదని పేర్కొన్నారు.

## టిపిసిసి విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో

# లోక్‌సభ ఎన్నికల వ్యూహారచన

### నామినేటెడ్ పోస్టులు, ఎంపి అభ్యర్థులు, ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చ

### నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికలో అత్యధిక ఎంపిలను గెలిపించుకునేందుకు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకొంటున్నది. రాష్ట్రంలో బొటాబోటి మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల్లో సత్తాచాటి ప్రతిపక్షాలపై పైచేయి సాధించేందుకు కార్యచరణ రూపొందించుకునేందుకు ఇప్పటికే ఢిల్లీలో, హైదరాబాద్‌లో సమాలోచనలు జరిపారు. రాజకీయ వ్యవహారాల కమిటి పది రోజుల క్రితం గాంధీభవన్‌లో సమావేశమై కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీని తెలంగాణనుంచి పోటీ చేయాలని తీర్మాణం చేసి ఏఐసిసికి సోనియాగాంధీకి ఆ ప్రతిని పంపారు. లోక్‌సభ ఎన్నికలు, ఖాళీ ఎమ్మెల్సీ స్థానాలు, 63 నామినేటెడ్ పోస్టుల భర్తీ అంశంపై సమాలోచనలు చేసేందుకు బుధవారం టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మధ్యాహ్నం గాంధీభవన్‌లో విస్తృత స్థాయి సమావేశం జరగబోతున్నది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తరువాత తొలి సమావేశం కావడం మరోవైపు ఫిబ్రవరి చివరివారంలో లోక్‌సభ ఎన్నికలు జమిలి ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కాబోతుందనే ప్రచారం జరుగుతుండటంతో నేటి సమావేశంకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ఈ సమావేశంలో నూతనంగా నియమితులైన ఏఐసిసి తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్‌మున్షీ, ఏఐసిసి కార్యదర్శులు, పిపిసి సభ్యులు, పిఇసి సభ్యులు, మంత్రులు, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు ఉపాధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు, డిసిసి అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు చైర్మన్‌లు, అధికార ప్రతినిధులు హాజరుకానున్నారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్ రాబోయే పార్లమెంట్ ఎన్నికలు ప్రధాన అంశంగా జరుగబోయే ఈ సమావేశంకు సభ్యులు ఆహ్వానితులు విధిగా హాజరుకావాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసి ఎన్నికల్లో టికెట్టు లభించక పోటీ చేయడానికి అవకాశం లభించని వారిని గుర్తించేందుకు కూడా టిపిసిసి మొదటి కార్యవర్గ సమావేశం వేదికగా కాబోతుంది. హైదరాబాద్ పరిసరాల్లో కాంగ్రెస్ బలహీనంగా వుండటంతో ఇక్కడ సంస్థగతంగా అభివృద్ధి చెందడానికి నామినేటెడ్ పదవులతో ఉత్ప్రేరకం ఇవ్వాలని కాంగ్రెస్ అదిష్ఠానం ఆలోచిస్తున్నది. మల్‌రెడ్డి రాంరెడ్డి, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడద్ది రఘునాత్‌యాదవ్ వంటి నాయకులకు క్యాబినెట్ ర్యాంకులతో కూడి పోస్టులు ఇచ్చే అవకాశం ఇస్తారని ప్రచారం కొనసాగుతోన్నది. గ్రేటర్‌లో ఓడిపోయిన ఇద్దరు ముగ్గురికి ఎంపి అభ్యర్థులుగా ప్రకటించే అవకాశం వుందని పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవులు కూడా కట్టబెట్టడానికి రేపటి వేదికలో అభ్యర్థుల ఎంపికపై చర్చ జరుగుతుందని నామినేటెడ్ పోస్టులపై ఆశలు పెట్టుకున్నవారు ఆశిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో అత్యధికంగా సీట్లు గెలిచి దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడానికి తెలంగాణ కీలక పాత్ర పోషించాలనే సంకల్పంతో టిపిసిసి విస్తృత స్థాయి సమావేశం జరగబోతున్నది. 16 లోక్‌సభ స్థానాలను నిలుపుకునే దిశగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తన టీమ్‌ను మానసికంగా సన్నద్ధం చేయనున్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, అధికారులు శైలజా రామయ్యర్, నిఖిల తదితరులు

# అంతర్జాతీయ వేడుకకు హైదరాబాద్ సిద్ధం

## 13 నుంచి అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్

### మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటన

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** అంతర్జాతీయ వేడుకకు హైదరాబాద్ నగరం సిద్ధమవుతున్నది. ఈ నెల 13, 14, 15 తేదీల్లో సికిందరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్‌లో 'అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్'ను నిర్వహించేందుకు పర్యాటక శాఖ ఏర్పాట్లు చేస్తున్నది. ఇందులో భాగంగా బేగంపేట హరిత ప్లాజాలో మంగళవారం పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని చెప్పారు. 16 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ప్లెయిర్స్, 60 మంది దేశవాళి కైట్ క్లబ్ సభ్యులు, పాల్గొని పలు డిజైన్లలో రూపొందించిన పతంగులను ఎగర వేస్తారని తెలిపారు. వీటితోపాటు జాతీయ, అంతర్జాతీయ స్వీట్లను స్టాళ్లలో అందుబాటులో ఉంచుతారని చెప్పారు. కైట్ ఫెస్టివల్‌లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు హస్తకళలు, చేనేత వస్త్రాల స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని పర్యాటక శాఖ అధికారులు చెప్పారు. ప్రదర్శనకు వచ్చే సందర్శకులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా జిహెచ్ఎంసి, పోలీస్, ఇతర శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని సందర్శకులకు ఉచితంగా ప్రవేశం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ డైరెక్టర్ కె.నిఖిల, అసిస్టెంట్ డైరెక్టర్లు కె.మహేష్, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# 'కాళేశ్వరం' స్కాంపై సిబిఐ విచారణకు సిద్ధమా?

## కేంద్రాన్ని కోరితే 48 గంటల్లో దర్యాప్తు ప్రారంభిస్తుంది

## కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సవాల్



మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్రష అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై దమ్ముంటే సిబిఐ దర్యాప్తుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించాలని, ఒకవేళ సిబిఐ విచారణ జరపాలని కేంద్రాన్ని కోరితే 48గంటలలో దర్యాప్తు ప్రారంభిస్తుందని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో జరిగిన కుంభకోణాలు, ప్రాజెక్టుల్లో స్కాంలపై దర్యాప్తు చేపడతామని రేవంత్‌రెడ్డి చెప్పారన్నారు. కాళేశ్వరం ప్రపంచం లోనే భారీ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇంజనీరింగ్ మార్వెల్, కెసిఆర్ అపరభగీరథుడు అని బిఆర్‌ఎస్ నాయకులు గొప్పలు చెప్పారన్నారు. 80వేల పుస్తకాలు చదవిని కెసిఆర్, చీఫ్ ఇంజనీర్ అవతారమెత్తి కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్తు అంధకారంగా మారిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం వెచ్చించిన లక్ష కోట్లు ఏమయ్యాయంటూ ప్రశ్నించారు. 21 అక్టోబరు 2023 కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగినట్లు గుర్తించడం జరిగింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిన ఘటనపై నాడు కేంద్ర జలశక్తి శాఖ మంత్రికి లేఖ రాశామన్నారు. దీనిపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ద్వారా ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించిందన్నారు. 24 అక్టోబరు 2023న హైలెవల్ ఎక్స్‌పర్ట్ కమిటీ ప్రాజెక్టును విజిట్ చేసి జరిగిన నష్టాన్ని నిర్మాణంలో జరిగిన పొరపాట్ల గురించి ఆరా తీసిందన్నారు. 20 అంశాపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మరిన్ని వివరాలు కావలని బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని కోరితే తప్పించు కున్నారన్నారు. కేవలం 11 అంశాలపై మాత్రమే అరకొరగా సమాధానమిచ్చారు. తన అసమర్థత, అక్రమాలను కప్పిపుచ్చు కునేందుకు ప్రాజెక్టు వివరాలను బిఆర్‌ఎస్ సర్కారు గోప్యంగా ఉచిందన్నారు. ప్రాజెక్టు కట్టడంలో జరిగిన అవినీతిపై విచారణకు ఆదేశించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఊచలు లెక్కలబెడుతుందన్నారు. ప్రాజెక్టు విషయంలో విచారణ కోసం నాడు కేంద్ర ప్రభుత్వం కెసిఆర్‌ను అడినప్పటికీ సిబిఐ విచారణకు అంగీకరించలేదన్నారు. తెలంగాణలో ప్రాజెక్టులపై సిబిఐ దర్యాప్తులకు అనుమతి నిరాకరిస్తూ కెసిఆర్ ప్రభుత్వం జిఓ జారీ చేసిందన్నారు. అవినీతికి, కాంగ్రెస్ పార్టీకి విడదీయలేని బంధం ఉందన్నారు. బిఆర్‌ఎస్, కాంగ్రెస్ డిఎన్‌ఏలు రెండు ఒక్కటేనన్నారు. ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు కుంభకోణంపై రిటైర్డ్ జడ్జితో విచారణ చేయిస్తామన్న రేవం త్‌రెడ్డి, నేడు సిబిఐ విచారణ అంగీకరిస్తూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ ఎందుకు రాయడం లేదన్నా రు. బిఆర్ ఎస్ ప్రభు త్వ హ యాంలో జరి గిన అతి పెద్ద స్కాం కాళేశ్వరం ప్రాజెక్టు అన్నారు. దీనిపై సిబిఐ దర్యాప్తుకు అంగీకరిస్తారా? లేదా? కేంద్రానికి లేఖ రాయాలనుకుంటున్నారా? లేదా? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
జిల్లా R&B అధికారి డివిజన్ కార్యాలయం: మెదక్
నిట్ నం. DRBO/R&B/MDK/3/2023-24/274, తేదీ:02.01.2024
క్ర.సం.లు. 11. పనిపేరు: (11 పనులు). 2023-24 సంవత్సరానికి R&B సెక్షన్ యొక్క రోడ్‌లకు AM. మొత్తం అంచనా రూ.53.70 లక్షలు. బిడ్ ముగింపు తేదీ: 5.1.2024 మ.3.30గం. తదుపరి వివరాలు @www.eprocurement.gov.in 9553071503/9494162533.
సం/-. జిల్లా (R&B) అధికారి, డివిజన్, మెదక్.
DIPR.No. 2379-DP/CL/Advt/1/2023-24
తేదీ: 02.01.2024

राष्ट्रीय मानव अधिकार आयोग
జాతీయ మానవ హక్కుల కమిషన్
मानव अधिकार भवन, ब्लॉक-सी, जी.पी.ओ. कम्प्लेक्स, आई.एन.ए., नई दिल्ली -
మానవ్ అధికార్ భవన్, బ్లాక్-C, GPO కాంప్లెక్స్, INA, న్యూఢిల్లీ
Fax: 91-011-2465 1329
E-Mail: nhrcestt@nic.in
Website: www.nhrc.nic.in
Azadi Ka Amrit Mahotsav

ఉద్యోగ ఖాళీ సర్క్యులర్ నం.06/2023
జాతీయ మానవ హక్కుల కమిషన్‌లో డిప్యూటేషన్ పద్ధతిపై (సంక్షిప్త-టెరమ్ కాంట్రాక్ట్ కలుపుకొని) ఈ క్రింది వేకన్సీల భర్తీ కొరకు దరఖాస్తులు కోరుతోంది.

| క్ర.సం. | ఉద్యోగాల పేరు | పే స్కేల్ | ఉద్యోగాల సంఖ్య |
|---|---|---|---|
| 1. | జాయింట్ డైరెక్టర్ (రీసెర్చ్) | లెవెల్-12 (రూ.78800-209200) | 01 |
| 2. | సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ | లెవెల్-11 (రూ.67700-208700) | 02 |
| 3. | రీసెర్చ్ ఆఫీసర్ | లెవెల్-10 (రూ.56100-177500) | 02 |
| 4. | సీనియర్ రీసెర్చ్ అసిస్టెంట్ | లెవెల్-7 (రూ.44900-142400) | 01 |

2. సదరు పై ఉద్యోగాలకు సవివర అర్హతా ప్రమాణాలు మరియు ఇతర నియామకాలు & నిబంధనలు మరియు దరఖాస్తు నమూనా కమిషన్ వెబ్‌సైట్ www.nhrc.nic.in లో అందుబాటులో ఉన్నాయి.
3. డిప్యూటేషన్ కోసం నిర్దేశించబడిన ఉద్యోగాల నియామకాలను పరిగణించే ఉద్దేశం గల అర్హులైన అభ్యర్థులు మరియు దరఖాస్తులను వెంటనే స్పేర్ చేసుకోవచ్చు. దయచేసి వాటిని గత 5 సంవత్సరాలకు APARs యొక్క ధృవీకరించబడిన ఫోటో కాపీలతో సహా, ఇంటిగ్రిటీ సర్టిఫికేట్, మరియు విజిలెన్స్/డిసిప్లినరీ క్లియరెన్స్‌లతో, అండర్ సెక్రటరీ (Estt) నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్, మానవ్ అధికార్ భవన్, బ్లాక్-C, GPO కాంప్లెక్స్, INA, న్యూఢిల్లీ-110023 గార్కి 15.02.2024 లేటెస్ట్ తేదీగా ఫార్వర్డ్ చేయవలసినదిగా తెలియచేస్తున్నాము.
సం/- బర్‌జేష్ కుమానియా
అండర్ సెక్రటరీ (Estt)
CBC 53101/12/0016/2324

भारत सरकार
कारपोरेट कार्य मंत्रालय
त्वरित कॉर्पोरेट समापन प्रसंस्करण केंद्र (सी-पेस), आई.आई.सी.ए. बिल्डिंग, 7वीं मंज़िल, प्लाट P-6,7,8, से.-5, आई.एम.टी. मानेसर, गुडगाँव, हरियाणा - 122050.
Email: roc.cpace@mca.gov.in
सत्यमेव जयते
Government of India
Ministry of Corporate Affairs
Centre for Processing Accelerated Corporate Exit (C-PACE)
IICA Building, 7th Floor,
Plot P-6,7,8, Sector-5, IMT Manesar,
Gurgaon, Haryana - 122050.

నమూనా నం.STK-6
బహిరంగ ప్రకటన
(కంపెనీల చట్టంలోని సెక్షన్ 248లోని సబ్-సెక్షన్ (2) మరియు సబ్-సెక్షన్ (4) మరియు కంపెనీల రూల్ 7 (కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల పేర్ల తొలగింపు) రూల్స్, 2016 ప్రకారం)
బహిరంగ ప్రకటన నం.ROC/C-PACE/STK-2/248(2)/649 తేదీ : 12.12.2023
విషయం:
1. కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 248 (2) ప్రకారం విజయవాడలోని కింది 2 (రెండు) కంపెనీల పేర్ల తొలగింపు విషయంలో:

| క్ర.సం. | పని విషయం | CIN | హిందీ పేరు |
|---|---|---|---|
| 1 | AA6280081 | U45201AP2021PTC119778 | GVSS కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 2 | AA6173429 | U65992AP2022PTC123019 | SHPV చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ |

2. ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 248(2) ప్రకారం కంపెనీల రిజిస్ట్రార్‌కు పైన పేర్కొనబడిన సమాచారం పంపడమైనది. కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల పేర్లు తొలగించుటకు దరఖాస్తు స్వీకరించబడింది. కంపెనీ వ్యాపారాన్ని ప్రారంభించడంలో ఏడాదిలోపు వ్యవధిలో విఫలం కావడం కారణంగా లేదా కంపెనీ మునుపటి 2 ఆర్థిక సంవత్సరాలలో వ్యాపారాన్ని కొనసాగించకపోవడం మరియు ఆ కాలంలో కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 455 క్రింద నిద్రావస్థలో ఉన్న కంపెనీ హోదా స్థానాన్ని పొందడం కోసం కంపెనీ యొక్క ఫార్మేషన్ ఉత్తర్వు కొరకు దరఖాస్తు చేయలేదు లేదా కంపెనీ నిద్రావస్థలోని కంపెనీగా స్థితిని పొందినా కానీ వారు కంపెనీగా కొనసాగడానికి నమోదు చేసుకోవాలనుకోలేదు. అందువలన కంపెనీల రిజిస్ట్రార్‌ను అతని/ఆమె పేరున తొలగించవలసినదిగా అభ్యర్థించారు.
3. దీని ప్రకారం, కంపెనీల రిజిస్ట్రార్ పైన పేర్కొన్న కంపెనీల పేర్లను కంపెనీల రిజిస్టర్ నుండి తొలగించాలని ప్రతిపాదించారు.
4. రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ నుండి కంపెనీల పేరును తొలగించే ప్రతిపాదనపై ఏదైనా వ్యక్తి/సంస్థకు ఏదైనా అభ్యంతరం ఉంటే, ఆ వ్యక్తి/సంస్థ తన అభ్యంతరాన్ని ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి 30 (ముప్పై) రోజులలోపు పైన పేర్కొన్న కార్యాలయ చిరునామాకు వారి అభ్యంతరాలు పంపవచ్చు.
(హరిహర్ సాహు)
రిజిస్ట్రార్
ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ క్లియరెన్స్ సెంటర్
CBC 07123/11/0277/2324

# మూసీ రివర్ ఫ్రంట్ అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి

## హెచ్ఎండిఏ కార్యాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష



**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూసినదిపై సమీక్షించారు. మంగళవారం మూసినది అభివృద్ధిపై నానక్‌రాంగూడ హెచ్ఎండిఏ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ముఖ్యకార్యదర్శి దానకిషోర్, జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ అమ్రాపాలి, సిఎం ఓఎస్‌డి అజిత్‌రెడ్డితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం మూసి పరిస్థితి, దానికి కావాల్సిన నిధులు, ఇప్పటికే ఎంత వరకు పనులు జరిగాయి, టెండర్లు తదితర అంశాలపై సిఎం సమీక్షించారు. ఈ సందర్భంగా మున్సిపల్ శాఖ అధికారులు మూసి పరిస్థితిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అంతర్జాతీయ అత్యుత్తమ స్థాయిలతో పిపిపి మోడల్ ద్వారా సబర్మతి రివర్ ఫ్రంట్, నమామి గంగే వంటి ప్రాజెక్టుల మాదిరిగానే మూసి రివర్ ఫ్రంట్‌ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందాలని సిఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఈ మేరకు కసరత్తు చేస్తున్నారు.

# సంక్రాంతికి ద.మ.రైల్వే ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** సంక్రాంతికి ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ద.మ.రైల్వే 32 ప్రత్యేక రైళ్లను నడుపనుంది. సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం పలు మార్గాల్లో ఈ ప్రత్యేక రైళ్లను నడుపనుంది. సికింద్రాబాద్ బ్రహ్మపూర్, బ్రహ్మపూర్ వికారాబాద్, సికింద్రాబాద్ నర్సాపూర్, విశాఖ కర్నూల్ సిటీ, శ్రీకాకుళం వికారాబాద్, సికింద్రాబాద్ తిరుపతి, సికింద్రాబాద్ కాకినాడ టౌన్, నర్సాపూర్ సికింద్రాబాద్ రూట్లలో ఈ రైళ్ల నడువనున్నాయి. జనవరి 7వ తేదీ నుంచి 27 మధ్య వివిధ తేదీల్లో ఈ రైళ్ల రాకపోకలు కొనసాగించనున్నాయి. ఈ ప్రత్యేక రైళ్లన్నింటిలోనూ ఫస్ట్ ఏసి, సెకండ్ ఏసి, థర్డ్ ఏసీతో పాటు స్లీపర్, జనరల్ బోగీలు ఉంటాయని ద.మ.రైల్వే తెలిపింది.

# దేశంలో కరోనా తాజా కేసులు - 573

## మరో ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 573 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఇద్దరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,14,481కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,76,550 మంది కోలుకోగా 4,565మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,366కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,72,906కి చేరగా,80,23,608మంది వరకు కోలుకున్నారు.1,48,567 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,15,877కి చేరింది.అందులో 68,42,092 మంది కోలుకున్నారు. 72,073 మంది మరణించారు.

भारत सरकार
कारपोरेट कार्य मंत्रालय
त्वरित कॉर्पोरेट समापन प्रसंस्करण केंद्र (सी-पेस), आई.आई.सी.ए. बिल्डिंग, 7वीं मंज़िल, प्लाट P-6,7,8, से.-5, आई.एम.टी. मानेसर, गुडगाँव, हरियाणा - 122050.
Email: roc.cpace@mca.gov.in
सत्यमेव जयते
Government of India
Ministry of Corporate Affairs
Centre for Processing Accelerated Corporate Exit (C-PACE)
IICA Building, 7th Floor,
Plot P-6,7,8, Sector-5, IMT Manesar,
Gurgaon, Haryana - 122050.

ఫారం నం.STK-6
బహిరంగ ప్రకటన
(2013 కంపెనీల చట్టంలోని సెక్షన్ 248లోని సబ్-సెక్షన్ (2) మరియు సబ్-సెక్షన్ (4) మరియు కంపెనీల రూల్ 7 (కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల పేర్ల తొలగింపు) రూల్స్, 2016 ప్రకారం)
బహిరంగ ప్రకటన నం.ROC/C-PACE/STK-2/248(2)/638 తేదీ : 12.12.2023
రిఫరెన్స్:
1. కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 248 క్రింద హైదరాబాద్ స్టేట్‌లోని క్రింది 22 కంపెనీల పేర్ల తొలగింపు లేదా కొట్టివేతకు సంబంధించి:

| క్ర.సం. | పని విషయం | CIN | కంపెనీ పేరు |
|---|---|---|---|
| 1 | AA6334363 | U29102TS2023PTC178162 | న్యూ ఎనర్జీ ఆర్డర్ మొబిలిటీ ప్రైవేట్ లిమిటెడ్ |
| 2 | AA6213173 | U25209TG1988PTC008201 | నీరా ప్లాస్టిక్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 3 | AA6303386 | U29309TG1991PTC013198 | హిమాంగో ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 4 | AA6153154 | U40109TG1997PTC027784 | I.E. పవర్ గేర్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 5 | AA6330580 | U24239TG1997PLC028272 | క్రోనా ఇండస్ట్రీస్ లిమిటెడ్ |
| 6 | AA6194928 | U24230TG1996PTC025232 | KATG THERAPETICS ప్రైవేట్ లిమిటెడ్ |
| 7 | AA6301894 | U51103TG2009PTC066432 | వెరిటాస్ ఫినిట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 8 | AA6189012 | U72200TG2012PTC081060 | EDATA FORCE కన్సల్టింగ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 9 | AA6340745 | U45400TG2011PTC076425 | గోల్డ్ స్ట్రీమ్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ |
| 10 | AA6178967 | U24232TG2014OPC096611 | MC లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ (OPC) |
| 11 | AA6061948 | U45209TG2014PTC094255 | 24-7 స్టాప్ N గో హైవే ప్లాజా ప్రైవేట్ లిమిటెడ్ |
| 12 | AA6338240 | U74999TG2017PTC115087 | స్ఫియర్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 13 | AA6158505 | U74999TG2016PTC111799 | సంపోడ్ IT ప్రైవేట్ లిమిటెడ్ |
| 14 | AA6296415 | U74110TG2006PTC049924 | మేడ్ టు స్టిచ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 15 | AA6339402 | U74140TG2019PTC136497 | స్టార్ట్ ఫ్రాన్‌చైజ్ కన్సల్టింగ్ & సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 16 | AA6291046 | U72900TG2019PTC137360 | SNUPIT టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 17 | AA6170095 | U74900TG2020PTC140991 | హైట్రో ఇంటీరియర్స్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 18 | AA6284033 | U52399TG2021PTC151378 | విండ్ మైండ్ ఎక్సిమ్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 19 | AA6046980 | U45209TG2021PTC156221 | అర్మోయిర్ డిజైన్ స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 20 | AA6106466 | U33112TG2022PTC160131 | WIBAM హెల్త్‌కేర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 21 | AA6286546 | U13202TG2022PTC161697 | ACEWALL మైనింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ |
| 22 | AA6325994 | U24299TG2022PTC168919 | షిప్రా లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ |

2. ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 248(2) ప్రకారం కంపెనీల రిజిస్ట్రార్‌కు పైన పేర్కొనబడిన కంపెనీల నుండి రిజిస్టర్ కంపెనీల వాటి పేర్లు తొలగించుటకు దరఖాస్తు స్వీకరించబడింది. కంపెనీ వ్యాపారాన్ని ప్రారంభించడంలో ఏడాదిలోపు వ్యవధిలో విఫలం కావడం కారణంగా లేదా కంపెనీ మునుపటి 2 ఆర్థిక సంవత్సరాలలో వ్యాపారాన్ని లేదా ఆపరేషన్ కొనసాగించకపోవడం మరియు ఆ కాలంలో కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 455 క్రింద నిద్రావస్థలో ఉన్న కంపెనీలు హోదా స్థానాన్ని పొందడానికి దరఖాస్తు చేయకపోవడం కొరకు దరఖాస్తు చేయలేదు లేదా కంపెనీ యొక్క ఇన్‌కార్పొరేట్ సమయంలో చెల్లించవలసి ఉన్న చందాను మెమోరాండంకు చందాదారులు చెల్లించకపోవడం మరియు దానికి సంబంధించిన డిక్లరేషన్‌ను సెక్షన్ 10A యొక్క సబ్-సెక్షన్ (1) క్రింద కంపెనీ ఇన్‌కార్పొరేషన్ యొక్క ఒక వంద మరియు ఎనిమిది రోజులలో ఫైల్ చేయకపోవడం ఎటువంటి వ్యాపారం లేదా ఆపరేషన్‌లు నిర్వర్తించలేదని సెక్షన్ 12 యొక్క సబ్-సెక్షన్(9) క్రింద నిర్వర్తించబడిన భౌతిక తనిఖీలు నిర్ధారణ అయినందున మరియు దాన్ని వారు కొనసాగించే ఉద్దేశం ఆసక్తి ఇకలేదని అందువలనే వారు కంపెనీలుగా రిజిస్ట్రేషన్‌గా ఉండే కోర్కి లేనందున కంపెనీ యొక్క/వారి పేర్లు కంపెనీల రిజిస్టర్ నుండి తొలగింపు/కొట్టివేతకు అభ్యర్థించారు.
3. దీని ప్రకారం, కంపెనీల రిజిస్ట్రార్ పైన పేర్కొన్న కంపెనీల పేర్లను కంపెనీల రిజిస్టర్ నుండి తొలగించాలని లేదా కొట్టివేతకు ప్రతిపాదించారు.
4. రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ నుండి కంపెనీల పేరును తొలగించే ప్రతిపాదనపై ఏదైనా వ్యక్తి/సంస్థకు ఏదైనా అభ్యంతరం ఉంటే, ఆ వ్యక్తి/సంస్థ తన అభ్యంతరాన్ని ఈ ప్రకటన ప్రచురింపబడిన తేదీ నుండి 30 (ముప్పై) రోజులలోపు పైన పేర్కొన్న కార్యాలయ చిరునామాకు వారి అభ్యంతరాలు పంపవచ్చు.
(హరిహర్ సాహు)
రిజిస్ట్రార్
ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ క్లియరెన్స్ సెంటర్
CBC 07123/11/0266/2324

వార్త

రచయిత ఆవేశం రచన చేసేవరకే కాదు,
సమాజం మారే వరకూ ఉండాలి.
-చార్లెస్ డీగాల్

# కలవరపెడుతున్న భూకంపాలు

మానవుడు సాంకేతికంగా ఎంత పరిజ్ఞానం సంపాదించినా ఇతర రంగాల్లో మరెంత అభివృద్ధి సాధించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుంచి బయటపడలేకపోతున్నాడు. భూకంపాలు, తుఫాన్, వరదల రూపంలో వస్తున్న ముప్పు నుంచి బయటపడలేక ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. లక్షలాది కోట్ల రూపాయల విలువైన పంటలు, ఆస్తుల తోపాటు వేలాది మంది ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోతున్నాయి. నిన్న కొత్త సంవత్సరం ప్రారంభ సమయంలో జపాన్‌లో శక్తివంతమైన భూకంపం సృష్టించిన బీభత్సంతో ప్రజలు చిగురుటాకుల్లా వణికిపోయారు. సోమవారం సాయంత్రం నాలుగు గంటల తర్వాత పలు మార్లు భూప్రకంపనాలు కంపించాయి. వాటి తీవ్రత రెక్టర్ స్కేలుపై 7.6గా నమోదైనట్లు జపాన్ వాతావరణ సంస్థ ప్రకటించింది. భూకంపం ధాటికి సముద్రం ఐదడుగుల మేర అలలు ఎగిసిపడి అల్లకల్లోలంగా మారింది. పశ్చిమకోస్తా తీరంలోని ఇషిగావా, నిఘాటా, బొమయా జిల్లాల్లో తీవ్రసునామీ వచ్చే అవకాశాలున్నట్లు ప్రభుత్వం హెచ్చరించింది. ఆ తర్వాత తగ్గించినా మంగళవారం ఆ హెచ్చరికను ఉపసంహరించింది. ఈ భూకంపం వల్ల ఇళ్లు కంపిస్తున్న దృశ్యాలు సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో భయాందోళనలకు గురైన ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో భారీ సంఖ్యలో ఇళ్లు కూలిపోయాయి. రాజధాని టోక్యోతోపాటు కాంటోప్రాంతాల్లో ప్రకంపనాలు నమోదయ్యాయి. అధికారులతోపాటు సైన్యంసహాయ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యాయి. మరోకపక్క ఉభయ కొరియాలతోపాటు రష్యా ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. సముద్రపుమట్టం స్థాయిల్లో మార్పులను గమనిస్తూ ఉండాలని వాతావరణ సంస్థ సూచించింది. శిథిలాల కింద కొందరు ప్రజలు చిక్కుకుపోయినట్లు సమాచారం ఉన్నా ప్రాణనష్టం గురించి స్పష్టత లేదు. ఏదిఏమైనా ఈ సంవత్సరం ఆదిలోనే ఈ భూకంపం సృష్టించిన బీభత్సం నుండి జపాన్ ప్రజలు కోలుకోలేకపోతున్నారు. పర్యావరణానికి మానవుడు చేస్తున్న ద్రోహానికి ప్రతీకారంగా ప్రకృతి సృష్టిస్తున్న ఈ బీభత్సాలకు బలైపోతున్నాడు. పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రపంచ నేతలు అంతర్జాతీయ సదస్సుల్లో ఎన్నో తీర్మానాలు చేస్తుంటారు, ప్రకటనలు గుప్పిస్తుంటారు. ఆచరణకు వచ్చేసరికి ఎవరి దారి వారిదే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో భూ వాతావరణంలో, భూమి అంతర్భాగంలోనూ ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఫలితంగా సంభవిస్తున్న అనేక విపరీత పరిణామాలు ప్రపంచ మానవాళికి అనేక సవాళ్లను సృష్టిస్తున్నాయి. అమెరికాలోని టెక్సాక్స్, ఫ్లోరిడా తీరాలను ప్రళయభయంకరంగా ఎన్నోసార్లు తుఫాన్లు విధ్వంసం సృష్టించాయి. అదే సమయంలో పన్నెండు రోజుల వ్యవధిలో మెక్సికోను రెండువరుస భూకంపాలు తీవ్రంగా కుదిపివేశాయి. 1985 సెప్టెంబరు 19న రెక్టర్ స్కేలుపై 8.1 తీవ్రతతో తాకిన పెనుభూకంపం మెక్సికోను అతలాకుతలం చేసింది. ఆ భూకంపం ధాటికి ఆనాడు పదివేల మంది మృత్యువాతపడ్డారు. సరిగ్గా ముప్పైరెండేళ్ల తర్వాత అదే నెలలో ఏడోతేదీన 8.2 తీవ్రతతో 19న 7.1తీవ్రతతో రెండు భయంకర భూకంపాలు మెక్సికోను అతలాకుతలం చేశాయి. అయితే ఈ భూకంపాలు గతంలో కంటే ప్రాణనష్టం తగ్గించగలిగారు. అయితే ఈ భూకంపాలు కొత్త సవాళ్లను విసిరాయి. పెనుభూకంపాలు వచ్చిన తర్వాత వెన్నంటి వచ్చే ప్రకంపనాల పరిధి వందకిలోమీటర్ల లోపే ఉంటుంది. వాటి తీవ్రత కూడా భూకంప లేఖినిపై 6.1లోపే ఉంటుంది. కానీ మెక్సికోలో వచ్చిన ప్రకంపన కేంద్రం 650 కిలోమీటర్ల దూరంలో ఉండడం తీవ్రత 7.1గా నమోదు కావడం భూవిజ్ఞాన శాస్త్రజ్ఞులను విస్తుపరిచింది. అదే సమయంలో జపాన్, న్యూజిలాండ్ దేశాల్లోనూ 6.1 తీవ్రతతో భూప్రకంపనాలు సంభవించడం సర్వత్రా ఆందోళన కలిగించాయి. సాధారణంగా భారీ ప్రాణ, ఆస్తి నష్టాలు కలిగించే ప్రకృతి విపత్తుల్లో వరదలు, తుఫాన్‌లు, కరవుకాటకాలు ఉంటాయి. వీటి రాక గురించి ముందుగానే కొంతమేరకు అంచనా వేసి నష్టనివారణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. కానీ ఎలాంటి సంకేతాలు లేకుండా ముందస్తు అంచనాలకు అవకాశం లేకుండా విరుచుకుపడే భూకంపాలు భారీ విధ్వంసాలకు దారితీస్తున్నాయి. భారతదేశంలో కూడా అరవై శాతం భూభాగం భూకంపాలు సంభవించే ప్రాంతాలుగాగుర్తించారు. ఈశాన్య రాష్ట్రాలు, హిమాలయ పర్వతప్రాంతాల వెంబడి భూభాగంలో అత్యధిక శాతం భూకంపాలు సంభవించే ప్రాంతాలు. ఈ ప్రాంతాలను భూకంప మండలాలుగా కూడా పిలుస్తున్నారు. హిమాలయాల తర్వాత ఉత్తర భారతదేశంలోని మైదాన ప్రాంతాలు ఢిల్లీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్, బీహార్, దక్షిణాదిన కోస్తాతీరప్రాంతాలు భూకంపాలు సంభవించే అవకాశాలు ఉన్నట్టు శాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు. పర్యావరణ వినాశనానికి మానవుడు చేస్తున్న తప్పిదాలే అందుకు కారణాలవుతున్నాయనేది కాదనలేని వాస్తవం. భూకంపాలకు మానవ తప్పిదాలే కారణమన్నాయన్నది తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ప్రజా జీవితాలను అతలాకుతలం చేస్తున్న భూకంపాలను ముందస్తుగా పసిగట్టి సమర్థవంతంగా ఎదుర్కొనగలగడం ప్రపంచ దేశాలకు పెనుసవాలుగా మారింది. అయినా ఇంకా లక్ష్యానికి చేరుకోలేదనే చెప్పొచ్చు. అన్నింటికంటే పర్యావరణ పరిరక్షణే సమస్యను కొంతవరకైనా పరిష్కరిస్తుంది.

# ఐరాస బలోపేతమే ప్రపంచశాంతికి మార్గం!

***పాక్‌ను భారత్‌లో విలీనం చేయాలనే డిమాండ్ ఆ దేశ ప్రజల నుండే వ్యక్తంకావడం విశేషం. ఇంత జరుగుతు న్నా భారత్‌తో పాక్ శతృత్వం కొనసాగించడం దురదృష్టక రం. ఇకనైనా ఐక్యరాజ్యసమితిని బలోపేతం చేయాలి. ఐక్యరాజ్యసమితి వైఫల్యం వలన మరో అంతర్జాతీయ సంస్థ ఆవిర్భవించే పరిస్థితులను కొట్టిపారేయలేం. అగ్రరాజ్యాలకు పాదాక్రాంతమయితే ఐక్యరాజ్యసమితి మనుగడ సాధ్యం కాదు. ఐ.రా.స తన మనుగడ కోసం నిధుల కోసం, విధులు మరచి, అగ్రదేశాలకు జేబు సంస్థగా మారితే ఎదురయ్యే పరిణామాలు ఊహాతీతం.***



సుంకవల్లి సత్తిరాజు

నిష్పాక్షికత లేని అంతర్జాతీయ వేదికలు నిష్ఫలం అనడానికి ఐక్యరాజ్యసమితి వ్యవహారమే మచ్చుతునక. అగ్రరాజ్యాల కర్రపెత్తనంతో ఐక్యరాజ్య సమితి తనఉనికిని కోల్పోతున్నది. ప్రపంచంలో పలు సమస్యల పరిష్కారానికి ఎన్నో అంతర్జాతీయ సంస్థలు ఏర్పడ్డాయి. ప్రజాప్రయోజనాల కోసం పాటుపడడమే ఈసంస్థ లక్ష్యం. ప్రపంచ గత చరిత్ర రాజ్య కాంక్షకోసం, సామ్రాజ్య విస్తరణకోసం జరిగిన యుద్ధాలతో, మారణహోమాలతో, భయంకరమైన రక్తపాతంతో అపారమైన జన నష్టంతో విషాదభరితమైన అధ్యాయాలతో నిండిపోయింది. వర్తమాన చరిత్ర కూడా ఇందుకు ఏమాత్రం భిన్నంగా లేదు. ప్రపంచంలో నెలకొన్న అస్తవ్యస్తమైన పరిస్థితులను మార్చడానికి ఆశావహ దృక్పథంతో ప్రయత్నించాలి. ప్రమాదకరమైన పరిస్థితులను చక్కదిద్దడంలో ఎలాంటి నిర్లక్ష్యం తగదు. ప్రయత్నం లేకుండా ఆశించిన ఫలితాలు లభించవు. అయితే అహంకారపూరిత వైఖరి వలన కొన్నిసార్లు యావత్ ప్రపంచ ప్రమాద స్థితిలోకి జారిపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. అహంకారంతో, యుద్ధకాంక్షతో, ఆయుధబలంతో, సైనిక బలగంతో కళ్లు నెత్తికెక్కి అమాయక ప్రజలను మృత్యుతీరాలకు చేరుస్తూ, శాంతిని దూరం చేస్తూ, మానవ మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్న దుశ్చర్యలను దునుమాడి, ప్రపంచంలో శాంతి స్థాపనకు కృషి చేయడమే ధ్యేయంగా ఐక్యరాజ్యసమితి ఏర్పడింది. అయితే ఐక్యరాజ్యసమితి ఉన్నతమైన ఆశయాలతో ఏర్పడినా, కేవలం అగ్రరాజ్యాల కనుసన్నల్లో పనిచేయడం, అన్ని దేశాలకు సమానన్యాయం వర్తింపచేయడంలో ఘోరవైఫల్యం చెందడం చూస్తున్నాం. రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని నివారించలేకపోవడం ఐక్యరాజ్య సమితి మూల సిద్ధాంతానికే ప్రమాదంగా మారింది. శాంతిస్థాపన కోసం ఏర్పడిన ఒక ప్రతిష్ఠాత్మక ప్రపంచ సంస్థ ద్వంద్వ వైఖరితో తన అస్తిత్వాన్ని కోల్పోవడం బాధాకరం. ఉక్రెయిన్, రష్యా యుద్ధానికి కేవలం అమెరికా, రష్యాల ఆధిపత్య ధోరణే కారణం. అలాగే ఎన్నో అంతర్జాతీయ వివాదాలకు ఐక్యరాజ్య సమితి పరిష్కారమార్గాలు అన్వేషించడంలో విఫలమైంది. ప్రపంచ శాంతికోసం ఒకవైపు సందేశలివ్వడం, మరొకవైపు యుద్ధాలు జరుగుతుంటే ఐ.రా.స చేష్టలుడిగి చోద్యం చూడడం ఒక దానికొకటి పొంతన లేని చర్యలకు నిదర్శనం. మొదటి ప్రపంచయుద్ధంలో అపారమైన జననష్టం, ఆర్థికవనరుల విధ్వంసం జరగడం శాంతి కాముకులను బాధించింది. ఇలాంటి పరిస్థితులను నివారించడానికి 1945, అక్టోబరు 24వ తేదీన ఒక పెద్ద అంతర్జాతీయ సంస్థగా ఐక్యరాజ్యసమితి ఏర్పడింది. 77వసంతాలు పూర్తి చేసుకుని, 78వ వడిలో పడిన ఐక్యరాజ్యసమితి ప్రపంచంలో ప్రస్తుతం ఏర్పడిన సంక్షోభాలను అంతమొందించాలి. వివిధ దేశాల మధ్య నెలకొన్న వివాదాలకు స్వస్తి వాక్యం పలకాలి. అఫ్ఘాన్‌లో తాలిబన్ల అరాచకాన్ని నిలువరించకపోవడం, భారత్‌లో పాక్ కొనసాగిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని నిలువరించకపోవడం, భారత్ ఈశాన్య ప్రాంతాల్లో చైనా కొనసాగిస్తున్న దుర్నీతిని ప్రశ్నించకపోవడం ఐక్యరాజ్యసమితి వైఫల్యానికి మచ్చుతునక. భారత్ జనాభాలో ఇటీవల ప్రపంచంలో మొదటి స్థానం ఆక్రమించింది. భారత్ పెద్ద దేశం. పెద్ద ప్రజాస్వామ్య దేశం. ప్రపంచ శాంతికి తోడ్పడవలసిన అమెరికా, చైనాలు ఇతర దేశాలపై దాడి చేసినా ఐ.రా.స ధృతరాష్ట్ర పాత్రను పోషించడం క్షంతవ్యమా? భారతదేశం ఇరుగుపొరుగు దేశాలతో సత్సంబంధాలనే వాంఛిస్తున్నది. అయినప్పటికీ ఇరుగుపొరుగుదేశాలు ఈర్ష్యాద్వేషాలతో భారత్ సమగ్రతకు చేటుగా పరిణమించడం శోచనీయం. కొట్లాటల వలన, యుద్ధాలవలన ఎవరికీ ఒనగూడే ప్రయోజనం ఉండదు. ప్రజలే పరాజితులుగా మిగులుతారు. గతంలో జరిగిన రెండు ప్రపంచ యుద్ధాల పరిణామాలు ఈ విషయాన్నే నిరూపించాయి. ప్రాచీన కాలంలో యుద్ధాలన్నీ సంప్రదాయమైన ఆయుధాలతో జరిగేవి. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవు. మరో ప్రపంచ



యుద్ధం జరిగితే అది అణ్వస్త్ర యుద్ధానికే దారితీస్తుంది. ప్రస్తుతం ఐక్యరాజ్య సమితి హితవచనాలు వినే పరిస్థితుల్లో ఏ దేశములేదు. పేదదేశాలకే తప్ప అగ్రరాజ్యాలకు ఐ.రా.స కేవలం ఒక అవశేష అవయం లాంటిదే. ఐ.రా.స తన కార్యకలాపాల కోసం అధికంగా అగ్రరాజ్యలపై ఆధారపడడమే దీనికి కారణం. ఐ.రా.స నిష్పాక్షికత, విశ్వసనీయత కోల్పోతే మరో 'లీగ్ ఆఫ్ నేషన్స్' మాదిరిగా విఫలం కాక తప్పదు. వివిధ దేశాల నడుమ నెలకొంటున్న సరిహద్దు వివాదాలు యుద్ధాలకు దారితీయకుండా చూడవలసిన బాధ్యత ఐక్యరాజ్య సమితి భుజస్కంధాలపై ఉంది. గత కాలంలో జరిగిన యుద్ధ ఫలితాలు ప్రపంచానికే చేదు గుర్తులను మిగిల్చాయి. చెడు ఫలితాలతో చేదు అనుభవాలను పాఠాలుగా నేర్చాయి. ఈ పాఠాలు గుణపాఠాలు కావాలి. భవిష్యత్తులో యుద్ధాలంటే భయోత్పాతం కలగాలి. యుద్ధోన్మాదుల కొమ్ములు పెకలించే నిజమైన శాంతికాముకులు నేటి తరం నుండి ఉద్భవించాలి. శాంతియుత విధానమే ప్రపంచానికే శ్రేయస్కరం. శాంతియుత వాతావరణం ప్రపంచ మానవాళి మనుగడకు అత్యవసరం. ఎక్కడైతే శాంతికి విఘాతం కలుగుతుందో అక్కడ ప్రజల జీవితాలు దుర్భరం. అభివృద్ధి శూన్యం. గతంలో జరిగిన పలు సంఘటనలు ఈ విషయాన్ని ధృవీకరిస్తున్నాయి. ఆధిపత్య భావజాలం, సామ్రాజ్యవాదం, ఫ్యూడలిస్టు విధానాల వలన పలు దేశాల్లో ఎన్నో అవాంఛనీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. యుద్ధాలవలన భౌగోళికంగా ఆధిపత్యం పెరగవచ్చునేమో కానీ ప్రజలు మాత్రం అంతిమ పరాజితులే. గతంలో జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలు ఎన్నో చేదు అనుభవాలు మిగిల్చాయి. అయినప్పటికీ ప్రపంచ దేశాలు వీటి నుంచి గుణపాఠాలు నేర్చుకోలేదు. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య కొనసాగుతున్న సుదీర్ఘ యుద్ధమే దీనికి ఉదాహరణ. దేశాల మధ్య సరిహద్దు తగాదాలు, ఉగ్రవాదం వంటి సమస్యల వలన తరచూ శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయి. అరాచకం ప్రబలితే అంతకంటే నరకం మరొకటుండదు. అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్ల దుశ్చర్యలు ఇందుకు నిదర్శనం. శాంతియుత జీవనమే సకల మానవాళి శ్రేయస్సుకు మూలం. అంతర్జాతీయ శాంతిసాధన కోసం ఐక్యరాజ్యసమితి తూ.తూ మంత్రంగా ప్రయత్నాలు చేస్తున్నది. చిత్తశుద్ధిలేనిమొక్కుబడి కార్యక్రమాలు ఫలితాలు సాధించలేవు. హింసను నివారించడం ద్వారా శాంతియుతమైన వాతావరణం కల్పించడం ఐక్యరాజ్యసమితి ప్రధాన ఉద్దేశ్యంకావాలి. అయితే ఐక్యరాజ్య సమితి ఒక్కో దేశానికి ఒక్కో విధమైన విధానం అనుసరిస్తూ, అగ్రరాజ్యాల కనుసన్నల్లో మెలగడం వలన ప్రపంచ శాంతి కోసంఏర్పడిన ఈ అంతర్జాతీయసంస్థ పట్ల నానాటికీ ప్రజల్లో విశ్వసనీయత సన్నగిల్లుతున్నది. అంతర్జాతీయ శాంతికి విఘాతం కలిగిస్తున్న దేశాలపై ఉదాసీనవైఖరి ప్రదర్శించడం సబబుకాదు. భారతదేశానికి, ఇతర దేశాలకు విదేశాంగ విధానాల్లో చాలా వ్యత్యాసముంది. అంతర్జాతీయ ఒప్పందాలకు కట్టుబడి ఉండడం కూడా భారత్‌కు ప్రపంచంలో విశ్వసనీయత సంపాదించి పెట్టింది. అదే సందర్భంలో భారత దేశ శాంతి వచనాలను పరాయి దేశాల పాలకులు అసమర్థతగా భావించారు. అయితే క్రమేపీ భారతదేశం కూడా ఈ వాస్తవాన్ని గ్రహించి దూకుడుగా ముందుకు సాగవలసిన అవసరం ఏర్పడింది. మనదేశ ప్రయోజనాలను సైతం పక్కనపెట్టి బలహీన దేశాలపట్ల భారతదేశం చూపించిన ఔదార్యం చరిత్రకు అందని త్యాగాల సమాహారం. భారతదేశం అణ్వస్త్ర దేశమైనప్పటికీ, మొదటగా తాను ఏ దేశంపైనా అణ్వస్త్రాలను ప్రయోగించబోనని భారత్ స్వీయ నియంత్రణ విధించుకుంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ అడుగడుగునా భారత్ భద్రతకు ముప్పుగా మారిన పాకిస్థాన్‌తో ఎన్నో శాంతి ఒప్పందాలు కుదుర్చుకుంది. పాక్ పాలకులు అన్ని ఒప్పందాలను కాలరాస్తూ భారత్‌ను ఇబ్బందులకు గురిచేశారు. జిహాద్ పేరుతో ఉగ్రవాదులను తయారుచేసి ప్రజల ధన, మాన ప్రాణాలతో చెలగాటమాడిన పాక్ ప్రస్తుతం తీవ్ర ఆర్థికమాంద్యానికి గురై ఆకలితో అలమటిస్తున్నది. పాక్‌ను భారత్‌లో విలీనం చేయాలనే డిమాండ్ ఆ దేశ ప్రజల నుండే వ్యక్తంకావడం విశేషం. ఇంత జరుగుతున్నా భారత్‌తో పాక్ శతృత్వం కొనసాగించడం దురదృష్టకరం. ఇకనైనా ఐక్యరాజ్యసమితిని బలోపేతం చేయాలి. ఐక్యరాజ్యసమితి వైఫల్యం వలన మరో అంతర్జాతీయ సంస్థ ఆవిర్భవించే పరిస్థితులను కొట్టిపారేయలేం. అగ్రరాజ్యాలకు పాదాక్రాంతమయితే ఐక్యరాజ్యసమితి మనుగడ సాధ్యం కాదు. ఐ.రా.స తన మనుగడ కోసం నిధుల కోసం, విధులు మరచి, అగ్రదేశాలకు జేబు సంస్థగా మారితే ఎదురయ్యే పరిణామాలు ఊహాతీతం. •

వయస్సులో ఉన్నప్పుడే మంచి పనులు చేయి. ఆలస్యం అయితే కాలం నీ చేతిలో ఉండదు.



ఎడ్వర్డ్ స్పెన్సర్

లక్ష్యం ఎంత ఉన్నతంగా ఉంటుందో దాన్ని సాధించడానికి ఎంచుకునే మార్గం కూడా అంతే సమున్నతంగా ఉండాలి.



రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



## ఒత్తిడి లేని చదువులు కావాలి

చాలా రోజుల నుండి మనకి తెలుగు రాష్ట్రాలలో ఇంటర్ విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడటం, మనందరం చూస్తూనే ఉన్నాం. విద్యకార్పొరేట్ స్థాయిలో పొందుతున్న విద్యార్థులే ఎక్కువగా బలవన్మరణానికి పాల్పడటం జరగటం గమనార్హం. హైదరాబాద్‌లో మేడిపల్లి ప్రాంతంలో ఒక ప్రైవేట్ కళాశాలలో చదివే అమ్మాయి తీవ్ర ఒత్తిడి స్థాయి తట్టుకోలేక, మానసిక ఒత్తిడి తట్టుకోలేక హాస్టల్ బాత్‌రూంలో చున్నీతో ఉరివేసుకొని చనిపోయింది. తల్లి దండ్రులు చిన్నప్పటి నుండేపిల్లల్ని కార్పొరేట్‌లెవల్లో చదివించాలనుకుంటారు. కానీ వాళ్లు ఎన్ని మార్కులు వస్తే అంతగొప్ప అనేవిధంగా తృప్తిపడుతుంటారు. కానీ చాలా వరకు పిల్లల్లో మానసిక ఒత్తిడిని గమనించరు. ట్యూషన్ పెట్టి మరీ చదివించే విధంగా చేస్తారు. అందులో తప్పు లేదు. కానీ ప్రాక్టికల్ చదువులు చదివించే విధంగా చేయకపోవడం గమనార్హం.

-కిరణ్ ఫిషర్, హైదరాబాద్

## నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

తెలంగాణ రాష్ట్ర సాధనంలో భాగంగా జరిగిన అనేక రకాల పోరాటాలలో పాల్గొన్న ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నియమించబోయే నామినేటెడ్ పదవులలో మండలస్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పదవులలో తెలంగాణ ఉద్యమకారులకు ఎస్సీ, ఎస్టీ బిసి వికలాంగులు విద్యావంతులకు నామినేటెడ్ పదవులలో తగిన ప్రాధాన్యత కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## నిధులు కేటాయించాలి

తెలంగాణ రాష్ట్రంలో చాలాశాఖలు నిధులలేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. కనీసం కార్యాలయ నిర్వహణ కొరకు నిధులు కూడా లేవు. కొన్ని శాఖలలో స్టేషనరీ కొనుగోలు చేయడానికి సైతంనిధులు లేకపోవడం విస్మయానికి గురి చేస్తుంది. గతంలో ఒకవెలుగు వెలిగిన చాలాశాఖలు ప్రస్తుతం నిధుల లేమితోఉండటం బాధాకరం. నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న శాఖలపై ప్రస్తుతంప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టిపెట్టి, నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్న శాఖలకు అధిక నిధులు కేటాయించాలి. ఇలాంటి శాఖలకు ప్రభుత్వం పూర్వవైభవం తీసుకురావాలి.

-అరుణసాగర్, జోగులాంబ, గద్వాల

## అందరికి ప్రవేశం కల్పించాలి

భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు ప్రపంచంలోనే ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగిఉన్నది. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశ విశిష్ట లక్షణం. రామాయణం, భారతం, భాగవతం కేవలం ఇతిహాసాలు, పుస్తకాలు ఎవరో రయితలు రాసిన పుస్తకాలుగా మాత్రమే భావించకుండా ఆ పాత్రలు సజీవంగా భారతదేశంలో ఉన్నాయి. ఆ పాత్రల ప్రభావం భారతీయులు వ్యక్తుల మీద అంత ఎక్కువగా ఉంటుంది. అయోధ్య సమస్యను పరిష్కరించి అయోధ్యలో రామాలయ నిర్మాణం ప్రధానమంత్రి మోడీ సంకల్పమని కచ్చితంగా చెప్పవచ్చు. ఇప్పుడు సమస్య ఏమిటంటే ఆ రామాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆ ఆలయ కమిటీ నిర్వాహకులు కేవలం రామభక్తులకు మాత్రమే ప్రవేశం కల్పిస్తామని భారీ ప్రకటనలు సోషల్ మీడియాలో హాల్చల్ చేయిస్తున్నారు. భక్తులకు అన్యమనసులకు ఆ ఆలయ ప్రవేశం ఉండదని అంటున్నారు.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## సమసమాజం ఇంకెన్నాళ్లకు?

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75సంవత్సరాలు అయినప్పటికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అసమానతలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. మనదేశంలో అత్యంత ధనవంతమైన ఒక శాతం జనాభా దగ్గర ముప్పైశాతం జాతీయ సంపద పోగుబడి ఉంది. అలాగే అత్యంత ధనవంతమైన 10 శాతం జనాభా దగ్గర 65శాతం దేశ సంపద ఉంది. దీనికి విరుద్ధంగా ఆర్థికంగా కింద ఉన్న 50 శాతం జనాభా కేవలం 13 శాతం జాతీయ ఆదాయానికి మాత్రమే ప్రాతినిధ్యం వహించడం ఏ విధమైన అభివృద్ధి నిదర్శనం? ప్రపంచంలో మనదేశంలో ఏ దేశంలో కూడా లేనన్ని సంక్షేమ పథకాలు రాశిపరంగా మనదేశంలో అమలు అవుతున్నాయి. కానీ అవి అవసరమైన వారికి చేరడం లేదు. మన రాజ్యాంగ పీఠికలో సమున్నత ఆదర్శమైన సామ్యవాదం సాకారం కావాలంటే ప్రభుత్వాలు ఇకనైనా చిత్తశుద్ధితో కృషి చేయాలి.

-శాగశ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగామ జిల్లా

## ప్రజాపాలన చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత రెడ్డి ప్రజాపాలన చేయాలి. వారు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేర్చాలి. ప్రజారంజకంగా పాలన చేయాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# జీవ ఇంధనంతోనే జీవుల మనుగడ సాధ్యం!

**డి.జె.మోహన్ రావు**

మానవాళి అంతా తమ స్వార్థ ప్రయోజనాలను కొంత మేర తగ్గించుకొని సహజ వనరుల పట్ల, సహజ వాతావరణం పట్ల తగిన శ్రద్ధ చూపించాలి. అలాగే నేటి భావితరాల జీవన ప్రమాణాన్ని పెంచడానికి, సహజ వనరులను సంరక్షించడానికి సరైన పర్యావరణ సూత్రాలు అనుసరించి చక్కటి ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉంది. వాహనాల్లో ఇంధనంగా పెట్రోల్ లేదా డీజిల్‌ను, విద్యుత్ తయారీలో బొగ్గులేదా అణుశక్తిని వాడుతున్నాం. ఇవన్నీ పరిమితమైన వనరులు మాత్రమే గాక వాతావరణ కాలుష్య కారకాలు కూడాను. అందువల్ల వీటికి ప్రత్యామ్నాయం జీవ ఇంధనాలు వాడవచ్చు. మనం నివసిస్తున్న ఈ భూమి మీద కాలుష్యాన్ని తగ్గించడానికి స్థిరమైన అభివృద్ధి కోసం సంప్రదాయేతర ఇంధనాలు ఉపయోగపడతాయి. గాలి, నేల, సరస్సులు సముద్రాలు ఎడారులు, మంచు కొండలు, సూర్యుడు, నుండి వచ్చే వెలుతురు, వేడి ఖనిజాలు, శిలాజ ఇంధనాలు, కొండలు, పర్వతాలు, ప్రకృతిలో ఉన్న సహజ వనరులు. మానవుడు తెలిసి కొన్ని తప్పులు చేస్తున్నాడు. జీవవైవిధ్యాన్ని దెబ్బతీయడం, పరిమితికి మించి భూ జలాలను తోడేయడం, అవసరానికి మించి ఖనిజాల కొరకు, బొగ్గు కొరకు, వజ్రాల కొరకు, వివిధ రకాల గనుల కొరకు, పెట్రోలియం కొరకు, భూమిని తవ్వడం, కొండలను పేల్చడం, వంటి పనులు చేస్తున్నాడు. వాటి వలన నేల, వాయు కాలుష్యాలు ఏర్పడుతున్నాయి. ఇంకా అటవీ నిర్మూలన, వంటి కార్యకలాపాలను విచక్షణారహితంగా వాడేస్తున్నాడు. వీటి వలన మనం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నాం. సాంప్రదాయ శిలాజ ఇంధనాలకు ప్రత్యామ్నాయంగా సాంప్ర



దాయేతర ఇంధన వనరుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలి. 2018లో స్వచ్ఛ భారత్ మిషన్ కింద గోబార్ పథకం ప్రారంభించబడింది. వ్యాపార వెంచర్ల అభివృద్ధికి పర్యావరణాన్ని పెంపొందించడం, 2జి ఇథనాల్‌లో పరిశోధన, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ప్రధాన మంత్రి జీవన్ యోజన 2019, ఉపయోగించిన వంట నూనెను సేకరించి బయో డీజిల్‌గా మార్చే పర్యావరణ వ్యవస్థను రూపొందించడానికి భారత ఆహార భద్రత, ప్రమాణాల ఆథారిటీ ద్వారా రీపర్పస్ యూజ్డ్‌కుకింగ్ ఆయిల్ కార్యక్రమం ప్రారంభించబడింది. బయో ఇథనాల్‌ను ఉత్పత్తి చేయడానికి మిగులు ఆహార ధాన్యాలు, బయోమాస్‌ను ఉపయోగించుకోవడానికి కూడాప్రభుత్వం అనుమతించింది. ఇంకా 2013-14 ఇథనాల్ సరఫరా సంవత్సరంలో భారతదేశం ఇథనాల్ సామర్థ్యం 1.53 శాతం నుండి 2020-21లో 7.93 శాతానికి పెరిగినట్లు నివేదించబడింది. 2013-14లో 38 కోట్ల లీటర్లు ఉన్న ఇథనాల్ సరఫరా 2020-21లో 322 కోట్ల లీటర్లకు పెరిగింది. అదే విధంగా ఇథనాల్ బ్లెండింగ్ శాతం కూడా 2013-14లో 1.53 శాతం నుంచి 2020-21లో 8.50శాతానికి పెరుగుతుందనిఅంచనా. డిమాండ్ పెరుగుదల కారణంగా ఇథనాల్ స్వేదనం సామర్థ్యం కూడా 215కోట్లలీటర్ల నుండి యేటా 427కోట్ల లీటర్లకు రెట్టింపయింది. ప్రభుత్వం జూన్ 2018లో జీవ ఇంధనాలపై జాతీయ విధానాన్ని ఆమోదించింది. 2018 ఈ పాలసీ లక్ష్యం 2030 నాటికి 20 శాతం ఇథనాల్ బ్లెండింగ్, ఐదుశాతం బయోడీజిల్ బ్లెండింగ్‌కు చేరుకోవడం. ఇతర విషయాలతో పాటు ఈ విధానం ఇథనాల్ కోసం ఫీడ్‌స్టాక్ పరిధిని విస్తరిస్తుంది. జీవ ఇంధనాల రంగం పురోగతి కారణంగా ఈ విధానం మే2022లో సవరించబడింది. జీవ ఇంధనాన్ని వాడి జీవుల మనుగడకు సహరించాలి. •

# మడికి దిగుబడి పెరగాలంటే 'పెట్టుబడి' అవసరమే!

**డాక్టర్ సంగని మల్లేశ్వర్**

నూతన రాష్ట్రంలో వ్యవసాయరంగ ముఖచిత్రాన్నే మార్చేసిన పథకం రైతుబంధు. అప్పు చేస్తే తప్ప ప్రారంభించలేని తెలంగాణ సాగుబడి చరిత్రను తిరగరాసింది. ఇది రైతుల్లో ఆర్థిక ధీమాను పెంచింది. దాని ప్రభావం ఇవాలా రాష్ట్రంలో పెరుగుతున్న ధాన్యం ఉత్పత్తిలో కనబడుతున్నది. కాబట్టే రైతుబంధుకు విశేష ప్రశంసలు వచ్చాయి. రాష్ట్రంలోని 90శాతానికిపైగా అప్పుల ఊబిలో చిక్కుకున్న రైతాంగాన్ని ఆదుకోవాలని, రైతు తలెత్తుకొని సగర్వంగా చెప్పుకొని బతికే స్థితికి తెచ్చింది. ముమ్మాటికీ కెసిఆర్ ఆలోచనే. తెలంగాణ ఏర్పడే నాటికి రైతుల దైన్యాన్ని గమనించిన వారికి, రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న మార్పులు కలా? నిజమా? అనే దిగ్భ్రమను కలిగిస్తున్నాయి. 1990 దశకం నుంచి దేశంలో వ్యవసాయం మరింత సంక్షోభంలో పడిపోయింది. నాటి నుంచి ఏపార్టీ అధికారంలో ఉన్నా రైతుల సమస్యలకు పరిష్కారం దొరకలేదు. స్థూలంగా వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలతో, రైతులు అనుభవిస్తున్న ఖేషాన్ని దూరం చేయడానికి కెసిఆర్ అహరహరం తప్పించారనడంలో ఎలాంటి సందేహం అవసరం లేదు. రాష్ట్ర రైతులను సాగులో నిలబెట్టి ఆర్థిక భరోసా కల్పించిన రైతుబంధు రాష్ట్ర చరిత్రలో అద్భుతఘట్టం. వడ్డీ వ్యాపారులను ఆశ్రయించేది లేదు. పంటను కుదువ పెట్టుకునేది లేదు. సబ్బండ వర్గాలకు రైతుబంధు సాగు సంజీవిని అయింది. స్వాతంత్ర్యం వచ్చిననాటి నుంచి వ్యవసాయరంగం పట్ల పాలకులు శ్రద్ధ కనబరిస్తే రైతులు ఇలాంటి వ్యథను అనుభవించేవారు కాదు. రైతుల సంక్షేమం కోసం కెసిఆర్ చేపట్టిన పథకాన్ని రైతు భరోసా పేరుతో సిఎం రేవంత్ అమలు అసలైన రైతు సమాజం స్వాగతిస్తున్నది. దుబారా ఖర్చును కట్టడి చేసి నిజమైన రైతు కష్టార్జితం వృథా కాకుండా చేయాలని ఎదురుచూస్తుంది. ప్రతి యేటా పెట్టుబడి సాయం కింద ఇచ్చే 12వ రైతుబంధు ఎన్నికల కోడ్ కారణంగా అందలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు రైతుభరోసా స్కీమ్ కింద ఎకరాకు యేటా రూ.15 వేలు అందిస్తామని మేనిఫెస్టోలో కాంగ్రెస్ హామీ ఇచ్చి, విజయం సాధించింది. గత ప్రభుత్వంలో బీడు భూములు, భూస్వాములకు వందల కోట్లు దోచి పెట్టారని, వీటన్నింటిపై సమీక్షించిన తర్వాతే నిధులు విడుదల చేస్తామని గత కొంత కాలంగా చెప్పినప్పటికీ, ట్రెజరీలో నిధులు లేవని, ఇప్పటికిప్పుడు రైతు భరోసా అమలుకాదని దాని కోసం రూ.11వేల కోట్లు అవసరమవుతాయని వార్తలు వెలువడ్డాయి. నాలుగు రోజులు కూడా గడవకముందే అంతమొత్తం ఖజానాలో లేవని, రైతు భరోసా నిధులు ఇప్పట్లో విడుదల కావంటూ సోషల్ మీడియాలో ప్రచారం ఊపందుకుంది. రైతు భరోసా విధి, విధానాలు ఖరారు కానందునే ఆలస్యానికి కారణం అయితే, రైతులు ఇబ్బంది పడుతారని ఈ దఫా రైతులకు యధావిధిగా రైతుబంధు నిధులు ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతాయా అని ఎదురుచూస్తున్న రైతుల ఖాతాల్లో జమ చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతుభరోసా అమలు కావాలంటే మరింత సమయం పట్టే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఇచ్చేది ఐదెకరాలా? పదెకరాలా? స్పష్టత రావాల్సి ఉంది. అదేవిధంగా సిఎం రేవంత్ ఇచ్చినా హామీ ప్రకారం కౌలు రైతులను గుర్తించే విధానాన్ని సైతం ఖరారు చేయాల్సి ఉంది. ఏదిఏమైనా ఇన్నాళ్లు పెళ్ల కదిలించని భూస్వాముల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. రైతుభరోసా అమలులో పారదర్శకత ఉంటేవెంకి పెళ్లి సుబ్బిచావు కొచ్చినట్టేనని ఇన్నాళ్లు లక్షలాది రూపాయలు దండుకున్న బడా భూస్వాములు కుక్క పేరు మీద, నక్క పేరు మీద రాసే ప్రయత్నం ముమ్మరంగా సాగుతోంది. రాష్ట్రంలో కోటి 40 లక్షల ఎకరాల సాగుభూమి ఉన్నది. 70.54 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతున్నారు. వీరిలో ఐదు ఎకరాలలోపు 50లక్షల రైతులు ఉన్నారు. 20 లక్షల మంది రైతులు ఐదు ఎకరాలకు పైగా ఉన్న వాళ్లే. ఇందులో వారసత్వంగా ఉన్న ధనికులు కొందరైతే, నడమంత్రపు భూస్వాములు, రాజకీయ నాయకులు కోట్లాది రూపాయలు లబ్ధి పొందుతున్నారు. రైతుబంధు రాష్ట్ర చరిత్రలో నూతన అధ్యాయం అందులో ఇసుమంతా అనుమానం లేదు. నేరుగా రైతుకు నగదు బదలీచేసే సాహసం మునుపెన్నడూ దేశంలో ఏ ప్రభుత్వం అమలు చేసిన చరిత్రలేదు. కలిసిరాని కాలాలతో సతమవుతూ కాడి-మేడి వదిలేయడానికి సిద్ధమైన రైతాంగానికి నేనున్నానని ధైర్యమిచ్చే ఆత్మబంధు ప్రయత్నమే రైతుబంధు. అమలుకోసం రాష్ట్రంలో ఉన్నభూముల వివరాలు మొత్తం 'ధరణి' తప్పుల తడకగా అభివర్ణించారు. రైతుబంధు అనేది ధనిక రైతులకు, భూస్వాములకు లాభం చేకూర్చడానికే తప్ప, అసలు వ్యవసాయం చేసి కష్టనష్టాలు అనుభవించే కౌలు రైతులకు దీనివల్ల రూపాయి కూడా లాభం లేదని విమర్శించారు. కానీ ప్రపంచ దేశాల్లో రైతుల అభివృద్ధి కోసం చేపట్టిన వినూత్న కార్యక్రమాల్లో ఐక్యరాజ్యసమితి ఎంపిక చేసిన 20 పథకాలలో రైతుబంధు ఒకటి. ఇప్పటికి 11 విడతల్లో మొత్తం రైతుబంధు పథకం ద్వారా 72,931కోట్ల రూపాయలు రైతులకు పెట్టుబడి సాయంగా అందించింది. ఎన్నికల ముందునాలుగు రోజులు ఆగండి. 15వేలు ఇస్తాం అంటూ పదేపదే చెప్పినప్పటికి, ఎన్ని ఎకరాలవరకు ఇవ్వాలనే దానికి తర్జన భర్జనతో ఈ దఫా 'రైతు భరోసా' జమకు నోచుకోలేదు. ఇంకా కౌలు రైతులను గుర్తించే విధానాన్ని సైతం ఖరారు చేయాల్సి ఉంది. అందుకే సిఎం రైతు భరోసా అమలుకు సాంకేతిక ఇబ్బందుల కారణంగా ఈ దఫా పెట్టుబడి సాయం పాత పద్ధతిలో అమలుకు ఆదేశించారు. వచ్చే ఖరీఫ్ సీజన్లో రైతు భరోసా అమలు అయితే భూస్వాములకు 'తడి' రాక 'మడి' ఎండినట్టేనని విశ్లేషకులు భావిస్తున్నారు. •

# జపాన్‌లో ఒకేరోజు 155 భూకంపాలు

**టోక్యో, జనవరి2:** జపాన్ భూకంపంలో కీలక విషయాలు వెల్లడవుతున్నాయి. ఒక్క సోమవారమే ఈ దేశంలో తీవ్రమైన 155 ప్రకంపనలు వచ్చినట్లు గుర్తించారు. రిక్టర్ స్కేల్‌పై వీటి తీవ్రత 3,7. 6 మధ్యలో నమోదైంది. మంగళవారం కూడా ఇక్కడ ఆరుసార్లు భూమి కంపించింది. మృతుల సంఖ్య వేగంగా పెరుగుతోంది. ఈ ఉదయం 13 వరకు ఉన్న ఈ సంఖ్య ప్రస్తుతం 24కు చేరిందని జపాన్ టైమ్స్ పత్రిక వెల్లడించింది. భవనాలు కూలడం, అగ్నిప్రమాదాల కారణంగానే అత్యధిక మంది ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది. ఇక నీగట, టొయామా, ఫుకూయ్, గిఫూ నగరాల్లో క్షతగాత్రులను గుర్తించారు. 45 వేల ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అటు భూకంపం కారణంగా నిన్న జారీ చేసిన సునామీ హెచ్చరికల తీవ్రతను తాజాగా తగ్గించారు. పర్యాటక ప్రదేశమైన వాజిమా నగరంలోని అసైచి వీధిలో భూకంపం కారణంగా భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రాంతం కేవలం 280 చదరపు మీటర్లల్లోనే ఉండటంతో అగ్నికీలలు వేగంగా వ్యాపించాయి. మంటల ధాటికి 200 భవనాలు కాలిపోయాయి. ఈ విషయాన్ని జపాన్ పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ ఎన్‌హెచ్‌కె వెల్లడించింది. ఈ నగరంలోనే ఇప్పటివరకు 14 మరణాలు నమోదయ్యాయి. కొన్ని భవనాలు ఇప్పటికీ మంటల్లోనే ఉన్నాయి. ఈ నగరంలో 6 తీవ్రతతో భూకంపం సంభవించింది. నగరానికి వచ్చే ప్రధాన రహదారులన్నీ బీటలు వారి వాహనాలు కదలడం అసాధ్యంగా మారాయి. ఇక సుజు ప్రాంతంలో 50కిపైగా భవనాలు కూలిపోయాయని అధికారులు ధృవీకరించారు. వీటిల్లో ఓ ప్రార్థనా మందిరం కూడా ఉంది. ఇక్కడి పోర్టునుసునామీ అలలు తాకడంతో చాలా పడవలు బోల్తాపడ్డాయి. షికా ప్రాంతంలో సోమవారం అత్యధికంగా 7 తీవ్రతతో భూకంపం వచ్చింది. ఇక్కడ టోగి వైద్యశాల భవనం ధ్వంసమైంది. చాలా ఇళ్లు కూలిపోయాయి. హిమి ప్రాం తంలో అత్యధికంగా కర్రలతో నిర్మించిన ఇళ్లు ఉంటాయి. తాజాగా వచ్చిన భూకంపంలో ఇవి చాలా వరకు దెబ్బతిన్నాయి. జపాన్‌లో మంగళవా రం కూడా భూప్రకంపనలు ఆగకపోవడం సహా యక చర్యలకు పెద్ద అడ్డంకిగా మారింది. అసలు ప్రాణనష్టం ఎంతో తెలుసుకోవడం ఇప్పుడు జపాన్ ముందున్న ప్రధాన సమస్య. వేల సంఖ్యలో జపాన్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్, ఫైర్ ఫైటర్లు, పోలీసులను భూకంప ప్రభావిత ప్రాంతాలకు తరలించారు. దారుణంగా దెబ్బతిన్న ప్రధాన రహదారుల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. ఈ ప్రాంతంలో ఉన్న ఏకైక ఎయిర్‌పోర్టులోని రన్‌వే భారీ పగుళ్లు ఏర్పడడంతో మూసివేయాల్సి వచ్చింది. ఇప్పుడు కాలంతో పోటీపడుతూ గాలింపు, సహాయకచర్యలు చేస్తున్నామని జపాన్ ప్రధాని కిషిధ స్వయంగా వెల్లడించారు. ముఖ్యంగా భూకంప ప్రభావిత నోటో ద్వీపకల్పానికి సహాయక బృందాలు చేరడం ప్రధాన సమస్యగా మారిందని ఆయన వెల్లడించారు. సాధారణంగా భూకంపం నేరుగా మనిషి ప్రాణం తీయదు. కేవలం కూలిన భవనాలతోనే ప్రాణనష్టం ఉంటుంది. గత చరిత్రను పరిశీలిస్తే భూకంపాలు వచ్చిన సమయంలో 90 శాతం మందిని తొలి మూడు రోజుల్లోనే రక్షించగలిగినట్లు గణాంకాలు చెబుతున్నాయని యూనివర్సిటీ కాలేజి లండన్‌కు చెందిన డిజాస్టర్ అండ్ హెల్త్ విభాగ ప్రొఫెసర్ ఇలాన్ కెల్మన్ చెబుతున్నారు. దీనికి తోడు వాతావరణం, సహాయక బృందాలు ఎంత వేగంగా చేరుకొన్నాయి. పరికరాలు ఎంత తొందరగా అందుబాటులోకి వచ్చాయి అనేది కీలకం. భూకంపం వచ్చిన తొలి 24 గంటల్లో స్థానికులు చేతులు, చిన్న చిన్న పరికరాలతో చేపట్టే సహాయక చర్యలు అత్యంత కీలకం. వీరే అత్యధిక మందిని కాపాడుతుంటారు. జపాన్‌లో భూకంపం వచ్చి 24 గంటలు ఇప్పటికే గడిచిపోయాయి. కూలిన భవనాల శిథిలాల వద్ద సహాయక చర్యలు చేపట్టడం సవాళ్లతో కూడుకొన్నపని. మరోవైపు అర్థంతరంగా నిలిపివేసిన నాలుగు బుల్లెట్ రైళ్ల సేవలను జపాన్ పునరుద్ధరించింది. వీటి కారణంగా దాదాపు 1400 మంది చిక్కుకుపోయారు. ఈ రైళ్లు టోయమా స్టేషన్, కంజావా స్టేషన్ల మధ్య చిక్కుకున్నాయి.

## న్యూఇయర్ విషాదం, 24కు చేరిన మృతులు





### మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన హింస

## పోలీసు కమాండోలపై మిలిటెంట్ల దాడి

**ఇంఫాల్, జనవరి 2:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్తత నెలకొంది. మయన్మార్ సరిహద్దుల్లోని మోరే నగరంలో మిలిటెంట్లు రెచ్చిపోయారు. పోలీసు కమాండోలపై మెరుపుదాడి చేశారు. అప్రమత్తమైన భద్రతా బలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ ఘటనలో నలుగురు పోలీసు కమాండోలు, ముగ్గురు బిఎస్ఎఫ్ జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే వాయు మార్గంలో ఇంఫాల్ ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. కాగా మణిపూర్‌లో సామాన్య పౌరులపై దుండగులు కాల్పులు జరిపిన మరుసటి రోజే, భద్రతాదళాలపై మిలిటెంట్లు దాడి చేయడం విశేషం. నూతన సంవత్సర వేడుకల వేళన థౌబాల్ జిల్లాలో హింసాత్మక ఘటన చోటు చేసుకున్న విష యం విదితమే. భద్రతా బలగాలను పోలిన దుస్తులు ధరించిన దుండగులు, పౌరులపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఆగ్రహించిన స్థానికులు వాహనాలను తగులబెట్టారు. దీంతో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకు న్నాయి. ఈ ఘటనలతో లోయ ప్రాంతాలైన థౌబాల్, ఇంఫాల్ తూర్పు, పశ్చిమ, కాక్చింగ్, బిష్ణుపూర్ జిల్లాలో ప్రభుత్వం కర్ఫ్యూ విధించింది. గతేడాది మణిపూర్‌లో హింసాత్మక ఘర్షణలు చోటు చేసుకున్న విషయం విదితమే.

దీంతో పలు జిల్లా ల్లో నెలల తరబడి ఆంక్షలు విధించాల్సి వచ్చింది. ఆ అల్లర్లు సద్దుమణిగి ఇప్పుడిప్పుడే శాంతియుత పరిస్థితులు నెలకొంటున్న వేళ, మరోసారి హిం సచెలరేగడం ఆందోళన కలిగిస్తోంది.



## వేలానికి దావూద్ చిన్ననాటి ఇల్లు!

**న్యూఢిల్లీ, జనవరి 2:** ముంబై బాంబే పేలుళ్ల సూత్రధారి, భారత మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాది దావూద్ ఇబ్రహీం చిన్ననాటి ఇంటిని వేలం వేయనున్నారు. దీంతో పాటు అతడి కుటుంబానికి చెందిన మరికొన్ని ఆస్తుల్ని కూడా ఈ వేలం ప్రక్రియలో ఉంచారు. మహారాష్ట్రలోని రత్నగిరిలోని ముంబాకే గ్రామంలో శుక్రవారం ఈ వేలం జరగనుందని ఎ˜లు కథనాలు వెలువడ్డాయి. ఇప్పటికే దర్యాప్తు సంస్థలు ఈ ఆస్తులను స్వాధీనం చేసుకున్నాయి. వీటిని జనవరి 5న ముంబైలో వేలం వేయనున్నట్లు తెలిసింది. గత 9 యేళ్లలో దావూద్ కుటుంబానికి చెందిన రెస్టారెంట్, ఫ్లాట్స్, గెస్ట్ హౌస్ సహా 11 ఆస్తుల్ని వేలం వేసి సుమారు రూ.12 కోట్లు సమీకరించినట్లు కూడా ఆ కథనాల్లో వెల్లడయ్యాయి. దావూద్ ఇబ్రహీం 1980ల్లోనే పాకిస్థాన్‌కు పారిపోయాడు. 1993లో జరిగిన ముంబై వరుస పేలుళ్ల ప్రధాన సూత్రధారి. అమెరికాతోపాటు, ఐక్యరాజ్యసమితి కూడా అతడిని అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. ఐక్యరాజ్య సమితి జాబితాలో అతడి చిరునామా కరాచీలో ఉన్నట్లు పేర్కొంది. అయితే అతడు తమ దేశంలో తలదాచుకున్న విషయాన్ని చెప్పడానికి పాక్ వెనకాడుతూనే ఉంది. ఎఫ్ఎటిఎఫ్ గ్రే లిస్టు నుంచి బయటపడేందుకుగాను తప్పని పరిస్థితుల్లో 2020లో ఒకసారి మాత్రం అంగీకరించినట్లు తెలిసింది. ఇటీవల దావూద్ చనిపోయాడనే వార్తలు వినిపించాయి. ఈ అంతర్జాతీయ ఉగ్రవాదిపై విషప్రయోగం జరిగిందని, కరాచీలో ఓ ఆసుపత్రిలో చేరాడని కథనాలు వెలువడ్డాయి. అయితే వీటిపై ఎలాంటి ధ్రువీకరణ లేదు.

## 'హిట్-అండ్-రన్' రూల్ ఏమిటి ? డ్రైవర్లకు ఎందుకింత ఆందోళన?

**న్యూఢిల్లీ, జనవరి 2:** భారత న్యాయ సంహిత చట్టంలో 'హిట్ అండ్ రన్ 'కేసులకు సంబంధించి తీసుకొచ్చిన కఠిన నిబంధనను వ్యతిరేకిస్తోన్న ట్రక్కు డ్రైవర్లు దేశవ్యాప్త ఆందోళనకు దిగారు. న్యాయ శిక్షాస్మృతుల్లో గణనీయమైన మార్పులతో కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొత్తచట్టాలను తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా భారతీయ న్యాయ సంహిత చట్టంలో 'హిట్ అండ్ రన్' కేసులకు సబంధించి తీసుకొచ్చిన కఠిన నిబంధన ట్రక్కుడ్రైవర్ల ఆగ్రహానికి కారణమయ్యింది. త్వరలో అమల్లోకి రానున్న ఈ చట్టానికి వ్యతిరేకంగా మూడు రోజుల పాటు దేశవ్యాప్త నిరసనకు పిలుపు నిచ్చారు. దీంతో దేశంలోని అనేక నగరాల్లో భారీ ట్రాఫిక్ జామ్‌లు, పెట్రోల్ బంకుల వద్ద క్యూ లైన్లు, హింసాత్మక ఘటనలు,లారీఛార్జీలకు దారి తీశాయి. ఈ నేపథ్యంలో డ్రైవర్లను ఆందోళనకు గురిచేస్తోన్న ఈ 'హిట్-అండ్ -రన్' నిబంధనను ఓసారి పరిశీలిస్తే..భారతీయ న్యాయ సంహిత ప్రకారం 'హిట్ అండ్-రన్. ర్యాష్ డ్రైవింగ్ అనేవి నిర్లక్ష్య పూరిత డ్రైవింగ్ కిందకు వస్తాయి. ఇందుకులోని సెక్షన్ 104లో రెండు నిబంధనలు ఉన్నాయి. నిర్లక్ష్యంగా వాహనం నడిపి వ్యక్తి మరణానికి కారణమైతే గరిష్ఠంగా ఏడేళ్ల వరకు జైలు శిక్ష ఉంటుంది. దీంతో పాటు జరిమానా కూడా విధించే అవకాశం ఉందని మొదటి నిబంధనలో పేర్కొన్నారు. రెండో నిబంధనలో రోడ్డు ప్రమాదాలకు కారణమైన వాహన డ్రైవర్లు ఘటన గురించి పోలీసులకు లేదా మేజిస్ట్రేట్‌కు సమాచారం ఇవ్వాలి. అలా ఇవ్వకుండా అక్కడ నుంచి పారిపోతే గరిష్ఠంగా పదేళ్ల వరకు జైలు శిక్ష,రూ.7 లక్షల వరకు జరిమానా విధించే అవ కాశం ఉంటుంది.ప్రస్తుతం భారతీయ శిక్షాస్మృతిలో ఇవి సెక్షన్ 304 ఏ కిందకు వస్తాయి. నిర్లక్ష్యంగా వాహనం నడిపి, ప్రమాదంలో ఎవరైనా చనిపోతే ఐపీసీలో గరిష్ఠంగా రెండేళ్ల వరకు మాత్రమే జైలు శిక్ష ఉంది. 'హిట్ అండ్ రన్' కేసులో గరిష్ఠంగా పదేళ్ల జైలు శిక్ష, భారీ జరిమానా పైనే ట్రక్కులు, లారీలు, ప్రైవేటు బస్సుడ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక వేళ జైలు శిక్షపడితే పదేళ్లపాటు కుటుంబాలకు దూరంగా ఉండాల్సి వస్తుందని, తమ కుటుంబాలు రోడ్డున పడతాయిని ఆందోళన చెందుతున్నారు. ఈ నిబంధన వల్ల కొత్తవారు ఈ వృత్తిని చేపట్టేందుకు ముందుకు రారని డ్రైవర్ల సంఘాలు పేర్కొంటున్నాయి. అందుకే శిక్షతో పాటు జరి మానా కూడా తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాయి. 'హిట్ అండ్ రన్' నిబంధనకు వ్యతిరేకంగా ట్రక్కుడ్రైవర్లు దేశవ్యాప్తంగా చేపట్టిన నిరసనలు ఉధృతంగా మారుతున్నాయి. పెద్ద సంఖ్యలో ట్రక్కులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. పలుచోట్ల ఈ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులు రహదారులను దిగ్బంధిం చడంతో వాహనాల రాకపోకలు స్తంభించాయి. ఇంధన ట్రక్కులు నిలిచిపోవడంతో చాలా నగరాల్లో పెట్రోల్ బంకులు మూతపడ్డాయి. మిగిలిన బంకుల వద్ద భారీ సంఖ్యలో వాహనదారుల క్యూకట్టిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇలా దేశవ్యాప్తంగా కొనసాగుతోన్న డ్రైవర్ల ఆందోళన కారణంగా పెట్రోల్, డీజిల్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో పలు రాష్ట్రాల్లో పెట్రోల్ బంకులు ఖాళీ పుతాయనే ఆందోళన నెలకొంది. ఈ ప్రభావం రోజువారీ ప్రయాణాలు, నిత్యావసర సరుకుల రవాణా,పాఠశాలలపైనా పడనున్నట్లు కన్పిస్తోంది.





## ట్రక్కు డ్రైవర్ల నిరసన.. పెట్రోల్ బంక్‌లకు పోటెత్తిన వాహనదారులు

**న్యూఢిల్లీ, జనవరి 2:** కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భారత న్యాయ సంహిత చట్టంలో హిట్ అండ్ రన్' కేసులకు సంబంధించి తీసుకొచ్చిన కఠిన నిబంధనకు వ్యతిరేకంగా ట్రక్కు డ్రైవర్లు చేపట్టిన ఆందోళన మంగళవారం కూడా కొనసాగుతోంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో వీరు రాస్తారోకోలు, ర్యాలీలు చేపడుతున్నారు. అయితే డ్రైవర్ల నిరసనతో ఇంధన ట్రక్కులు నిలిచిపోయాయి. దీంతో ఇంధన కొరత ఏర్పడనుందన్న భయంతో పలు రాష్ట్రాల్లో వాహనదారులు పెట్రోల్ బంక్‌లకు పోటెత్తారు. మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో సోమవారం రాత్రి నుంచి పెట్రోల్ బంక్‌లు కిటకిటలాడుతున్నాయి. హిమాచల్‌ప్రదేశ్, మధ్య ప్రదేశ్, జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లోనూ ఇదే పరిస్థితి కనిపించింది. కొన్ని చోట్ల అయితే బంకుల వద్ద వందల మీటర్ల వరకు వాహనాలు బారులుతీరాయి.

## కొత్తప్రపంచాన్ని సృష్టిస్తున్న యువత నైపుణ్యం

### భారతీదాసన్ వర్సిటీ స్నాతకోత్సవంలో ప్రధాని మోడీ

**తిరుచ్చిరాపల్లి,జనవరి 2:** భారతీయ యువత తమ నైపుణ్యాలతో కొత్తప్రపంచాన్ని సృష్టిస్తోందని ప్రధానిమోడీ అన్నారు. చంద్రయాన్ వంటి ప్రయోగాలతో మన శాస్త్రవేత్తలు భారత్ సత్తాను ప్రపంచానికి చాటారని ప్రశంసించారు. భారతీదాసన్ విశ్వవిద్యాలయం స్నాతకోత్స వంలో మోడీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యువత ధైర్యవంతమైన సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాలనే నినాదంతో భారతీదాస్ విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. ప్రస్తుతం దేశ యువత అదేపనిలో నిమ్నగం అయి ఉందని యువత అంటేనేశక్తికి నిదర్శనమని, నైపుణ్యంతో వేగంగాపనిచేయడం వారికున్న సామర్థ్యానికి నిదర్శనమన్నారు. దేశాభివృద్ధిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు యువతకు ఇది మంచి సమయం అన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంచుకుంటూ కొత్త అంశాలను ఆకళింపుచేసుకుంటూ ముందుకు సాగాలని యువతకు మోడీ సూచించారు. 2014లో భారత్ నాలుగువేల ఆవిష్కరణలకు పేటెంట్లు పొందితే ప్రస్తుతం ఆ సంఖ్య 50వేలకు చేరిందని ప్రధాని తెలిపారు. చంద్రయాన్ వంటిప్రయోగాలతో భారత శాస్త్రవేత్తలు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారని, మునుపెన్నడూ లేనివిధంగా శాస్త్రవేత్తలు భారత ప్రతిభను ప్రపంచానికి చాటిచెపుతున్నారని ప్రశంసించారు. భారతీయ కళాకారులు సంగీతకారులు ఎన్నో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్నారని తెలిపారు. ఆ తర్వాత ప్రధాని మోడీ తిరుచ్చిరాపల్లిలో 20,140 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసారు. గత పదేళ్లలో విమానాశ్రయాలు, జాతీయరహదారుల సంఖ్యను రెట్టింపుచేసినట్లు ప్రధాని పేర్కొన్నారు.



### 2 లక్షల మంది మహిళలతో భారీ సభ ప్రసంగించనున్న ప్రధాని మోడీ

**తిరువనంతపురం,జనవరి 2:** రానున్న లోక్‌సభ ఎన్నికల సమరానికి ప్రధాని మోడీ సన్నద్ధమవుతున్నారు. బుధవారం ఆయన కేరళలోని త్రిసూర్‌లో మహిళలనుద్దేశించి ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభలో ప్రసంగించనున్నారు. ఈ కార్యక్ర మానికి 2 లక్షల మంది వనితలు హాజరవుతారని అంచనా. ఈ కార్యక్రమంలో పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు,మహిళా సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలను ప్రధాని వివరించనున్నారు. బేజీపీ రాష్ట్రశాఖ తెక్కిం కాడు మైదానంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, పారిశ్రామి కవేత్తలు, కళాకారులు, సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు వివిధ రంగాల మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని బీజేపీ నేతలు చెప్పారు. కేరళలో వచ్చే ఎన్నికల్లో సత్తా చాటాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. లోక్‌సభ ఎన్నికలకు ముందు మరికొంతమంది జాతీయ నేతలు కేరళలో పర్యటించి ప్రజలతో మమేకమవుతారని బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఇటీవల తెలిపింది. మోడీ త్రిసూర్ పర్యటన మైలురాయిగా నిలుస్తుం దని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సురేంద్రన్ అన్నారు. రాష్ట్రంలో అధికార ఎల్‌డీఎఫ్, ప్రతిపక్ష యుడీఎఫ్ త్వరలో రాజకీయ పతనాన్ని చవిచూస్తాయని సురేంద్రన్ విమర్శించారు.

## విండ్‌ఫాల్ టాక్స్ టన్నుధరలు భారీగా పెంపు

### రూ.1300 నుంచి 2300గా నిర్ణయించిన కేంద్రం

**న్యూఢిల్లీ,జనవరి 2:** కేంద్రప్రభుత్వం ముడి చమురుపై విండ్‌ఫాల్ ట్యాక్స్‌ను మరింత పొడిగించింది. ఇప్పటివరకూ టన్నుక 1300గా ఉన్న ఈ పన్నును ఇకపై టన్ను ఒకింటికీ 2300 రూపాయలుగా నిర్ణయించింది. అదే సమయంలో ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ అంటే ఎటిఎఫ్‌ను మాత్రం మినహాయించింది. మొత్తం విండ్‌ఫాల్ ట్యాక్స్‌ను తొలగించింది. అలాగే డీజిల్‌పై లీటరుకు 0.5 చొప్పున ఉండే పన్నును తొలగించింది. అలాగే ఎటిఎఫ్‌పై లీటరుకు రూపాయి చొప్పున ఉండే ట్యాక్స్‌ను కూడా తొలగిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ముడిచమురు ఉత్పత్తిదారులు గత ఏడాదిజులైలో విండ్‌ఫాల్ ట్యాక్స్ విధించాలని నిర్ణయించారు. దీనివల్ల ఈ పన్ను గ్యాసోలిన్, డీజిల్, ఏవియేషన్ ఫ్యూయల్‌లపై విధించేందుకు వీలవుతుంది.ప్రైవేటు రిఫైనర్లు విదేశాల్లో తమ చమురు విక్రయించుకునేందుకు వీలవుతుంది. దేశీయంగా విక్రయాలకంటే విదేశాల్లో అమ్మకాలు జరిపితే భారీ మార్జిన్లు వస్తున్నాయి. అందుకే ఉత్పత్తిదారులు ఈనిర్ణయం తీసుకున్నారు.దేశీయ వినియోగాన్ని ప్రోత్సహించేం దుకు వీలుగా కేంద్రం ఇపుడు విండ్‌ఫాల్ ట్యాక్స్‌ను ముడిచమురుపై పెంచి ఎటిఎఫ్‌పై తొలగించింది. డీజిల్‌పైనా ఈ పన్ను మినహాయింపు నిచ్చింది.



## యుపి సిఎం యోగిపై మహువా ఫైర్

**న్యూఢిల్లీ, జనవరి 2:** తృణమూల్‌కాంగ్రెస్‌పార్టీ నాయకురాలు మహువా మోయిత్రా యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యయనాథ్‌పై విమర్శలు ఎక్కుపెట్టారు. యుపిలోని వారణాసిలో ఉన్న ఐఐటి బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన దోషులపై ఎందుకు బుల్డోజర్ చర్యలు తీసుకోవడంలేదని మహువా సూటిగా ప్రశ్నించారు. 2013 నవంబరు ఒకటవ తేదీ ఐఐటి బిహెచ్‌యులో ముగ్గురు వ్యక్తులు ఓ విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడానడరు. ఈ ఘటనలోని నిందితులు బిజెపి పార్టీ ఐటి సెల్‌కు చెందినవారని ప్రతిపక్షాలు మండిపడ్డాయి. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసాయి. వారిని ఆలస్యంగా అరెస్టుచేయడం వల్ల సాక్ష్యాలను తప్పుదోవ పట్టించే అవకాశం ఉందని దుయ్యబట్టారు.విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితులపై సీఎం యోగి బుల్డోజర్ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? ఈ ఘటన జరిగి రెండునెలలు గడిచిపోయిందని, వారంతా బిజెపి ఐటి సెల్‌కు చెందినవారే అంటూ ఆమె నిందితులు సీఎంయోగితో దిగిన ఫోటోలను ఎక్స్ లోప్రశ్నించారు. అయితే లైంగిక వేధింపులకేసులో అరెస్టు అయిన ముగ్గురు నిందితులను పార్టీనుంచి బిజెపి బహిష్కరించింది.ఇక నిందితులను కునాల్ పాండే,ఆనంద్‌చౌహాన్, సాక్షం పటేల్‌గా పోలీసులు గుర్తించారు. ఆదివారమే పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. కాగా విద్యార్థినిపై లైంగిక వేధింపుల కేసులో అరెస్టు అయిన నిందితులు బిజెపి సభ్యులని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్ అరోపించారు.

## భద్రతాబలగాలపై దాడిలో విదేశీ కిరాయి సైనికుల హస్తం: సిఎం బీరేన్‌సింగ్



**ఇంఫాల్, జనవరి 2:** మణిపూర్‌లోని మోరోలో భద్రతా బలగాలపై జరిగిన దాడిలో మయన్మార్‌కు చెందిన విదేశీ కిరాయి సైనికుల హస్తం ఉందని అనుమానిస్తున్నట్టు సీఎం బీరెన్ సింగ్ తెలిపారు. మణిపుర్‌లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మయన్మార్ సరిహద్దులోని మోరే నగరంలో భద్రతాబలగాలపై మిలిటెంట్లు మెరుపుదాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో నలుగురు పోలీసు కమాండోలు, ఓబీఎస్ఎఫ్ జవాను తీవ్రంగా గాయపడ్డారు. ఇంఫాల్‌లో చికిత్స పొందుతున్న బాధితులను మణిపుర్ ముఖ్యమంత్రి ఎన్.బీరెన్ సింగ్ పరామర్శించారు. అనంతర ఆయన మాట్లాడుతూ ఈ దాడిలో మయన్మార్‌కు చెందిన విదేశీ కిరాయి సైనికులు పాల్గొన్నట్లు తెలుస్తోందన్నారు. వారు ఆధునిక ఆయుధాలను వాడినట్లు తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు కూబింగ్ ముమ్మరం చేశాం. ఈ మేరకు అదనపు బలగాలను తరలించాం.ఈ దాడిలో మయన్మార్‌కు చెందిన విదేశీ కిరాయి సైనికుల ప్రమేయంపై అనుమానాలు ఉన్నాయి. ఇటువంటి ఉగ్ర కార్యకలాపాలను ఎదుర్కొనేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం అని చెప్పారు. మణిపూర్‌లో థౌబాల్ జిల్లాలో పౌరులపై దుండగులు కాల్పులు జరిపిన మరుసటి రోజు భద్రతా దళాలపై మిలిటెంట్లు దాడిచేయడం గమనార్హం. థౌబాల్‌లో నూతన సంవత్సర వేడుకల్లో హింసాత్మక ఘటన చోటు చేసుకుంది. భద్రతా బలగాలను పోలిన దుస్తులు ధరించిన దుండగులు పౌరులపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో వైపు మోరేలో డిసెంబర్ 30నుంచి భద్రతా బలగాల, మిలిటెంట్ల మధ్య కాల్పుల ఘటన చోటు చేసుకుంటున్నాయి.



## చత్తీస్‌గఢ్ నుంచి అయోధ్యకు సుగంధ భరిత బియ్యం, భారీగా కూరగాయలు

**రాయ్‌పూర్, జనవరి 2:** రాజధాని రాయ్‌పూర్‌లోని రామాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో చత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవసాయి పాల్గొని, ఆలయ ప్రాంగణం నుంచి 300 మెట్రిక్ టన్నుల సుగంధభరిత బియ్యంతో అయోధ్యకు బయలు దేరిన 11 ట్రక్కులకు పచ్చజెండా ఊపారు. ఇదిలా ఉండగా సిఎం విష్ణు దేవ్‌సాయి తన సోషల్ మీడియా ఖాతాలో రాముని దర్శనం కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నాం. జనవరి 22న అయోధ్యలో మర్యాద పురుషోత్తముడైన శ్రీరామ చంద్రుని విగ్రహాన్ని ప్రతిష్టించబోతున్నారు. రాష్ట్రంలోని రైతులు వారి పొలాల్లో పండించిన 100 టన్నుల కూరగాయలను అయోధ్యకు పంపాలని నిర్ణయించుకున్నారు. శ్రీరాముడు ప్రతి వ్యక్తి హృదయంలో ఉన్నాడు. ఈ మహత్కార్యంలో భాగస్వాములవుతున్న రాష్ట్రంలోని రైతులు అభినందనీయులు అని పేర్కొన్నారు. కాగా చత్తీస్‌గఢ్ రైస్‌మిల్లర్లు అయోధ్యకు సుగంధభరిత బియ్యం పంపినందుకు సిఎం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## విపక్ష ఎంపిల సస్పెన్షన్‌పై వచ్చేవారం హక్కుల కమిటీ విచారణ

**న్యూఢిల్లీ, జనవరి 2:** లోక్‌సభలో ముగ్గురు ఎంపిల సస్పెన్షన్‌పై చర్చించేందుకు సభాహక్కుల కమిటీ వచ్చేవారం సమావేశం అవుతోంది. పార్లమెంటు శీతాకాలసమావేశాల్లో ముగ్గురు కాంగ్రెస్ ఎంపిలు అనుచితంగా ప్రవర్తించారని వారిని సస్పెండ్‌చేసిన సంగతి తెలిసిందే. బిజెపి సభ్యుడు సునీల్‌కుమార్‌సింగ్ అధ్యక్షతన ఈనెల 12వ తేదీ జరిగే సమావేశంలో కాంగ్రెస్‌సభ్యులు కె.జయకుమార్, అబ్దుల్ ఖాలిక్, విజయకుమార్ విజయ్‌వసంత్‌ల మౌఖిక వాంగ్మూలం తీసుకుంటారని తేలింది. గతనెల 18వ తేదీ సభలో అనుచితంగా వ్యవహరించి నైతిక నియమావళిని ఉల్లంగించారని ముగ్గురినీ సస్పెండ్‌చేసిన సంగతి తెలిసిందే. పార్లమెంటు శీతాకాల సమావేశంల్లో మొత్తం 100 మంది విపక్ష సభ్యులను సస్పెండ్‌చేసిన సంగతి తెలిసిందే. సస్పెండ్ అయిన ముగ్గురుఎంపిలు సింగ్, ఖాలిక్, విజయకుమార్‌ల సస్పెన్షన్ విషయం ప్రిసైడింగ్ అధికారి నిర్ణయం ప్రకారం హక్కుల కమిటీకి నివేదించారు. కమిటీ నివేదిక ఇచ్చేంతవరకూ వారి సస్పెన్షన్ కొనసాగుతుంది. రాజ్యసభలో కూడా 46 మంది విపక్ష ఎంపిలను శీతాకాల సమావేశంలో సస్పెండ్ చేసారు. వారిలో 11మంది సభ్యుల సస్పెన్షన్‌ను రాజ్యసభ హక్కుల కమిటీకి నివేదించారు.

## రైలు ప్రమాదాల నివారణ చర్యలపై వివరాలు ఇవ్వండి: సుప్రీం

**న్యూఢిల్లీ, జనవరి 2:** ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ సిస్టమ్ 'కవచ్'తోపాటు రైల్వే ప్రమాదాల నివారణ తీసుకుంటున్న భద్రతా చర్యల గురించి తెలియజేయాలని భారత సర్వోన్నత న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది. రైల్వేలో ప్రమాదాలు నివారించడానికి 'రైల్వే ప్రమాదాల రక్షణ'చర్యలు అమలు చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కొరుతూ దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వివరాలను కోరింది. ఒడిశాలోని బాలేశ్వర్‌లో గతేడాది జూన్ లో జరిగిన ఘోర రైలు ప్రమాదంలో దాదాపు 290మంది ప్రాణాలు కోల్పోయారు.

ఈ నేపథ్యంలో రైల్వే తీసుకుం టున్న భద్రతా చర్యలు వెల్లడించాలని సుప్రీం కోర్టులో ఓ పిటిషన్ దాఖలు చేశారు. గత మూడు దశాబ్దాల్లో రైళ్ల ఢీకొట్టడంవల్ల జరిగిన అనేక ప్రమాదాలను న్యాయస్థానం దృష్టికి పిటిషన్ దారుడు తీసుకెళ్లారు. భద్రతా చర్యలను బలోపేతం చేయడంలో భారతీయ రైల్వే తాత్సారం చేస్తోందన్నారు. పిటిషన్ వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం ప్రస్తుతం అమలు చేస్తున్న భద్రతా చర్యలపై వివరాలు తెలియజేయాలని కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించింది. ఒకవేళ దేశవ్యా ప్తంగా కవచ్ అందుబాటులో ఉంచాలంటే ఆర్థిక ప్రభావం ఏమేరకు ఉంటుందనే విషయం కసరత్తు చేశారా? అని ప్రశ్నించింది.

భారతీయ రైల్వే ప్రమాదాల నివారణకు రైల్వే ప్రమాదాల రక్షణ'అమలు చేసేలా ప్రభుత్వానికి నిర్దిష్ట ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ విశాల్ తివారీ అనే వ్యక్తి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిని జస్టిస్ సూర్యకాంత్,జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది.

రక్షణ చర్యల గురించి తెలియజేయాలని అటార్నీ జనరల్‌ను ఆదేశించింది. పిటిషన్ విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# రూ.3 వేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

## తొలుత రూ.300 కోట్లతో రోడ్డు పనులు..

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్




చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** వచ్చే ఐదు సంవత్సరాలలో వికారాబాద్ నియోజకవర్గాన్ని రూ.3 వేల కోట్ల అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ భవనములో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గత పది సంవత్సరాలుగా జిల్లా అన్ని రంగాలలో వె ఎకబడిపోయిందని, రాబోవు రోజులలో నియోజకవర్గ ప్రజలందరికీ అన్నలా ఉండి అభివృద్ధి పరుస్తానని తెలిపారు. ప్రాణహిత చేవెళ్ల, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు గత పాలకులు అన్యాయం చేశారని, ఈ ప్రాజెక్టులను పూర్తి చేసి జిల్లా ప్రజలకు సాగు, త్రాగునీరు అందించే దిశగా ముందుకు వెళ్తామన్నారు. ముందుగా పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ రోడ్లను అభివృద్ధి పరుస్తామని అన్నారు. నియోజకవర్గంలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని రోడ్ల నిర్మాణం కోసం రూ.300 కోట్ల నిధులను మంజూరు చేయించి అభివృద్ధి పరుస్తామని తెలిపారు. గత పది సంవత్సరాలుగా ప్రజలకు రేషన్ కార్డులు అందలేదని, దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ముందుగా రేషన్ కార్డులు అందజేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను అమలుపరుస్తామని అన్నారు.

గత ప్రభుత్వం అప్పులు చేసి రాష్ట్ర ప్రజలపై భారం మోపిందని, వీటన్నింటినీ అధిగమించి ప్రతి ఇంటికి ఆరు గ్యారంటీలను అందజేస్తామని హామీ ఇచ్చారు. రెండు లక్షల రూపాయల రుణమాఫీని సైతం అమలు పరస్తామని తెలిపారు. ఆరు గ్యారంటీల అమ లులో అధికారులు అవినీతికి పాల్పడితే తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికలకు ముందు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాధీ ముభారక్ నిధుల చెక్కులు ల్యాప్స్ కాకుండా, లబ్ధిదారులకు లాభం చేకూరాలనే ఉద్దేశంతో చెక్కులను అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. తర్వాత అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, వైస్ చైర్‌పర్సన్ శంషాద్‌బేగం, వికారాబాద్ ఎంపీపీ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

### పార్టీ కార్యక్రమాన్ని తలపించిన చెక్కుల పంపిణీ

మంగళవారం స్థానిక అంబేద్కర్ భవనంలో వికారాబాద్ పట్టణం, వికారాబాద్ మండలం, ధారూరు మండలాలకు సంబంధించిన కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా అసెంబ్లీ స్పీకర్, స్థానిక శాసన సభ్యుడు గడ్డం ప్రసాద్‌కుమార్ హాజరయ్యారు. ఈ అధికారిక కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల కుటుంబ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు సైతం వేదిక పైకి ఎక్కి ముఖ్యతిథులతో పాటు కూర్చోవటం..చెక్కుల పంపిణీలో ఫొటోలకు ఫోజులు ఇవ్వటం చేశారు. ఇది గమనించిన పలువురు అధికారుల తీరుపై పెదవి విరిచారు.

# అదుపుతప్పి కారు బోల్తా.. ఇద్దరు దుర్మరణం

## ముగ్గురికి తీవ్రగాయాలు

## విహారయాత్రకు వెళ్తూ కానరాని లోకాలకు



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

**మహబూబాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో కారు అదుపుతప్పి బోల్తాపడడంతో అక్కడికక్కడే ఇద్దరు మృతిచెందిన సంఘటన సోమవారం రాత్రి మహబూబాబాద్ శివారు ఏటిగడ్డతండా సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా శివనగర్‌కు చెందిన ఐదుగురు స్నేహితులు రవితేజ, వెంగళదాసు సాయిరాం, లక్ష్మణ్, సాయితేజ, సంగినేని సాయిరాంలు వరంగల్ నుండి ఎపిలోని మారేడుమిల్లి ప్రాంతానికి విహారయాత్రకు టిఎస్ 03ఈటి0699 నెంబరు గల కారులో సోమవారం సాయంత్రం బయలుదేరారు. వారు మహబూబాబాద్ జిల్లా ఏటిగడ్డతండా సమీపంలోకి రాగానే కారు అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టడంతో కారు పల్టీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురిలో రవితేజ, వెంగళదాసు సాయిరాంలు అక్కడికక్కడే మృతిచెందారు. మిగిలిన ముగ్గురు తీవ్ర గాయాల పాలైయ్యారు. విషయం తెలుసుకున్న టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని హుటాహుటిన వారిని జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. మృతిచెందిన వారిని ఆసుపత్రి మార్చురీలో ఉంచగా గాయాలపాలైన వారికి చికిత్స అందిస్తున్నారు. కాగా మృతుని బంధువులు జి.పూర్ణచందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సిఐ సతీష్ తెలిపారు.

# పర్యాటక రంగంలో మౌలిక వసతులకు పెద్దపీట

## ప్రైవేట్‌కు దీటుగా హరిత హోటళ్లను తీర్చిదిద్దాలి

## వినూత్న మార్గాల అమలుతో ఆదాయం పెంచాలి

## పర్యాటక అభివృద్ధి సంస్థ సమీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకట్టుకునేలా తెలంగాణ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రైవేట్‌కు దీటుగా హరిత హోటల్స్‌ను తీర్చిదిద్దాలని, వినూత్న మార్గాల అమలు ద్వారా ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలని పేర్కొన్నారు. మంగళవారం బేగంపేటలోని హరిత ప్లాజాలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థపై మంత్రి జూపల్లి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని, నిర్దిష్ట కాల వ్యవధిని నిర్దేశించుకుని దానికి అనుగుణంగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పర్యాటకుల సంఖ్య పెరగాలంటే అందుకు తగ్గ వసతులు ఉండాలని, ప్రపంచ స్థాయి పర్యాటకులను రప్పించే విధంగా సౌకర్యాలను కల్పించాలని స్పష్టం చేశారు. ప్రైవేట్‌కు దీటుగా హరిత హోటల్స్‌ను తీర్చిదిద్దాలని, ఆక్యుపెన్సీ రేషియో ఆధారంగా వినూత్న మార్గాలను అన్వేషించి ఆదాయం పెంచుకునేలా ప్రత్యేక కార్యాచరణను రూపొందించి అమలు చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఆదాయంలో ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వయం సమృద్ధి సాధించి ఇతర శాఖలకు మార్గదర్శకంగా నిలవాలన్నారు. పర్యాటక శాఖను లాభాల బాటపట్టించడానికి సిబ్బంది మరింత నిబద్ధతతో పని చేయాలని సూచించిన మంత్రి జూపల్లి కొత్త సంవత్సరంలో కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని మంచి ఫలితాలు వచ్చేలా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. అంతకు ముందు పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు, సిబ్బంది మంత్రి జూపల్లికి పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్టులు, ఇతర అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీల బలోపేతానికి కృషి చేస్తాం

## రాష్ట్ర గెజిటెడ్ లెక్చరర్ల అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలను బలోపేతం చేయడానికి తమవంతు కృషి చేస్తామని తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది. టీజీఎల్ఏ కార్యవర్గ సర్వసభ్య సమావేశం మంగళవారం హైదరాబాద్‌లోని వీరటీయా టీఎన్‌జీఓ కార్యాలయంలో జరిగింది. సమావేశం అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా సిహెచ్ కనకచంద్రం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శేఖర్, అసోసియేట్ అధ్యక్షులుగా కొండల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నరసింహ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సిద్ధారెడ్డి, ప్రచారకార్యదర్శిగా నాగేందర్, ఆర్థిక కార్యదర్శిగా పవన్, అధికార ప్రతినిధిగా నంట శ్రీనివాస్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు కనకచంద్రం తెలిపారు. సంఘంలోని ప్రతి సభ్యుని సమస్యలను పరిష్కరించేందుకు సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. అదేవిధంగా పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయడం కోసం ప్రతి అధ్యాపకుడు కృషి చేయాలని సూచించారు. అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు మాలతీతోపాటు 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిలర్లు పాల్గొన్నారు.



కొడంగల్‌లో ప్రజావాణి కార్యక్రమంలో మహిళలతో మాట్లాడుతున్న ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీదేవి

# అర్హులు ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలి

## రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ఆర్థిక కార్యదర్శి శ్రీదేవి

**కొడంగల్, జనవరి 2, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ఆర్థిక కార్యదర్శి శ్రీదేవి సూచించారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపల్ పరిధిలోని శాంతినగర్‌లోని 6వ వార్డులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డితో కలిసి ఆర్థిక కార్యదర్శి శ్రీదేవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన పథకాల్లో అత్యవసరమైన వాటిని గుర్తించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు పథకాల పట్ల పూర్తి అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మహాలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకునే వారు 18 సంవత్సరాల నుంచి 57 సంవత్సరాలలోపు కలిగి ఉండాలని, అదేవిధంగా ఎలాంటి పెన్షన్లు పొందకుండా ఉన్నవారు మాత్రమే ఈ పథకానికి అర్హులని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

ఆధార్‌కార్డును పరిగణలోకి తీసుకొని దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. పథకాలకు దరఖాస్తు చేసుకునేవారికి రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. రేషన్ కార్డు అవసరమున్నవారు తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. స్వంత ఇల్లు లేని వారు గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం దగ్గర ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని ఆర్థిక కార్యదర్శి ఏప మందులు అందుబాటులో ఉన్నాయని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు ఆర్థిక కార్యదర్శి శ్రీదేవి కొడంగల్ పట్టణంలోని శ్రీమహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పూజా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శేఖర్, డీఆర్‌డీఓ పీడీ కృష్ణన్, మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి

# దీపాదాస్‌మున్షీకి ఘనస్వాగతం

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** ఏఐసిసి తెలంగాణ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ శంషాబాద్ విమానాశ్రయంలో మంగళవారం టిపిసిసి కాంగ్రెస్ నా యకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. తెలంగాణ ఇంచార్జిగా ప్రక టించిన తరువాత ఆమె తొలిసారి హైదరాబాద్‌కు వచ్చారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, ప్రొటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్, మాజీ ప్రదేశ్‌కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎంపి వత్తులపు హనుమంతరావు, ఏఐసిసి కార్యదర్శి చిన్నారెడ్డి, డిసిసి అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు ఆమెకు స్వాగతం పలికారు. డిసెంబర్ 28న నాగపూర్‌లో జరిగిన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం కు ఆమె హాజరుకాగా అక్కడే పలువురు నాయకులు ఆమెను కలిసి అభినందించారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల పరిశీలకురాలుగా ఆమె సమర్థవంతంగా పనిచేశారు. టికెట్లు ఆశించి భంగపడిన నాయకులను దారిలోకి తెచ్చుకొని కాంగ్రెస్ గెలుపుకు వారి సేవలు సమర్థవంతంగా వినియోగించిన దీపాదాస్‌కు పార్లమెంట్ ఎన్నికల సమయంలో తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి బాధ్యతలు హైకమాండ్ అవకాశం ఇచ్చింది. ఆమె రాకతో కాంగ్రెస్‌లో సందడి నెలకొంది.

# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

## వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

## నారాయణఖేడ్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ

**నారాయణఖేడ్, జనవరి 2, ప్రభాతవార్త:** ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా నారా యణఖేడ్‌లో ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆసుపత్రిలో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ రోగులకు ఎల్లవేళలా డాక్టర్లు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆయా వార్డులు తిరుగుతూ రోగులతో మాట్లాడుతూ సరైన వైద్యం అందుతుందా అని రోగులను అడిగారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను అంచెలంచెలుగా భర్తీ చేస్తామని అన్నారు. ఆసుపత్రిలో రోగులకు అన్ని వసతులు కల్పించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి, మాజీ ఎంపీ సురేష్‌షెట్కార్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌కుమార్, సంగారెడ్డి జిల్లా డీఎంఅండ్‌హెచ్ఓ గాయత్రీదేవి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సుప్రీంకోర్టు సిజెఐ అభిప్రాయంతో విభేదిస్తున్నాం

## సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ



**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** భారత ప్రధాన న్యాయమూర్తి చేసిన ప్రకటనతో తాము విభేదిస్తున్నామని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను నారాయణ మంగళవారం మీడియాకు విడుదల చేశారు. బాబ్రీమసీదు కూల గొట్టిందో ఎవరో ప్రపంచం మొత్తం తెలుసన్నారు. బాబ్రీ మసీదు కూల్చివేతను ప్రజలు సినిమాలాగా చూశారని గుర్తు చేశారు. అటువంటి బాబ్రీ మసీదు కూల్చివేతపై 5 మంది జడ్జిలు కలిసి తీర్పునిచ్చారని.. ఇది న్యాయమైన తీర్పని అంటున్నారని నారాయణ అన్నారు. ఇది ఎలా న్యాయమైన తీర్పు అవుతుందని నారాయణ ప్రశ్నించారు.

బాబ్రీ మసీదు కూల్చివేత సమయంలో బీజేపీ నేతలు ఎల్‌కే అద్వానీ, మురళీ మనోహర్ జోషీ, ఉమాభారతి అక్కడే ఉన్నారని.. వారంతా డ్యాన్స్‌లు చేశారని గుర్తు చేశారు. బాబ్రీ మసీదు కూల్చివేత దోషులెవరూ అందరికీ తెలుసునని.. అయినా దోషులను గుర్తించకుండా తీర్పునివ్వడాని ఆవేదన వ్యక్తం చేశారు. తీర్పునిచ్చిన జడ్జిల్లో ఒకరు రాజ్య సభలో ఉన్నారని.. మరొకరు ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా కొనసాగుతున్నారని ఇది ఒకరకంగా క్విడ్ ప్రో కింద వస్తుందని.. అది న్యాయమైన తీర్పని ఎలా చెబుతారని నారాయణ ప్రశ్నించారు. మసీదు కూల్చివేసి రామాలయం కట్టారని.. మసీదు కూల్చి రామాలయం కట్టారనే గిల్టీ ఫీలింగ్ ఉంటుందని.. అందుకే ఆట్టాహాసంగా ప్రారం భిస్తున్న రామ మందిర ప్రారంభోత్సవానికి ఎల్‌కే అద్వానీని రావద్దని బీజేపీ, ఆర్ఎస్ఎస్ కోరిందన్నారు. న్యాయ వ్యవస్థ.. న్యాయ వ్యవస్థలాగా లేకుండా పోవడం విచారకర మన్నారు. న్యాయ వ్యవస్థ ఉన్నది ఉన్నట్లుగా చెప్పాలని నారాయణ అభిప్రాయపడ్డారు.

# స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లు

## 22 నుంచి 40 శాతానికి పెంచండి

## సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా స్థానిక జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 22శాతం నుంచి 40శాతానికి పెంచాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు.

ఈమేరకు మంగళవారం సిఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బిసిలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని.. కాంగ్రెస్‌పార్టీ మానిఫెస్టోలో బిసిల రాజకీయ, ఆర్థిక, ఉద్యోగ ఉపాధికి సంబంధించిన అంశాలు ఉండటంతో ఎన్నికల్లో అండగా ఉండి గెలిపించడమన్నారు. బిజెపి పార్టీ బిసి ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ వారికి మద్దతు ఇవ్వకుండా కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానం బిసిలు నమ్మారన్నారు. ముఖ్యంగా పంచాయితీరాజ్ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లను 22శాతం నుంచి 42 శాతానికి పెంచుతామన్న వాగ్దానం బిసి సమాజాన్ని బాగా ఆకట్టుకుం దన్నారు.

కావున వచ్చేనెలలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానున్న నేపథ్యంలో అంతకంటే ముందు బిసి రిజర్వేషన్లు పెంచి ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలన్నారు. అలాగే కులాల వారీగా లెక్కలు తీయడానికి ప్రభుత్వపరంగా ప్రక్రియ ప్రారంభించాలని సిఎంను విజ్ఞప్తి చేశారు.

## మహిళలు దూరమవుతున్నారనే దుగ్ధతో

# ఆటోడ్రైవర్లను ఉసిగొల్పుతున్న బిఆర్ఎస్

## బస్సుల్లో ఏర్పాట్లపై మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు ఆరా



**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** మహాలక్ష్మి పథకం కారణంగా మహిళలు బిఆర్ఎస్‌కు దూరమౌతున్నారని భయంతో ఆటో డ్రైవర్లను ఉసిగొల్పు తున్నారని మహిళాకాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు ఆరోపించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో ఆమె మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఎంతో సౌకర్యంగా వుందని సుదూరప్రాంతాలకు ప్రయాణించివారు మంచి ఉపాధి అవకాశాలు పెంచుకుంటున్నారని ఆమె అన్నారు. విద్యార్థులు చిరువ్యాపారులు చేసుకోనే మహిళలు ఆర్థికంగా నిలదొక్కు కునేందుకు ఇది ఉపయోగపడుతోందని చెప్పారు.

బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటైనాయని సునీత ఆరోపించారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి 12వేల ఆర్థిక సహాయం చేస్తామని ఆమె వివరించారు. బిఆర్ఎస్ పాలనలో సామాన్యులను పట్టించుకోలేదని ఆమె విమర్శించారు. ఇపుడు కాంగ్రెస్ ప్రజలకు చేరువలో ఉంటే జీర్ణించుకోవడంలేదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కూడా దేశంలో కాంగ్రెస్ గెలుస్తుందని ప్రజలు పట్టం కడుతారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. మేం వందరోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పాం. అనంతరం సునీతారావు ఆమె కార్యవర్గం బస్సుల్లో ప్రయాణించి మహిళలకు బస్సుల్లో ఏర్పాట్లు చేయాల్సిన సౌకర్యాలను కూడా ఆరా తీశారు. వారి అభిప్రాయాలుకూడా తెలుసుకున్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే దానంపై భూకబ్జా ఆరోపణలు

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** ప్రజాసమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తుంది. ఈనేపథ్యంలో మంగళవారం దరఖాస్తులు ఇచ్చేందుకు జ్యోతిబాపూలే ప్రజాభవన్‌కు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. స్థలాలను అక్రమంగా ప్రయత్నిస్తున్నారంటూ నిరసనకు దిగారు. ప్రజావాణిలో కంప్లైంట్ చేయడానికి వెళితే దానం నాగేందర్ అనుచరులు బెదిరిస్తున్నారంటూ ఆరోపించారు. ఈసందర్భంగా ప్రజాభవన్ ముందు నాగరాజు అనే దానం అనుచరుడు ఆందోళనను చిత్రీకరిస్తుండగా

## న్యాయం కోసం ప్రజాభవన్ ముందు బాధితుల ఆందోళన

## ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదు

ప్రభుత్వానికి సమస్యలు విన్నవించుకునేందుకు నగరవాసులే కాకుండా రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చారు. ఈనేపథ్యంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తమ భూములు కబ్జా చేశారని బేగంపేట్ బస్తీవాసులు మంగళవారం ప్రజాభవన్ వద్ద ఆందోళన చేపట్టారు. తన అనుచరుడు సుదీర్‌గౌడ్ పేరుతో దానం నాగేందర్ తమ భూములను కబ్జా చేస్తున్నారంటూ ఆరోపించారు. రాజీవ్‌నగర్‌లో సిఎంగా ఉన్నప్పుడు ఆయన హయాంలో తమకు కేటాయించిన అతనితో వాగ్వాదానికి దిగారు. దీంతో పోలీసులు వచ్చి వారిని సముదాయించారు. అలాగే దానం నాగేందర్, అతని అనుచరుల నుంచి రక్షణ కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. రౌడీ మూకలు అర్ధరాత్రి పూట వచ్చి బస్తీవా సులను భయాందోళనలకు గురి చేస్తున్నారన్నారు. ఈమేరకు బేగంపేట్ పోలీస్ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. అలాగే ప్రజావాణిలో ఎక్కువగా భూసమస్యల పరిష్కారం, ఫించన్ల కోసం ఎక్కువమంది అర్జీదారులు వస్తున్నారు. ఏళ్లుగా ఎటూ తేలని తమ సమస్యలు ఇప్పుడైనా పరిష్కారమవు తాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఆర్ఏల సర్దుబాటు కోసం తెచ్చిన జీవో 81,85లను సవరణ చేసి 55నుంచి 61 వయస్సుగల వృద్ధ విఆర్ఏ కుటుంబాలకు న్యాయం చేయాలని బాధితులు ప్రజావాణి కార్య క్రమంలో అధికారులకు విన్న వించుకున్నారు. గత ప్రభుత్వం తమను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా తమకు హ్యాండీక్యాప్డ్ సర్టిఫికేట్ కోసం తిరుగుతున్నా మల్కాజ్‌గిరి అధికారులు, ఎమ్మెల్యేతమను పట్టించుకోవడం లేదని ఓవ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోకపోవడంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చినట్లు తెలిపారు. ఎక్కడ తిరిగినా తమ పని కావడం లేదంటూ కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా తమకు సర్టిఫికెట్ ఇచ్చి తనను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### సిఎంకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని విద్యారంగ సమస్యల పరిష్కారం చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి, పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమాలాకర్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని పీఆర్‌టీయూ టీఎస్ నేతలు తెలిపారు. పీఆర్‌టీయూ టీఎస్ రూపొందించిన 2024 క్యాలెండర్‌ను సీఎం మంగళవారం సచివాలయంలో ఆవిష్కరించారు.

# ప్రభుత్వరంగ సంస్థలను కాపాడాలి

### న్యాయవిచారణ పరిధిలోకి సింగరేణిని చేర్చాలి

### సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సిపిఐ ప్రతినిధి బృందం

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను కాపాడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసింది. సింగరేణిని న్యాయ విచారణ పరిధిలోకి తీసుకురావాలని కోరారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె నారాయణ, అజీజ్ పాష, నాయకులు చాడ వెంకట్‌రెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మ తదితరులు సీఎం రేవంత్‌ని మంగళవారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వరంగ సంస్థలను కాపాడటంతోపాటు పటిష్టపరచాలని సీఎంకు సీపీఐ విజ్ఞప్తి చేసింది. ఇటీవల విద్యుత్ రంగంలో అక్రమాలపై న్యాయ విచారణ జరిపేందుకు శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేస్తూ, సింగరేణి కాలరీస్‌లో జరిగిన అక్రమాలు, అవినీతిలను కూడా న్యాయ విచారణ పరిధిలోకి తీసుకురావాలని కూనంనేని కోరారు. అలాగే సమ్మె నోటీసు ఇచ్చిన జెన్‌కో కార్మికులు, ఇతర ఉద్యోగులపై గత ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడిందని, సుమారు 400 మంది ఫోర్‌మెన్ ఆర్టిజన్ వివిధ కారణాలతో పనిచేసిన చోట బైటికి పంపడమో, తొలగించడమో, ఎస్ఈలను డీఈలుగా, డీఈ, ఏడీఈలుగా డిమోట్ చేయడం వంటి చర్యలకు పాల్పడిందని గుర్తు చేశారు. వాటిని కూడ సరిచేయాలని సీఎంను కోరారు. సింగరేణి, ట్రాన్స్‌కో సంస్థలకు సమర్థులైన అధికారులను నియమించాలని కోరారు. ఈ అంశాలను విద్యుత్ శాఖ మంత్రి దృష్టికి కూడీ తీసుకెళ్లాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఎమ్మెల్యేలు, ప్రజాసంఘాలు, పార్టీలకు సమస్యలపై ప్రాతినిధ్యం చేసేందుకు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు అందుబాటులో ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్టు సీపీఐ నేతలు తెలిపారు. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ అవగాహన సత్ఫలితాలను ఇచ్చిందని సీఎంతో సీపీఐ నేతలు పేర్కొన్నారు. త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కూడా ఇండియాలో భాగస్వాములుగా ఉన్న కాంగ్రెస్, సీపీఐలు తెలంగాణలో అవగాహనతో పోటీ చేసేందుకు పరస్పరం సహకరించుకోవాలన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రిని మరోసారి కలిసేందుకు నిర్ణయించుకున్నట్టు సీపీఐ నేతలు మీడియాకు తెలిపారు.



## సిఎం రేవంత్‌రెడ్డికి రాజమౌళి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ డిప్యూటీ కమిషనర్ రాజమౌళి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం తెలంగాణ సచి వాలయంలో సీఎంను కలిసిన ఆయన పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

# సింగరేణి సిఎండిగా బలరామ్‌కు అదనపు బాధ్యతలు

### నిబంధనలకు విరుద్ధంగా తొమ్మిదేళ్లు కొనసాగిన శ్రీధర్

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త :** సింగరేణి కాలరీస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్‌గా ఆ సంస్థలో డైరక్టర్‌గా పనిచేస్తున్న బలరాంనాయక్ అదనపు బాధ్యతలు అప్పగిస్తూ తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు దీనికి సంబంధించి మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. సింగరేణి కాలరీస్ సిఎండిగా ఇప్పటి వరకూ పని చేసిన ఎన్ శ్రీధర్ పదవీ కాలం ముగియడంతో ఆయన్ను సాధారణ పరిపాలన శాఖలో రిపోర్ట్ చేయాలని ఆ ఉత్తర్వుల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేర్కొన్నారు. దీంతో ఖాళీ అయిన సిఎండి స్థానంలో ప్రస్తుతం సింగరేణి కాలరీస్‌లో ఆర్థిక విభాగానికి డైరక్టరుగా వ్యవహరిస్తున్న బలరాంనాయక్‌కు సిఎండి బాధ్యతలను అదనంగా అప్పగించింది. కాగా శ్రీధర్ సింగరేణి సిఎండిగా 2015 జనవరి 1వ తేదీ నుండి ఇప్పటి వరకూ సుదీర్ఘకాలం పాటు కొనసాగారు. కేసీఆర్ ప్రభుత్వ హయంలో శ్రీధర్ పదవీ కాలం ముగిసినా



పలుమార్లు పొడిగిస్తూ వచ్చింది. ఐదేళ్లకు మించి సింగరేణి సిఎండి పదవిలో కొనసాగరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ ఆయన పదవి పొడింపు వైపే అప్పటి ప్రభుత్వం ఆసక్తి చూపింది. దీంతో ఆయన సిఎండి పదవిలో 9 సంవత్సరాల పాటు కొనసాగారు. పదవీ కాలం పొడిగింపు విషయంలో కేంద్రం ఎన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసినా సింఎడి నియామకం పొడిగింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెనుకడుగు వేయ లేదు. 2021 జనవరిలో సిఎండిగా పదవీ కాలం పొడింపునకు సంబంధించి కేంద్రం తీవ్రంగా వ్యతిరేకించింది. అయినా సిఎండి పదవి పొడిగించేందుకు పూర్తి అధికారం ఉండటంతో నశ్రీధర్‌ను కొనసాగిస్తూ వచ్చింది. వాస్తవంగా శ్రీధర్ పదవీ కాలం 2016 డిసెంబరు 31వ తేదీతో ముగిసింది. కానీ అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఒకసారి రెండేళ్లు, మరో రెండు పర్యాయాలు ఏడాది చొప్పున పొడిగిస్తూ వచ్చింది. చివరకు రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడం, ఇదే సమయంలో శ్రీధర్ పదవీ కాలం ముగియడంతో ఆయన్ను తప్పిస్తూ నిర్ణయం తీసుకుంది.



## దీపాదాస్‌మున్షీతో మంత్రి ఉత్తమ్ భేటీ

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** ఏఐసిసి తెలంగాణ ఇంచార్జీ దీపాదాస్ మున్షీ రాష్ట్ర ఇరిగేషన్ పౌరసరఫరాలశాఖ మంత్రి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. తెలంగాణ ఇంచార్జీగా ఆమె తొలిసారి హైదరాబాద్ పర్యటనకు వచ్చారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆమెకు పుష్పగుచ్ఛము ఇచ్చి నూతన సంవత్సర శుభకాకాంక్షలు తెలిపారు. సుమారు 40 నిమిషాలు ఆమెతో ఉత్తమ్ సమావేశమైనారు.

## సైబరాబాద్‌లో భారీగా ఇన్‌స్పెక్టర్ల బదలీలు

### ఒకేసారి 19మంది ట్రాన్స్‌ఫర్ : కమిషనర్ అవినాష్ మహంతి

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జనవరి 2, ప్రభాతవార్త:** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీ ఎత్తున ఇనిస్పెక్టర్లను బదిలీ చేస్తూ కమీషనర్ అవినాష్ మహంతి మంగళవారం ఉత్వర్వులు జారీ చేశారు. ఒకేరోజు 19మంది ఇనిస్పెక్టర్లను బదిలీ చేయడం విశేషం. ఇందులో ముగ్గురు స్టేషన్ హౌజ్ ఆఫీసర్(ఎస్‌హెచ్‌ఓ)లను హైదరాబాద్ జోన్‌కు బదిలీపై పంపించారు. సైబరాబాద్ పరిధిలోని ఆల్వాల్ ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న ఆనంద్ కిషోర్, మాదాపూర్ ఎస్‌హెచ్‌ఓ ఎన్.తిరుపతి, నార్సింగి ఎస్‌హెచ్‌ఓ వి.శివకుమార్‌లను హైదరాబాద్ కమీషనరేట్‌లో రిపోర్టు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. వీరితో పాటు ఎస్ఓటీ బాలానగర్ జోన్ ఇన్స్‌పెక్టర్ రాహుల్ దేవ్‌ను ఆల్వాల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా, సిసిఎస్ రాజేంద్రనగర్ జోన్ ఇన్స్‌పెక్టర్ కె.బాలరాజును ఆర్‌జిఐ ఎయిర్‌పోర్టు ఎస్‌హెచ్‌ఓగా, కెపిహెచ్‌బి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న నర్సింహారావును కొత్తురు ఎస్‌హెచ్‌ఓగా, సైబర్ క్రైమ్స్ మియాపూర్ డివిజన్‌లో ఉన్న పవన్‌కుమార్ రెడ్డిని మోయినాబాద్ ఎస్‌హెచ్‌ఓగా, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ ఉపేందర్‌రావును బాచుపల్లి ఎస్‌హెచ్‌ఓగా బదిలీ చేశారు. వీరితో పాటు మాదాపూర్ డిఐ వెంకటయ్యను కెపిహెచ్‌బి ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్‌గా, సైబరాబాద్ ట్రాఫిక్ అడ్మిన్‌లో పనిచేస్తున్న నాగిరెడ్డిని బాలానగర్ డిఐగా, మాదాపూర్ ఎస్ఓటీ ఇన్స్‌పెక్టర్ శివప్రసాద్‌ను సైబరాబాద్ సిపిఓకు, టిఎస్‌పిఎ కోర్టు మానిటరింగ్ విధులు నిర్వహిస్తున్న శ్యామ్ సుందర్‌రెడ్డిని బాలానగర్ ఎస్ఓటీ ఇన్స్‌పెక్టర్‌గా, బాలానగర్ డిఐ నవీన్‌కుమార్‌ను స్పెషల్ బ్రాంచ్‌కు, సైబరాబాద్ సిపిఓలో ఉన్న విజయ్‌వర్ధన్‌ను మాదాపూర్ ఎస్ఓటీ ఇన్స్‌పెక్టర్‌గా బదిలీ చేశారు. సైబర్ క్రైమ్స్ కూకట్‌పల్లి డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న వెంకట్‌రెడ్డిని మేడ్చల్ డిఐగా, బాచుపల్లి ఎస్‌హెచ్‌ఓ సుమన్ కుమార్‌ను సిసిఎస్ రాజేంద్రనగర్‌కు, మేడ్చల్ డిఐ ప్రసాద్‌ను సైబరాబాద్ సిటిసికి, బాలానగర్ ఎస్ఓటీలో విధులు నిర్వహిస్తున్న విజయ్‌కుమార్‌ను సైబర్ క్రైమ్స్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్‌గా, కొత్తూరు ఎస్‌హెచ్‌ఓ శంకర్‌రెడ్డిని సినాట్‌కు బదిలీ చేస్తూ సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదలీ అయిన ఇన్స్‌పెక్టర్లు వెంటనే కొత్త ప్రదేశాల్లో రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## నేటి నుంచి యధావిధిగా పెట్రోల్ సరఫరా

### ఆందోళన వద్దు: పెట్రోల్ పంపుల అసోసియేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 2:** జనవరి 3 నుంచి పెట్రోల్ సరఫరా యథావిధిగా కొనసాగుతుందని,వినియోగదారులు ఎలాంటి ఆందోళన చెందొద్దని తెలంగాణ పెట్రోల్ పంపుల అసోసియేషన్ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి తెలిపారు. ట్రక్ డ్రైవర్లు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా సమ్మె చేయడం వల్ల ఇబ్బంది ఏర్పడిందన్నారు. డ్రైవర్స్‌తో మాట్లాడి వారి అనుమానాలను నివృత్తి చేశామని చెప్పారు. ఎక్కడా పెట్రోల్,డీజిల్ కొరత లేదన్నారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలను నమ్మొద్దన్నారు.

## రాష్ట్రంలో కొనసాగుతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు

### 14 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ.. అత్యల్పంగా రంగారెడ్డి జిల్లాలో 10.7 డిగ్రీలు

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త** తెలంగాణ లో కనిష్ట ఉష్ణోగ్రతలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలోనే అత్యల్పంగా రంగారెడ్డి జిల్లాలో 10.7 డిగ్రీలు నమోదయ్యాయి. ఈ నెల 3వ తేదీన 14 జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యే అవకాశం ఉండటంతో తెలంగాణ ప్లానింగ్ విభాగం వాటికి ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఎల్లో అలెర్ట్ జారీ చేసిన జిల్లాల్లో రంగారెడ్డి, సంగారెడ్డి, ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్, వికారాబాద్, ఆదిలాబాద్, మమబూబ్‌నగర్, సిరిసిల్లా, నిర్మల్, నారాయణ్‌పేట్, నల్లగొండ, జగిత్యాల, వనపర్తి, గద్వాల్ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇదే సమయంలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉదయం పొగ మంచు కురిసే అవకాశ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి డాక్టర్ నాగరత్న వెల్లడించారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, మన్మకొండ, జనగామ, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అక్కడక్కడా ఉదయం వేళల్లో దట్టంగా మంచు కురిసే అవకాశం ఉందని వివరించారు.

## 'గృహాలక్ష్మీ'ని రద్దు చేసిన సర్కారు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 2:** తెలంగాణలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహాలక్ష్మీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. ఈ పథకం స్థానంలో అభయహస్తం పేరుతో రూ.5 లక్షల ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు ప్రభఉత్వం వెల్లడించింది. కొత్త పథకం నేపథ్యంలో గృహాలక్ష్మీని రద్దు చేస్తున్నట్లు మంగళవారం రాత్రి జీవో జారీ చేసింది. లబ్దిదారులకు కలెక్టర్లు ఇచ్చిన మంజూరు పత్రాలను సైతం రద్దు చేశారు. ఇంటి స్థలం ఉన్న పేదలకు,గృహనిర్మాణం కోసం రూ.3లక్షల ఆర్థిక సాయం చేసేందుకు గత ప్రభుత్వం గృహాలక్ష్మీ పేరుతో పథకాన్ని ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.

## అధికారుల సర్వీస్ ఆధారంగానే ఉత్తర్వులు జారీ: హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 2:** తెలుగు రాష్ట్రాలకు చెందిన 13 మంది ఐఏఎస్,ఐపిఎస్ అధికారుల కేటాయింపు కేసు విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే చాలామంది ఆఫీసర్లు తెలంగాణలో పదేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్నారు. కొంతమందికి 2,3 ఏళ్ల సర్వీస్ మాత్రమే ఉంది. కేడర్ కేటాయింపు విషయాన్ని కేంద్రం ముందు ఉంచుతాం. అధికారుల సర్వీసును దృష్టిలో పెట్టుకుని ఉత్తర్వులు జారీ చేస్తామని కోర్టు పేర్కొంది. తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది.

# నాగార్జునసాగర్ నిర్వహణపై తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రతిష్టంభన

### ఆంధ్ర వైపు ప్రొటోకాల్స్‌ను చేపట్టడంలో అనిశ్చితి

### తెలంగాణ వైపు కొనసాగుతున్న ప్రొటోకాల్ మేనేజ్‌మెంట్ పనులు

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ పోలీసులు గత సంవత్సరం నవంబర్ 30న దూసుకొనివచ్చి సగం ప్రాజెక్టును దురాక్రమణ చేయడంతో నెలకొన్న అనిశ్చితి ఆప్రాజెక్టు నిర్వహణ విషయంలో కూడా ఆంధ్రప్రదేశ్ -తెలంగాణ మధ్య ప్రతిష్టంభన నెలకొన్నది. కేంద్రబలగాల పహారాలో వున్న ఎన్ఎస్‌పి నిర్వహణ బాధ్యత ఎవరిదనే అంశంపై నెలరోజులుగా సరైన స్పష్టత కనపడటంలేదు. ప్రాజెక్టుకు సంబంధించిన గేట్లు, రోప్‌లకుగ్రీజ్‌లు పూయడం, జనరేటర్లు, గేట్లు తెరిచేందుకు ఉపయోగించే ట్రక్ నిర్వహణ వంటి ప్రొటోకాల్స్ ను ప్రాజెక్టు ఇంజనీర్లు, ఎప్పటి కప్పుడు చేపడుతుంటారు. వానాకాలం నీటి నిల్వకు అనుగుణంగా ప్రాజెక్టు సామర్థ్యంను సిద్ధం చేసుకునేందుకు డిసెంబర్ నుంచి మే వరకు మాత్రమే సమయం ఉంటుంది. తెలంగాణవైపు మాత్రమే ప్రోటోకాల్ మేనేజ్‌మెంట్ పనులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం 13వ క్రెస్ట్ నుంచి ఏపిపరిధిలో వుంది. మిగితా భాగం తెలంగాణ పరిధిలో ఉన్నది.

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం ఎన్ఎస్‌పి నిర్వహణ తెలంగాణ మాత్రమే చూడాల్సి వుంది. తెలంగాణ ఆధీనంలో వున్న ప్రాజెక్టును ఆంధ్రప్రదేశ్ బలవంతంగా ఆక్రమించడంతో ఆరోజు ప్రాజెక్టుపై తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.కేంద్రబలగాలు రంగప్రవేశంతో అక్కడ నివురుగప్పిన నిప్పులా ప్రస్తుతం స్థబ్దంగా వుంది. కేంద్ర హోంశాఖ, జలవనరుల శాఖ రెండు రాష్ట్రాలతో చర్చలు జరిపింది.

కృష్ణా బోర్డు అధికారులు ఇద్దరు క్షేత్రస్థాయిలో పరిశీలన కూడా చేశారు. ఎన్ఎస్‌పి ప్రాజెక్టు నిర్వహణ తెలంగాణకు అప్పగించాలని తెలంగాణ నీటి పారుదలశాఖ కూడా పలుమార్లు లేఖలు రాసి విన్నవించుకుంది.

2023 నవంబర్ 28కి ముందు వున్న పరిస్థితి కొనసాగించాలని ఇటీవల మళ్లీ కూడా తాజాగా నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు లేఖను రాసినారు కానీ ఎన్ఎస్‌పిపై ప్రతిష్ఠంభన కొనసాగుతూనే ఉంది. ఏపి ఆధీనంలో 13వ గేటు వరకు ఉండటంతో ప్రోటోకల్ పనులు అసంపూర్తిగా జరుగుతున్నా యని డ్యామ్ మొత్తం నిర్వహణ కోసం అప్పగించాలని తెలంగాణ ప్రభుత్వ ఇరిగేషన్ డిపార్టుమెంట్ ఇటీవల కేంద్రజశక్తివనరుల శాఖకు కుడా రాసినట్లు విశ్వసనీయ సమాచారం.

అదే లేఖలో రోజువారి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లోతో పాటు విద్యుదుత్పత్తి కి సంబంధించి వివరాలు మోదు చేయలేకపోతున్నామని తెలంగాణ ప్రభుత్వం లేఖలో వివరించింది. నాగార్జునసాగర్‌కు రెండువైపులా వుండే కాలువల లీకేజి నీటి విడుదల విషయాలు రికార్డు చేయలేక పోతున్నామని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది.

ఆంధ్రప్రదేశ్‌వైపు నీటి వాడకం వంటి సమాచారం అందడంలేదు... కేంద్రప్రభుత్వం ఇప్పటికైన సందిగ్ధపరిస్థితి తొలగించేందుకు చర్యలు చేపడితే ఋతుపవనాలు వచ్చేనాటికి ప్రాజెక్టును సామర్థ్యం మెరుగు పరిచే రక్షణ చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని నీటి నిఋలు అభిప్రాయం పడుతున్నారు.

## తెలంగాణ సచివాలయ సంఘం అధ్యక్షుడు నరేందర్‌రావు బదలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 2:** తెలంగాణ సచివాలయ సంఘం అధ్యక్షుడు నరేందర్‌రావు బదిలీ అయ్యారు. ప్రభుత్వం ఆయనకు హాకా భవన్‌లోని ఫుడ్ కమిషన్ సభ్య కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చింది. ఎం.నరేందర్‌రావు రెవెన్యూ శాఖలో అదనపు కార్యదర్శిగా పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికవుతూ వస్తున్నారు. ఏఎస్ఓగా సచివాలయ సర్వీసులో చేరిన నరేందర్‌రావు సెక్షన్ ఆఫీసర్‌గా, అసిస్టెంట్ సెక్రటరీగా, డిప్యూటీ సెక్రటరీగా, జాయింట్ సెక్రటరీగా, అడిషనల్ సెక్రటరీగా పదోన్నతులు పొందుతూ వచ్చారు.

## నాలుగు రోజుల్లో 61,16,167 దరఖాస్తుల స్వీకరణ

### మంగళవారం ఒక్కరోజులో 20,39,927 దరఖాస్తుల స్వీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 2:** రెండు రోజుల తర్వాత మళ్లీ మొదలైన ప్రజాపాలన కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తోంది. 4వ రోజు అభయహస్తం కార్యక్రమం కింద 20,39,927 దరఖాస్తులను స్వీకరించినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. ప్రజాపాలన నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలు,మున్సిపల్ వార్డుల్లో నిర్వహించిన గ్రామ సభలలో ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్లు వివరించారు. అన్ని సభల్లో దరకాస్తుల కొరత ఏర్పడుకుండా ముందస్తుగానే అదనపు దరఖాస్తులను అందుబాటులో ఉంచామని తెలిపారు. నాలుగోవ రోజైన మంగళవారం మొత్తం 20లక్షల 39వేల 927 దరఖాస్తులు స్వీకరించగా, వీటిలో అభయహస్తం గ్యారెంటీలకు సంబంధించి 17,39,146 దరఖాస్తులు రాగా, ఇతర అంశాలకు సంబంధించి 3,00,817 వచ్చాయని అన్నారు. ఇప్పటి వరకు నాలుగు రోజులకు కలిపి 61,16,167 దరఖాస్తులు అందాయని వివరించారు. మంగళవారం 1866 మున్సిపల్ వార్డులలో, 3779 గ్రామ పంచాయతీలలో ప్రజాపాలన కార్యక్రమాలను నిర్వహించామని అన్నారు. కాగా, ఆదివారం, న్యూఇయర్ సందర్భంగా రెండు రోజులపాటు ప్రజాపాలన కార్యక్రమానికి బ్రేక్ పడింది. తిరిగి మంగళవారం నుంచి యధావిధిగా ప్రజాపాలన-అభయహస్తం దరఖాస్తులను అధికారులు స్వీకరించారు.

### డిజిటలైజ్ చేసేందుకు కసరత్తు

ప్రజాపాలన దరఖాస్తుల సమాచారాన్ని బిగ్ డేటా బేస్ కింద డిజిటలైజ్ చేసేందుకు కసరత్తు మొదలైంది. ఈనెల 6వ తేదీ వరకు అప్లికేషన్స్ తీసుకుని ఆ తర్వాత వాటిన్నింటినీ కంప్యూటరైజ్ చేయనున్నారు. ఇందుకోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను ప్రభుత్వం సిద్ధం చేయిస్తున్నట్లు తెలిసింది.

# ఓటాన్ అకౌంట్‌తో కొత్త బడ్జెట్!

### 2024-25 బడ్జెట్లో కేంద్ర నిధులే కీలకం


### లోక్‌సభ ఎన్నికలతో అవకాశం లేని పూర్తి కేటాయింపులు

**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వార్షిక అంచనా బడ్జెట్‌కు బదులు 2024-25 ఆర్థిక సంవత్సరానికి తొలుత ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ తీసుకువస్తే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేంద్రం నుండి వచ్చే నిధులపై స్పష్టత వచ్చే అకాశాలు లేకపోవడంతో రాష్ట్ర సర్కార్ ఆదిశగా ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు దాదాపు 70 వేల కోట్ల రూపాయల మేర నిధులు అవసరం అవుతాయనేది రేవంత్‌రెడ్డి సర్కార్ అంచనా. అయితే ఇందుకు అవసరమైన నిధుల సమీకరణ అత్యవసరం కానున్నందున కేంద్రం నుండి వచ్చే గ్రాంట్లు, పన్నుల్లో వాటా, సబ్సిడీలు, కేంద్ర పథకాలకుగాను చేసే కేటాయింపులు తదితర వాటిపైనే రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువగా ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. దీంతో కేంద్ర బడ్జెట్‌పైనే రాష్ట్ర సర్కార్ ఆశలు పెట్టుకుంది. సాధారణంగా ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెట్టే వార్షిక అంచనా బడ్జెట్‌లో కేంద్రం రాష్ట్రానికి కేటాయించే నిధులను పేర్కొంటుంది. దాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర వార్షిక అంచనా బడ్జెట్‌ను రూపొందింప చేసి దాన్ని మార్చి నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదింప చేయడం సహజంగా జరుగుతుంది. అయితే త్వరలో 17వ లోక్ సభ ఎన్నికలకు సంబంధించి మరో నెలా రెండు నెలల్లో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో 2024-25 కేంద్ర వార్షిక అంచనా బడ్జెట్ పూర్తి స్థాయిలో కాకుండా ఓట్ ఆన్ అకౌంట్‌ను తీసుకురానుంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాతే కేంద్రంలో అధికారంలోకి వచ్చిన పార్టీ పూర్తి స్థాయి అంచనా బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పించనుంది. దీంతో కేంద్ర బడ్జెట్ పూర్తి స్థాయి కాకుండా ఓట్ ఆన్ అకౌంట్ కావడం వల్ల రాష్ట్రానికి ఏమేరకు నిధులు వస్తాయనేది తేలని పరిస్థితి తప్పనిసరి కానుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సారి ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పెడదామా లేక పూర్తి స్థాయి బడ్జెట్‌కు వెళదామా అని కాంగ్రెస్ ప్రభుత్వం లెక్కలు వేస్తోంది. మరోపక్క ఈ నెల తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికలపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ అదే ఉత్సాహంతో లోక్‌సభ ఎన్నికల్లోనూ రాష్ట్రంలో 12 స్థానాల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో ఉంది. దీంతో 2024-25 అంచనా వార్షిక అంచనా బడ్జెట్‌పై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి సారించే అవకాశాలు తక్కువగా ఉన్నాయని అధికారవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వీటన్నింటి దృష్ట్యా పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తదుపరే జూలై, సెప్టెంబరు నెలల్లో పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టే యోచనలో సీఎం ఉన్నట్లు సమాచారం. అయితే ఇదే విషయంపై సీఎం ఆర్థిక శాఖ అధికారులకు స్పష్టత ఇవ్వకపోవడంతో రాష్ట్ర వార్షిక బడ్జెట్‌కు సిద్ధమవుతూనే అదే సమయంలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పైన కూడా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యలకు అనుగుణంగా మాత్రమే ప్రతిపాదనలను రూపొందించి ఈ నెల 11వ తేదీ నాటి కల్లా ఆన్ లైన్లో సమర్పించాలని స్పష్టం చేసింది. ఇందుకుగాను జనవరి 2వ తేదీ నుండి ప్రత్యేక వెబ్ సైట్ అందుబాటులో ఉంచింది.

# కాళేశ్వరం అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### అక్రమార్కులను కఠినంగా శిక్షించి, సొమ్ము జప్తు చేయాలి


### రౌండ్‌టేబుల్ సమావేశంలో వివిధ పక్షాల నేతల డిమాండ్



**హైదరాబాద్, జనవరి 2, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని ఇందుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని, అవినీతి సొమ్మును కక్కించి ప్రజా ఖజానాకు జమ కట్టాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జాగో తెలంగాణ -జలసాధన సమితి ఆధన్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. దీనికి నైనాల గోవర్ధన్ అధ్యక్షత వహించగా టిజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం, జాగోతెలంగాణ చైర్మన్ జస్టిస్ చంద్రకుమార్, కన్వీనర్ అకునూరి మురళిలతోపాటు పలువురు రిటైర్డ్ ఇంజనీర్లు, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వంలో భజనపరులైన ఇరిగేషన్ ఉన్నతాధికారులను తొలగించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా నిజాయితీపరులైన సిట్టింగ్ జడ్జిచే నిష్పాక్షికమైన న్యాయ విచారణ 2నెలల్లో పూర్తి చేసి దోషులను కఠినంగా శిక్షించడంతోపాటు ఆస్తులను జప్తుచేయాలన్నారు. అలాగే అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల్లో ఏది కుంగినా నిర్మాణ సంస్థదే బాధ్యత అని ప్రజాఖజానా నుంచి ఒక్కపైసా కూడా ఖర్చుపెట్టొద్దన్నారు. అలాగే ప్రభుత్వానికి ఎల్అండ్‌టి సంస్థ రాసిన లేఖను తక్షణమే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులపై అవినీతికి పాల్పడ్డ ఇంజనీర్లను, లీడర్లను జైల్లో వేస్తేనే భవిష్యత్‌లో ఇలాంటి ఘనటనలు జరగకుండా ఉంటాయని ప్రభుత్వం దీనిని పొలిటికల్ ఇష్యూగా చూడకుండా ప్రజల ఆస్తిగా భావించి విచారణ చేయాలన్నారు. అలాగే తుమ్మిడి హెట్టి ప్రాణహిత ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి వెంటనే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఉద్యమకారులు పాశం యాదగిరి, ప్రొఫెసర్ పద్మజాషా, తెలంగాణ విల్, సిపిఐ నేత వేములపల్లి వెంకట రామయ్య, ఇంజనీర్ విటల్‌రావు, వెంకటరమణ, లక్ష్మీనారాయణ సోగర బేగం, ప్రొఫెసర్ జానీయా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిఎంను కలిసిన నిర్మాత బెల్లంకొండ సురేష్

ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిని సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.. సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన సందరర్భంగా ఆయనకు పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిఎం రేవంత్‌రరెడ్డితో కాసేపు



ముచ్చటించారు.. సినీ పరిశ్రమలో అందరితో కలుపుగోలుగా ఉండే మీరు ఈరోజున సిఎం అయ్యారని, పరిశ్రమ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిం చాలని కోరగా, అందుకు సిఎం సాను కూలంగా స్పందించినట్టు నిర్మాత బెల్లంకొండ సురేష్ తెలిపారు.

# నా అంచనా ప్రకారం యానిమల్...2023 బెస్ట్ మూవీ



ప్రముఖ హీరో రణబీర్‌కపూర్,, రష్మిక మందన్న జంటగా నటించినచిత్రం యానిమల్.. సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వం వహించారు. ఫ్యామిలీ యాక్షన్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కింది.. అనిల్‌కపూర్, బాబీడియోల్, పృధ్వీరాజ్ తదితరులు నటించిన సంగతి తెలిసిందే.. విడుదలైన అనంతరం పెద్ద విజయం అందుకుంది. కాగా బాలీవుడ్ దర్శక, నిర్మాత కరణ్ జోహార్ తాజా ఇంటర్వ్యూలో ఈచిత్రం ప్రస్తావన వచ్చింది... నా అభిప్రాయం ప్రకారం 2023లో రిలీజ్ అయిన సినిమాల్లో యానిమల్ ది బెస్ట్ మూవీ అని చెప్పుకొచ్చారు. నిజానికి నాకు కబీర్‌సింగ్‌కు కూడ ఎంతో బాగా నచ్చిందన్నారు. ఎవరేమనుకున్నాన.. తన ప్రాబ్లమ్ ఏమీ లేదని, తనకు ఇష్టం కాబట్టే కచ్చితంగా ఇలా తేల్చిచెప్పానన్నారు. కథ, కథనం వంటి కీలక అంశాల్లో గత సినిమాల్లోని మూస పద్ధతిని బద్దలు కొట్టటం వంటివి యానిమల్‌లో ఇష్టపడ్డానని తెలిపారు. ఈ చిత్రం టీంను ఆయన అభినందనలతో ముంచెత్తారు.

# 'ల్యాండ్ మాఫియా' ట్రైలర్ రిలీజ్

ప్రణయనాథ చిత్రాలయ బ్యానర్ మీద ప్రణయనాథ, మధుబాల హీరోహీరోయిన్లుగా వస్తున్న చిత్రం ల్యాండ్ మాఫియా... ఈచిత్రానికి బాబు విఎస్ దర్శకత్వం వహిస్తునానరు. శ్రీలక్ష్మి పిక్చర్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని విడుదల చేయబోతున్నారు.. తాజాగా ఈచిత్రంలోని ట్రైలర్‌ను విడుదల చేశారు. అనంతరం నిర్మాత మీడియాతో మాట్లాడారు.. చిన్న చిత్రంగా మొదలైన ఈ ప్రాజెక్టు పెద్ద సినిమాగా మారిందని తెలిపారు. మొదటి నుంచి మాకు శ్రావ్య ఫిల్మ్స్ అండగా నిల



బడిందన్నారు.. అన్నివిధాలుగా మాకు సహకరించారని తెలిపారు. ఓ మంచి చిత్రాన్ని తీశామని, త్వరలో మాచిత్రం విడుదల కానుందని తెలిపారు. మధుబాల మాట్లాడుతూ, ఇంత మంచి పాత్రను ఇచ్చిన మేకర్స్‌కు థాంక్స్ అన్నారు. సందేశాత్మక చిత్రంతోపాటు అన్ని రకాల కమర్షియల్ అంశాలుంటాయని తెలిపారు. ప్రేక్షకులు ఆదరిస్తారని కోరుకుంటున్నానని తెలిపారు. దర్శకఉడు బాబు మాట్లాడుతూ మా నిర్మాత ప్రణయనాథ ఎంతో సహకరించారని పేర్కొన్నారు. సునీల్ కుమార్‌రెడ్డిగారి సహకారం మరువలేనిదన్నారు. అందరూ చాలా కష్టపడ్డారన్నారు. కార్యక్రమంలో ఎడిటర్ కృష్ణ మండల, డిఒపి వెంకట్, సునీల్‌కుమార్‌రెడ్డి, డిస్ట్రిబ్యూటర్ బాపిరాజు మాట్లాడారు. ఈచిత్రాన్ని ఫిబ్రవరి 14న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని మేకర్స్ తెలిపారు.

# అంబాజీపేట మ్యారేజి బ్యాండు... రెడీ

సుహాస్ హీరోగా నటిస్తున్నసినిమా అంబాజీపేట మ్యారేజి బ్యాండు... ఈచిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి... ఈచిత్రానికి దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమా ఫిబ్రవరి 2న థియేటర్ల ద్వారా విడుదలకానుంది... కాగా మంగళవారం హీరో తేజ సజ్జ ట్విట్టర్ (ఎక్స్) ద్వారా ఈచిత్రం నుంచి మా ఊరు.. లిరికల్



సాంగ్‌ను విడుదల చేశారు. పాట తనకు ఎంతో నచ్చిందన్న తేజ సజ్జ మూవీ టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ తెలిపారు. ఈ సాంగ్‌కు రెహ్మాన్ లిరిక్స్ అందించారు. శేఖర్‌చంద్ర సంగీతం అందించారు.. కాలభైరవ ఆలపించారు. కామెడీ డ్రామా కథతో తెరకెక్కిన అంబాజీ పేట మ్యారేజి బ్యాండు.. సినిమా ఫిబ్రవరి 2న విడుదలకు రెడీ అవుతోంది.




# సోషల్ మీడియాలో కుంపటి

ప్రియాంక జవాల్కర్.. భారతీయ నటి, మోడల్...2017లో 'కలవరమాయే' చిత్రంలో ఇండస్ట్రీ లోకి ఎంట్రీ ఇచ్చింది.. ఆపై టాక్సీవాలా, తిమ్మరుసు, గమనం వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. తనఅందంతో ఎంతో మంది అభిమానుల అభిమానాన్ని చూరగొంది.. అంతేకాదు తెలుగులో ఉత్తమ సహాయ నటిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డును కూడ సొంతం చేసుకుంది. అమ్మడు సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గానే ఉంటుంది.. ఆమె తాజా ఫొటోషూట్ నుంచి అందమైన ఫొటోలను పంచుకుంది.. ఎర్రటి కస్టమ్ మేడ్ మినీ డ్రెస్, బ్లౌజ్‌లో ఫ్యాన్స్‌ను కట్టిపడేస్తూ తన మనోజ్ఞతను చాటుకుంది.. అమె అందంతో ఫ్యాన్స్‌లో చెరగని ముద్ర వేసింది.. సోషల్‌మీడియాను ఈ ఫొటోలు హీట్ పెంచుతున్నాయి.

# వైవిధ్య కార్యక్రమాల సారథి సుధాకర్

## డాక్టర్ వకుళభరణం ప్రశంస

అత్యున్నత ప్రమాణాలతో వైవిధ్యమైన కార్యక్రమాలను నిర్వహించే సంస్థ ఆకృతి అంటూ ప్రశంసించారు తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళభరణం కృష్ణమోహన్‌రావు... తాజాగా సాంస్కృతిక సంస్థ సుపథం ఆధ్వర్యంలో హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్ న్యూస్ సెంటర్‌లో ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఆకృతి అధ్యక్షుడు సుధాకర్‌కు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ వకుళభరణం మాట్లాడారు.. విభిన్న రంగాల దిగ్గజ ప్రముఖులను సత్కరించిన ఆకృతి సుధాకర్‌ను ఇవాళ సత్కరించటం కూడ వైవిధ్యంగా ఉందన్నారు.. మూస కార్యక్రమాలు కాకుండా ఆకృతి కార్యక్రమం కొత్తదనంతోపాటు హుందాతనం ఉంటుందన్నారు. సామాన్యుల



ఎంపిక కానీ, అవార్డు గ్రహీతల ఎంపిక కానీ ఎంతో నిబద్ధతతో సహజసిద్ధంగా విలువల ఆధారంగా ఆకృతి సుధాకర్ చేస్తారని అన్నారు. సమాజంలో ఎక్కడ నుంచి ఉంటుందో అక్కడ గుర్తింపు వస్తుందనే సిద్ధాంతాన్ని నమ్మి ఆకృతి సుధాకర్ కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. గౌరవ అతిథి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కల్వ సుజాత గుప్త మాట్లాడుతూ, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కళలకు, కళారూపాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు.. మన సంస్కృతి సంప్రదాయాలకు కళలే ప్రతీక అన్నారు. కార్యక్రమంలో ఫిక్కీ సిఎండి అచ్యుత జగదీష్, జూబ్లీహిల్స్ వాసవీ క్లబ్ స్థాపక అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వరరావు, మోహన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. కళాభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బూట్‌కట్ బాలరాజు రిలీజ్ డేట్

'బిగ్‌బాస్' ఫేం సోనాల్ టైటిల్ రోల్‌లో శ్రీ కోనేటి దర్శకత్వంలో గ్లోబల్ ఫిలిమ్స్, కథ వేరుంటాది బ్యానర్లపై ఎండీ పాషా నిర్మిస్తున్న చిత్రం బూట్‌కట్ బాలరాజు.. మేఘలేఖ, సునీల్,సిరి హన్మంత్, ఇంద్రజ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం



ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. సెన్సేషనల్ కంపోజర్ బీమ్స్ సిసిరోలియో అందించిన ఆల్బమ్ చార్ట్‌బస్టర్‌గా హిట్ అయ్యింది.. టీజర్‌కు ట్రెమండస్ స్పందనతో సినిమాపై క్యూరియాసిటీ పెంచింది.. తాజాగా మేకర్స్ సినిమా విడుదల తేదీని అనౌన్స్‌చేశారు. ఈచిత్రం ఫిబ్రవరి 2న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడదుల కానుంది... ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈచిత్రానికి పనిచేస్తున్నారు.

# బాక్సాఫీసు వద్ద 'డెవిల్' దూకుడు..



డిఫరెంట్ మూవీస్‌ను చేస్తూ హీరోగా తనదైన ఇమేజ్ సంపాదించుకున్న హీరో నందమూరి కళ్యాణ్‌రామ్.. తాజా చిత్రం డెవిల్..అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక, నిర్మాతగా ఈచిత్రాన్ని రూపొందించారు.. డిసెంబర్ 29న ప్రపంచ వ్యాప్తంగా సినిమా భారీఎత్తున విడుదలైంది.. అద్భుతంగా కలెక్షన్లు రాబడుతూ దూసుకెళ్తోంది.. పీరియాడిక్ మూవీగా రూపొందిన ఈచిత్రం ఆడియెన్స్‌కు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ నిస్తుంది.. అటు అభిమానులు, ప్రేక్షకులతో పాటు విమర్శకుల ప్రశంసలను కూడ సినిమా అందుకుంది.. సీక్రెట్ ఏజెంట్‌గా నందమూరి కళ్యాణ్రామ్ తనదైన శైలిలో చక్కటి నటనతో అందరి ప్రశంసలు అందుకున్నారు.. డెవిల్ చిత్రం విడుదలైన తొలి ఆట నుంచి అమేజింగ్ స్పందనను రాబట్టు కుంటోంది. తొలిరోజున ఈచిత్రం రూ.5.92 కోట్లను రాబట్టు కుంది.. కొత్త ఏడాది ప్రారంభం కావటంతో సినిమా బాక్సాఫీసు దగ్గర సూపర్బ్ కలెక్షన్స్ రాబట్టుకుంది.. తొలిరోజుకంటే ప్రతిరోజు ఎక్కువగా వసూళ్లు వస్తుండగా విశేషం.అన్నివర్గాల ప్రేక్షకులను డెవిల్ మూవీ ఆకట్టుకుంటోంది, దీంతో ఈ యాక్షన్ మూవీకి రిపీటెడ్‌గా ప్రేక్షకులు వస్తున్నారు. దీంతో విడుదలైన నాలుగు రోజులకే రూ.22.59 కోట్ల కలెక్షన్స్ రాబట్టింది.. సంక్రాంతి రానుండటంతో పాటు చక్కటి వారాంతం కలిసి రావటంతో సినిమా బాక్సాఫీసు వద్ద మంచి స్పందన అందుకుంటోంది..

# అనుకున్న డేట్‌కే...!

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో, స్టార్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ పుష్ప2 ది రూల్.... ఈచిత్రం రిలీజ్ డేట్‌పై సోషల్ మీడియాలో గాసిప్స్ వస్తున్న నేపథ్యంలో.. ఈచిత్రం రిలీజ్ డేట్‌పై మరోసారి క్లారిటీ వచ్చింది.. అనుకున్న తేదీకి ఈఏడాది ఆగస్టు 15న సినిమా రిలీజ్ కానున్నట్టు తెలిసింది. అయితే పూపర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అదేరోజున రోహిత్‌శెట్టి భారీ మల్టీస్టారర్ 'సింగం ఎగైన్' కూడ విడుదల కానుంది.. అయితే పుష్ప2 ది రూల్ సోలోగా విడుదల అవుతుందా? సింగం ఎగైన్ నిర్మాతలు విడుదల తేదీని మారుస్తారా? లేదా రెండూ క్లాష్‌కు రెడీ అవుతాయనే అనేది తెలియాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయాల్సిందేమరి.



# వరుణ్‌సందేశ్ కొత్త చిత్రం ప్రారంభం

మహర్షి కూండ్ల సమర్పణలో వరుణ్‌సందేశ్ హీరోగా ఎం3 మీడియా, మహా మూవీస్ బ్యానర్ సంయుక్తంగా నిర్మిస్తున్న నూతనచిత్రం మంగళవారం హైదరబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది.. ఈసినిమా ద్వారా శ్రీ అద్వాన్స్ హర్ష దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. పూజా కార్యక్రమం అనంతరం ముహూర్తపు షాట్‌కు హీరో వరుణ్‌తేజ్ క్లాప్ ఇవ్వగా, సినిమాటోగ్రాఫర్ అజయ్ కుమార్ మొదటి షాట్‌ను చిత్రీకరించారు.. అనంతరం మీడియాతో మాట్లాడారు. వరుణ్ సందేశ్ మాట్లాడుతూ సరికొత్త కథాంశంతోతీస్తున్న చిత్రమన్నారు.. కథ, కథనాలు కొత్తగా ఉంటాయన్నారు.



ఇప్పటి వరకు నేను నటించిన సినిమాకులకు పూర్తిభిన్నంగా ఉంటుందన్నారు.. దర్శకుడు మాటాడుతూ, ఇదొక విభిన్నమైన కథాంశంతో వస్తున్న థ్రిల్లర్ మూవీ అనానరు. హీరో లుక్, అతని క్యారెక్టరైజేషన్ ప్రధానంగా ఆకట్టుకుంటాయన్నారు. చిత్ర నిర్మాత మహేంద్రనాద్ మాట్లాడుతూ, డిఫరెంట్ మేకింగ్ అండ్ టేకింగ్‌తో ఈసినిమాను నిర్మించబోతున్నామని తెలిపారు. లొకేషన్స్‌కూడా కొత్తగా ఉంటాయన్నారు.. కథ, కథనంతోపాటు విజువల్స్‌కూడ ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతి నిచ్చేలా నిర్మించబోతున్నామని తెలిపారు.



లేటెస్ట్ ఫొటో షూట్: హంసా నందిని

# గుండుతోనే అందాల కిరీటాలు..



రోజూ దువ్వుకునే క్రమంలో కాస్త ఎక్కువగా జుట్టు రాలితేనే తట్టుకోలేం. అలాంటిది ప్యాచుల్లాగా ఊడిపోతే? ఆ ప్రదేశంలో జుట్టు తిరిగి పెరగకపోతే ? కొన్నాళ్లకు బట్టతల వచ్చేస్తే? ఈ ఊహే కష్టంగా ఉంది కదూ! కానీ గత పదేళ్లుగా అలోపేషియాతో బాధపడుతూ గుండుతోనే సహవాసం చేస్తోంది. పుణేకు చెందిన కేతకి జాని. తన పరిస్థితి చూసి నలుగురూ నాలుగు విధాలుగా అనుకున్నా, ఇది క్యాన్సరేమోనని తనను భయపెట్టినా వెరవలేదామె. తనలాంటి వారిలో స్ఫూర్తి నింపడమే లక్ష్యంగా పెట్టుకున్న ఆమె.. గుండుతోనే మోడల్‌గా రాణిస్తోంది. జాతీయంగా, అంతర్జాతీయంగా పలు అందాల పోటీల్లో పాల్గొంటూ కిరీటాలూ సొంతం చేసుకుందామె. ఇలా దేశంలోనే తొలి అలోపేషియన్ మోడల్‌గా కీర్తి గడించిన కేతకి స్ఫూర్తి తెలుసుకుందాం..

**ఆ రోజు తెలిసింది...** నల్లగా నిగనిగలాడే ఒత్తైన కురులు కావాలని చాలామంది అమ్మాయిలు ఆరాటపడుతుంటారు. చిన్నతనం నుంచీ కేతకీ జుట్టుకూడా ఇలాగే ఉండేది. ఇంతటి ఒత్తైన కురులా? అంటూ తనకు దిష్టి పెట్టిన వారూ లేకపోలేదు. అయితే 2010 తర్వాత ఈ పరిస్థితి తారుమారైంది. ఓ రోజు నేను ఆఫీస్‌లో ఉన్నా.. ఏదో పని గురించి ఆలోచిస్తూ.. తల వెనుక భాగంలో తాకాను. అక్కడ జుట్టు ప్యాచుల్లా ఊడిపోయి. చర్మపు స్పర్శ నాకు తగిలింది. వెంటనే నా కొలీగ్‌ని చూడమని కోరగా.. అక్కడ జుట్టు పూర్తి ఊడిపోయినట్లు చెప్పింది. అలా ప్యాచుల్లా జుట్టు రాలడం ప్రారంభమై కొన్ని నెలల్లోనే తలపై ఒక్క వెంట్రుక కూడా మిగలకుండా ఊడిపోయింది. అంటూ తనకెదురైన పరిస్థితి గురించి పంచుకుంది కేతకి.

**క్యాన్సరేమో? అన్నారు ....** ఇలా తన ఒత్తైన జుట్టు క్రమంగా రాలుతుంటే ఎంతో మానసిక వేదనకు గురైంది కేతకి. అసలు తన సమస్యకు కారణమేంటో తెలుసుకునే క్రమంలోనే వైద్యుల్ని సంప్రదించగా.. ఈ సమస్యను అలోపేషియాగా ఆరు నిర్ధరించారు. అయినా తనకు ఎదురైన ఈ సమస్యను జీర్ణించుకోలేకపోయిందామె. దీన్నుంచి బయటపడి కొత్త జుట్టు పెరిగేలా చేసుకోవడానికి కేతకి చేయని ప్రయత్నమంటూ లేదు. ఈ క్రమంలోనే అలోపతి, హోమియోపతి, ఆయుర్వేదిక్, యునానీ వంటి చికిత్సలన్నీ ప్రయత్నించింది. అయినా ఫలితం లేకపోగా, పలు దుష్ప్రభావాలు సైతం ఎదుర్కొన్నానంటోందామె. .నాకు అలోపేషియా ఉందని తెలియగానే ఎంతో మానసిక వేదనకు లోనయ్యా. ఒక్కసారిగా నా ప్రపంచమే తలకిందు లైనట్లుగా అనిపించింది. దీన్నుంచి బయటపడేందుకు నేను తీసుకున్న చికిత్సలేవీ ఫలితం చూపలేకపోగా.. సమాజం నుంచి విమర్శలు నన్ను మరింత ఇబ్బంది పెట్టాయి. అంతెందుకు.. నా పరిస్థితి చూసి మా ఇంట్లో వాళ్లే నన్ను దురదృష్టంగా భావించారు. ఇక నా స్నేహితుల్లో కొందరు నా వెనకే గుసగుసలాడుకునే వారు. నవ్వుకునేవారు. ఇది క్యాన్సరేమో? అని సందేహించిన వారూ లేకపోలేదు. ఓ ఫార్మసిస్ట్ అయితే ఏకంగా నాకు జీవితాంతం 20 శాతం డిస్కౌంట్‌తో మందులు ఇస్తామని కూడా చెప్పారు. కొంతమందైతే నాకు విగ్గు పెట్టుకోమని కూడా సలహా ఇచ్చారు. ఇలా ఈ మాటలన్నీ నా గుండెల్లో సూదుల్లా గుచ్చుకునేవి. ఇవన్నీ భరించలేక ఒకానొక సమయంలో ఆత్మహత్య ప్రయత్నం కూడా చేశా. కానీ ఆఖరి క్షణంలో నా ఇద్దరు పిల్లలు, నా రెండు పెట్స్ గుర్తొచ్చి.. ఆగిపోయా.. అంటోంది కేతకి.

**నేనెందుకు చావాలి? అనిపించింది !** ఆఖరి క్షణంలో ఆత్మహత్య ప్రయత్నం మిరమించుకొని .. తనే లోకంగా ఉన్న తన ఇద్దరు పిల్లలు, పెట్స్ కోసం బతకాలని నిర్ణయించుకున్న ఆమె. అదే క్షణంలో పాజిటివిటీ దిశగా అడుగులేసింది. అలోపేషియా ఉన్నంత మాత్రాన నేనెందుకు చావాలి? ఏ తప్పు చేయనప్పుడు.. నా సమస్యను నేనెందుకు దాచుకోవాలి? అనిపించింది. నా జీవితాన్ని అంతమొందించుకోవడం కంటే. నా లాంటి నలుగురిలో స్ఫూర్తి నింపగలిగితే.. అంతకంటే ఆత్మసంతృప్తి ఏముంటుంది. అనే దిశ ఆలోచనలు చేశా. ఈ క్రమంలోనే స్కార్ఫ్, విగ్గు లేకుండా గుండుతోనే బయటికి వెళ్లడం ప్రారంభించా. అందరూ నన్ను అదోలా చూస్తున్నా పట్టించుకోకుండా నా పని నేను చేసుకుపోయా, ఈ పాజిటివిటీనే నన్ను మెడలింగ్ వైపు అడుగులేయించింది. ఇప్పటికే జాతీయంగా, అంతర్జాతీయంగా పలు అందాల పోటీల్లోనూ పాల్గొన్నా. అంటోన్న కేతకి 'మిసెస్ ఇండియా వరల్డ్‌వైడ్' పోటీలో 'మిసెస్ ఇన్‌స్పిరేషన్'గా 'మిసెస్ పుణే' పోటీలో మిసెస్ పాపులర్‌గా 'మిసెస్ ఇండియా' అందాల పోటీల్లో 'మిసెస్ పీపుల్స్ ఛాయిస్'.. తదితర టైటిల్స్ గెలుచుకుంది.



**మాటలతో హింసిచద్దు ! ...** ఇలా తన విజయాలతో తనలాంటి సమస్య ఉన్న వారిలో స్ఫూర్తినింపుతోన్న కేతకి.. ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా అలోపేషియా సమస్యపై అందరిలో అవగాహన పెంచుతోంది. ఈ సమస్యపై సమాజంలో నెలకొన్న మూసధోరణుల్ని బద్దలుకొట్టే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలో తన అనుభవాల్ని పోస్టుల రూపంలో పంచుకుంటూ, పలు వేదకలపై పంచుకుంటూ ఎంతో మందికి ధైర్యంగా బయటకొచ్చే భరోసాను అందిస్తోంది. మరికొంతమందికి కౌన్సెలింగ్ సెషన్స్ కూడా ఏర్పాటు చేస్తోంది.
నేను అందాల పోటీల్లో పాల్గొనేది కిరీటాలు గెలవడానికి కాదు. నాలాంటి మహిళల్లో స్ఫూర్తి నింపడానికి ఓ పోటీ వేదికపై ప్రముఖ నటీ జీనత్ అమన్ నాతో అన్న మాటలు నాకెప్పటికీ గుర్తే. కిరీటం ఎవరిదైనా సరే.. నువ్వే ఈ పోటీ విజేత. ఎందుకంటే సమాజంలో మార్పు కోసం నువ్వు చేస్తోన్న కృషే నిన్ను ఎప్పటికీ విజేతగా నిలబెడుతుంది అని. అందరికీ నేను చెప్పేది ఒక్కటే. అలోపేషియా అంటువ్యాధి కాదు. జన్యు పరంగా వచ్చేది అంతకంటే కాదు. అందమనేది జరుట్టులో ఉండదు. ఆత్మవిశ్వాసమే అసలైన అందమని నేను నమ్ముతా. అందుకే అలోపేషియా పేషెంట్స్‌కి మీరేం సహాయం చేయకపోయినా పర్లేదు. వాళ్లను మాటలతో హింసించకపోతే చాలు! ఇక విదేశాల్లో అలోపేషియా సపోర్టిగ్ గ్రూప్ ఉన్నాయి భవిష్యత్తులో మన దేశంలోనూ అలాంటి గ్రూప్స్ అందుబాటులోకి తీసుకురావాల నుకుంటున్నా. తద్వారా ఈ సమస్య ఉన్న వారికీ సమాజం అండగా ఉందన్న భరోసా వస్తుంది. అప్పుడే వాళ్లు ధైర్యంగా బయటికి రాగలుగుతారు. అంటోంది కేతకి. ❑

# 18వ పాశురం



ఉన్దు మదకళిత్తన్ ఓడాద తోళ్ వలియన్
నన్దగోపాలన్ మరుమగళే! నప్పిన్నాయ్!
కన్దమ్ కమళుమ్ కుళలీ! కడైతిఅవాయ్,
వన్దు ఎంగుమ్ కోళి యళైత్తనకాణ్, మాదవి
ప్పన్దల్ మేల్ పల్‌కాల్ కుయిలినంగళ్ కూవినకాణ్,
పన్దార్‌విరలి! ఉన్‌మైత్తునన్ పేర్‌పాడ!
శెన్దామరైక్కైయాల్ శీరార్ వళైయొలిప్ప
వన్దుతిఅవాయ్ మకిళ్ న్దేలో రెమ్బావాయ్!

పద్దెనిమిదవ పాట

## తిరుప్పావై

గురువింద పొదకింద కోయిలలు కూసె
కొక్కోరోక్కో అనుచు తొలుకోళ్లు కూసె
గజబలము, భుజబలము ఉన్న
ఓనందు కోడలా! నప్పిన్న తల్లి!
ఘల్లు ఘల్లున పాద ఘజ్జెలదర
అల్లనల్లన కంఠహారాలు కదల
చేమంతిపూబంతి చేతపట్టి
అడుగుఅడుగున సింగారమొలుకుచుండ
చిరునవ్వు మొగముపై వెలుగుచుండ
చెంగల్వ పూవంటి చేతులతో వచ్చి
దయచూపి మాపైన ద్వారాలు తెరువు
చేరి మీరిద్దరు చెండులాడేవేళ
రసరమ్య భావాల బాసలాడే వేళ
చేరి నీ పక్షాన గెలిపింతుమమ్మ
సేవచేసి మీకు తరియింతుమమ్మ.

**భావం:** ఏనుగులతో పోరాడే శక్తిగలిగిన, చాలా ఏనుగులు కలవాడైన, యుద్ధములో శత్రువులను చూచి వెనుకంజవేయని, భుజబలము గలిగిన నందగోపాలుడి కోడలైన, నీలాదేవిని తలుపు తెరువమంటున్నారు. కోడికూతలు వినవస్తున్నాయి. మాధవీలత ప్రాకిన పందిరిమీద, గుంపులు గుంపులుగ చేరి కోకిలలు కూస్తున్నాయి. సుగంధము వెదజల్లుతున్న కేశపాశములుగల, బంతిని చేతపట్టుకొన్న, ఎఱ్ఱతామరను పోలిన బంగారు గాజుల శబ్దముతో ఓ నీలా! సంతోషముతో నడిచివచ్చి తలుపు తీయవమ్మా! మేము నీ బావను కీర్తించుటకు వచ్చినాము"అని వెలుపలి గోపికలు నీలాదేవిని కోరుతున్నారు. **ఫలం:** లక్ష్మీ కటాక్షం. ❑

# పిల్లలకు మనమే నేర్పుదాం ?

పిల్లలు ఏదైనా తప్పు చేసినప్పుడు.. చాలాసార్లు స్కూల్లో ఇదే నేర్పుతున్నారా అనేస్తుంటాం. పాఠ్య పుస్తకాలు నేర్పలేని బోలెడు విషయాలు ఉంటాయి. తల్లి దండ్రులుగా వాటిని మనమే వాళ్లకి నేర్పాలి.

❖ డబ్బులు పొదుపు చేయాలి. లేనివారికి సాయం చేయాలి వంటివి స్కూల్లో మాటల ద్వారా నేర్చుకుంటారు. నిజ జీవితంలో మనమే అలవాటు చేయాలి. అవసరమైన సాధన వారితో చేయించాలి.



ఉదాహరణకు మార్కెట్ నుంచి చిన్న చిన్న వస్తువులు తెమ్మని చెప్పండి. అలాగే డబ్బులు దాయడం, పేదవారికి వారి చేతే సాయమందివ్వడం లాంటివి చేయండి. ఏదీ సులువుగా రాదన్న విషయం అర్థమవుతుంది. తోటివారికి తోడ్పడాలనే గుణమూ అలవాడుతుంది.

❖ పిల్లలన్నాక గొడవలుండవా? అలాగని వారి మధ్య దూరిపోవద్దు. వీలైనంత వరకూ వారి మధ్య వివాదాలను వాళ్లే పరిష్కరించుకోనివ్వండి. వీలైతే.. ఇద్దరూ కూర్చొని మాట్లాడుకుంటే సమస్యలు ఎలా తొలగిపోతాయో వివరిస్తే చాలు. పొరపాటు అని తెలిసినా కూడా కొందరు పిల్లలు సారీ చెప్పడం నామోషీగా భావిస్తుంటారు. స్నేహంలో భేషజాలకు తావుండదని వివరించగలిగే సరి. ఈ విధమైన తర్ఫీదు చిన్నతనంలోనే వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందడానికి సాయపడతాయి.

❖ చిన్నప్పుడు వాళ్లేం చేసినా ముద్దుగానే ఉంటుంది. బెదిరించినా, కొట్టినా, తెలిసీ తెలియక తప్పుగా మాట్లాడినా మురిసిపోతుంటాం. పెద్దల ప్రోత్సాహం ఉందనిపిస్తే పిల్లలు దాన్నే కొనసాగిస్తారు. నలుగురిలోనో, స్కూల్లోనో అలా ప్రవర్తించినప్పుడు పరువు పోయినట్లుగా భావిస్తాం. దండిస్తాం. అసలు తాము చేసిన తప్పేంటో తెలియక సతమతమవుతుంటాయి ఆ చిన్న మనసులు. తొలిసారే వారిని సరిచేస్తే తర్వాత ఈ సమస్య ఉండవు. ఎదుటివారితో మర్యాదగా ప్రవర్తించడం, నవ్వుతూ పలకరించడం ముందు పరిచయం చేస్తే వాళ్లే కొనసాగిస్తారు.

4. సందేహాలడిగి చంపేస్తున్నారనో.. ఇల్లంతా చిందర మందర చేయకుండా ఉంటారనో.. మరాం చేస్తున్నారనో చేతిలో ఫోన్ పెట్టి ఊరుకోవద్దు. మానవ సంబంధాల విలువ తెలియదు. పైగా మెదడుపై దుష్ప్రభావం కాబట్టి, ఓపికగా చెప్పండి. లేదా పుస్తకాలు అలవాటు చేయండి. ఇంకా ఆరు బయట ఆడుకునేలా చూడండి. దీనివల్ల వారు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతారు. ❑

# పాదాలు పదిలంగా..



శీతాకాలంలో పాదాలు పొడి బారడం, పగలడం వంటి సమస్యలు మహిళల్ని ఎక్కువగా ఇబ్బంది పెడుతుంటాయి. చలి గాలులకు చర్మం నల్లగానూ మారుతుంది. దీనికి పరిష్కారంగా ఈ ఇంటి చిట్కాలు ఉపయోగపడతాయి.

**పాదాల పగుళ్లు తగ్గాలంటే..** చర్మం సహజ నూనెల్ని కోల్పోకూడదు. తగిన తేమ అందాలి. ఇందుకోసం రోజూ రాత్రి పూట వేడి చేసిన కొబ్బరి, ఆముదం, బాదం, ఆలివ్‌నూనెలతో మర్దన చేస్తే సరి.

❖ ఇక, ఈ కాలంలో మృతకణాల సమస్య కాస్త ఎక్కువగానే ఉంటుంది. ఇలాంటప్పుడు చెంచా చొప్పున తేనె, పంచదార, ఓట్స్, పాలు కలిపిన మిశ్రమాన్ని పాదాలకు రాసి రుద్దండి. ఇలా కనీసం ఇరవై నిమిషాలైనా చేయాలి. డెడ్‌స్కిన్ త్వరగా వదిలిపోతుంది. ఆయా పదార్థాల్లోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు చర్మానికి పోషణ అందించి కోమలంగా మారుస్తాయి.

❖ నిమ్మలోని సిట్రిక్ యాసిడ్ చర్మాన్ని కాంతిమంతంగా కనిపించేలా చేస్తుంది. ఇందుకోసం నిమ్మచెక్కపై కాస్త పంచదార అద్ది సమస్య ఉన్నచోట రుద్దితే సరి. ఇందులోని సహజ బ్లీచింగ్ లక్షణాలు ట్యాన్‌ని వదిలిస్తాయి.

❖ రెండు చెంచాల పెరుగులో చెంచా కలబంద గుజ్జు కలిపి పాదాలకు రాయండి. పెరుగులో ఉండే లాక్టిక్ ఆమ్లం, అలొవెరాలోని యాంటీ ఆక్సిడెంట్లూ పొడిబారిన చర్మానికి ఉపశమనం కలిగిస్తాయి. తేమనందించి పగుళ్లను తగ్గిస్తాయి.

❖ కీరదోస తురుముతో పాదాలను స్క్రబ్ చేస్తే.. పగుళ్ల నుంచి కాస్త ఉపశమనం దొరుకుతుంది. దీనికి ఉండే సహజ బ్లీచింగ్ లక్షణాలు సమస్యను త్వరగా తగ్గిస్తాయి. ❑

# తులసితో ఉపశమనం !

మచ్చలేని సౌందర్యాన్ని సొంతం చేసుకోవడానికి మార్కెట్లో లభించే వివిధ సౌందర్య ఉత్పత్తులే కాదు.. సహజసిద్ధమైన పదార్థాలు కూడా ఉపయోగపడతాయి. మన ఇంట్లో ఉండే తులసి ఆకులు కూడా ఇదే కోవకు వస్తా యంటున్నారు నిపుణులు.



**మొటిమలకు..** • తాజా తులసి ఆకులను తినడం వల్ల మొటిమలు క్రమంగా తగ్గుముఖం పడతాయి. తాజా ఆకులను మెత్తగా చేసుకొని మొటిమలపై రాసినా ఫలితం ఉంటుంది.


• తులసి ఆకులను నీటిలో ఉడికించి చల్లార్చి ఆ ద్రావణాన్ని టోనర్‌గా కూడా వాడుకోవచ్చు. దీనివల్ల మొటిమలు తగ్గడమే కాదు. ముఖచర్మం కాంతివంతంగా కూడా తయారవుతుంది.

• తులసి పొడిన రోజ్‌వాటర్‌తో కలిపి ముఖానికి పట్టిస్తే చర్మ రంధ్రాలు తెరుచుకొని మొటిమలు, ఇతర చర్మ సంబంధ సమస్యలు తగ్గుతాయి.

• అదేవిధంగా తులసి ఆకుల రసానికి పుదీనా ఆకుల రసం కలిపి ముఖానికి పట్టిస్తే మొటిమల నుంచి ఉపశమనం కలుగుతుంది.

**నల్లమచ్చల నివారణకు..** ముఖంపై నల్లని మచ్చలను నివారించడంలో తులసి బాగా పని చేస్తుంది. తులసి ఆకుల రసానికి అంతే మోతాదులో నిమ్మరసం కలిపి ముఖానికి పట్టించాలి. అరగంట తర్వాత చల్లని నీటితో కడగాలి. ఇలా క్రమం తప్పకుండా రోజుకు ఒకసారి చేయడం వల్ల ముఖంపై ఉన్న నల్లమచ్చలు తగ్గడంతో పాటు చర్మం కాంతివంతంగా మారుతుంది. ❑

# నిద్రపై జాగ్రత్తలు అవసరం



సంపూర్ణ ఆరోగ్యానికి నిద్ర చాలా కీలకం. నిద్రలో శరీరం తిరిగి శక్తిని కూడగట్టుకుంటుంది. దీంతో కొత్త ఉత్సాహం వస్తుంది. నిద్ర సరిగా పట్టకపోతే అలసట, నిస్సత్తువే కాదు. ఏకాగ్రత కూడా లోపిస్తుంది. ఫలితంగా పనిమీద శ్రద్ధ తగ్గిపోతుంది. కానీ ప్రస్తుతం చాలామందికి నిద్ర బంగారమైపోతోంది. పడక మీదికి చేరుకుని గంటలు గడిచినా నిద్రపట్టక సతమతమయ్యేవారు ఎందరో. పనిఒత్తిడి, కుటుంబ బాధ్యతలు, సంబంధ బాంధవ్యాలు, జబ్బులు ఇలా చాలా అంశాలు నిద్రను దెబ్బతీయొచ్చు. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే నిద్ర సరిగా పట్టేలా చూసుకోవచ్చు.

**వేళకు పడక:** రోజూ ఒకే సమయానికి పడుకోవడం, నిద్రపోవటం అలవాటు చేసుకోవాలి. సెలవు రోజుల్లోనూ దీన్ని మానరాదు. దీంతో శరీరంలోని నిద్ర, మెలకువ చక్రం సర్దుకుని రాత్రిపూట నిద్ర బాగా పట్టేలా చేస్తుంది. పడకమీదికి చేరుకున్నాక 15నిమిషాలైనా నిద్రపట్టకపోతే వెంటనే లేచి, పుస్తకం చదవటం వంటివి చేయాలి. అలసట అనిపించినపుడు పడక మీదికి చేరుకోవాలి.

**తిండిపై కన్ను :** కడుపునిండుగా తిన్న వెంటనే గానీ ఆకలిగా ఉన్నప్పుడు గానీ మంచం ఎక్కొద్దు. ఇవి నిద్రను దెబ్బతీస్తాయి. ఇక ద్రవాలను ఎక్కువగా తీసుకుంటే మధ్యలో లేవాల్సి రావొచ్చు. అలాగే నిద్రపోవటానికి ముందు సిగరెట్లు, కాఫీల జోలికి అసలే వెళ్లరాదు. వీటిల్లోని నికోటిన్, కెఫీన్ చాలాసేపు మెలకువ ఉండేలా చేస్తాయి. మద్యం తాగితే మొదట్లో నిద్రమత్తు ముందుకొస్తుంది. గానీ మధ్యలో చాలాసార్లు మెలకువ వచ్చేలా చేస్తుంది.

**సన్నద్ధ అలవాట్లు :** రోజూ పడక మీదికి చేరటానికి ముందు ఒకే రకమైన పనులు అంటే స్నానం చేయటం, పుస్తకం చదవటం, సంగీతం వినటం వంటివి చేస్తే శరీరం నిద్రకు సన్నద్ధమయ్యేలా తయారవుతుంది. కానీ టీవీ, కంప్యూటర్ల వంటి వాటికి దూరంగా ఉండటం మేలు. పడకగది చల్లగా, ప్రశాంతంగా ఉండేలా చూసుకోవాలి. ఎక్కువ వెలుగునిచ్చే లైట్లు ఆర్పేయాలి. ❑

# సులువుగా ముగ్గేద్దాం !



తెలుగు లోగిళ్లలో ముగ్గుల సందడి ఉంది. ఉదయం హడావుడిలో వీటికి ఎక్కువ సమయం కేటాయించలేకపోతున్నామని చాలాసార్లు అనిపిస్తుంది. ఇక అపార్ట్‌మెంట్లలో అయితే స్థలం కొరత. ఈ సమస్యలను తీర్చడానికి వచ్చినవే ఈ పరికరాలు. వేగంగానే కాదు తేలికగా రంగవల్లికలను దిద్దుకోవడంలోనూ సాయపడతాయి.

**రంగోలి ఫిల్లర్స్ :** ముగ్గు వేయడం తేలికే ! రంగులు నింపడానికే చాలా కష్టపడాలి. మీదీ అదే సమస్యా? ఈ ఫిల్లర్స్‌ని తెచ్చేసుకోండి. వీటిలో నచ్చిన రంగును నింపి ముగ్గులో చల్లితే సరి. సమానంగా అందంగా పరుచుకుంటుంది. పని సులువు సమయమూ ఆదా.

**రంగోలి రోలర్ ..** చిన్నప్పుడు ముగ్గుగొట్టం అని విన్నారా? ఇదీ అలాంటిదే. ఒకప్పుడు ఇత్తడి, అల్యూమినియం రకాల్లో దొరికేవవి కదా! ఇప్పుడు ప్లాస్టిక్‌లో.. భిన్న రకాల డిజైన్లలో వచ్చాయి. ముగ్గే కాదు. నచ్చిన రంగులతోనూ డిజైన్లు గీసేసుకోవచ్చు. వివిధ పరిమాణాల్లోనూ దొరుకుతున్నాయి. మీ ముంగిలికి తగ్గది ఎంచుకుంటే సరి పోతుంది. మీకూ నచ్చాయా? ఆన్‌లైన్ వేదికల్లో దొరుకుతున్నాయ్. వెతికేయండి.



## ముత్యాల ముగ్గు



24 చుక్కలు
6 వరుసలు
ఇటు అటు వదలి
6 వరకు



- కమల సంబరాజు
వెల్దండ, మహబూబ్‌నగర్



14 చుక్కలు
4 వరుసలు ,
4 వరకు సరిచుక్కలు



సి. రాజ్యలక్ష్మీ
ఎస్ఆర్‌నగర్
హైద్రాబాద్

## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396,
డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ :
cheli@vaartha.com

# ప్లీజ్.. నా బ్యాక్‌ప్యాక్ ఇచ్చేయండి!


## సోషల్‌మీడియాలో వార్నర్ వేడుకోలు



**సిడ్నీ:** సొంతమైదానంలో కెరీర్‌లో చివరిటెస్టు ఆడేందుకు ఆసీస్ స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ పసిద్ధం అయ్యాడు. పాక్‌తో ఈనెల 3నుంచి ప్రారంభం అవుతున్న టెస్టు తన కెరీర్‌లో చివరిదని ఈ ఎడమచేతి హ్యాండ్ బ్యాటర్ గతంలోనే ప్రకటించాడు. తాజాగా వన్డే ఫారానమట్‌నుంచి సైతంతప్పుకుంటున్నట్లు వెల్లడించాడు. ఈనేపథ్యంలో వార్నర్‌కు ఘనమైన వీడ్కోలు ఇచ్చేందుకు క్రికెట్ ఆసీస్ ఏర్పాట్లుచేసింది. మెల్‌బోర్న్‌నుంచి సిడ్నీ వచ్చే నరకమంలో లగేజ్‌నుంచి నాబ్యాక్‌ప్యాక్‌ను ఎవరో తీసుకున్నారు. అందులో నా పిల్లలుఅపురూపంగాచూసుకునే వస్తువులు ఉన్నాయి. అంతేకాకుండా నాకు ఇష్టమైన బ్యాగీ గ్రీన్‌క్యాప్ కూడా ఉంది. ఆక్యాప్ నాకెంతో సెంటిమెంట్. దానిని ధరించి నా చివరిటెస్టుమ్యాచ్ ఆడాలని అనుకుంటున్నా. ఎవరైనా నా బ్యాక్‌పాక్‌ను తీసుకుంటే నాకు అది ఇచ్చేమండి. నేను మీకు కొత్తబ్యాక్‌పాక్ ఇస్తా. ఎలాంటి ఇబ్బందులు పెట్టను అంటూ ఉద్వేగంగా చెప్పుకొచ్చాడు.

## ఆటకు దూరంగా చెక్ టెన్నిస్ స్టార్ పెట్రాక్విటోవా

**ప్రాగ్:** చెక్‌రిపబ్లిక్ టెన్నిస్ స్టార్, వింబుల్డన్ మాజీ ఛాంపియన్ పెట్రా క్విటోవా ప్రతిష్టాత్మక ఆస్ట్రేలియా ఓపెన్ 2024కు దూరం కానుంది. ఈ విషయాన్ని ఆమె ధృవీకరించింది. ప్రస్తుతం తాను గర్భవతిని అని అందుకే ఆటకు విరామం ఇస్తున్నట్లు తెలిపింది. కొత్త సంవత్సరంలో తాను తల్లిని కాబోతున్న వార్తను సోషల్‌మీడియాలో ఫ్యాన్స్‌తో పంచుకుంది. సోషల్‌గ్రామ్ ఫోటోను చూపిస్తూ భర్తజిరి వనెక్‌తో కలిసి ఉన్న దృశ్యాలను క్విటోవా షేర్‌చేసింది. ఈ ఏడాది వేసవిలో తమ ఇంట్లోకి బుజ్జాయి వస్తుందని హర్షం ప్రకటించింది. జీవితంలోని కొత్తదశను ఆస్వాదించేందుకు కొంతకాలం ఆటకు దూరంగా ఉండాలన్న నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. కాగా 33 ఏళ్ల పెట్రా క్విటోవా రెండుసార్లు వింబుల్డన్ విజేతగా నిలిచింది. 2011లో మారియా షరపోవాను ఓడించి 2014లో ఉజనీ బౌచర్డ్‌ను మట్టికరిపించి టైటిల్స్ సాధించింది. తనకు కోచ్‌దా వనయవహారించినజిరి వనెక్‌తోనే ప్రేమాయణం సాగించింది. చివరకు గత ఏడాది ఆతడిని పెళ్లాడింది. ఈ స్టార్ త్వరలోనే బిడ్డకు జన్మనివ్వబోతున్నారు. కాగాజనవరి 14నుంచి 28వరకూ టెన్నిస్ ఆసీస్ ఓపెన్ నిర్వహణకు షెడ్యూలు ఖరారయింది.





# ఆసీస్ చేతిలో భారత్ క్లీన్‌బౌల్డ్

## వన్డేసిరీస్ క్లీన్‌స్వీప్‌చేసిన ఆసీస్ మహిళల జట్టు

**ముంబయి:** వాంఖడే వేదికగా వుమన్ ఇండియాతో మంగళవారం జరిగిన మూడో వన్డేలో ఆస్ట్రేలియా మహిళలజట్టు 190 పరుగుల భారీ తేడాతో గెలిచింది. ఫలితంగా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను ఆసీస్ 3-0తో క్లీన్‌స్వీప్‌చేసింది. నామమాత్రంగాజరిగిన ఈమ్యాచ్‌లో ఆస్ట్రేలియా తొలుత టాస్‌గెలిచి బ్యాటింగ్‌చేసింది. ఓపెనర్ ఫోబ్ లిచ్‌ఫీల్డ్ 119పరుగులతోసెంచరీచేసి కదం తొక్కింది. ఆసీస్ నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్లనష్టానికి 338 పరుగులభారీ స్కోరుచేసింది. లిచ్‌ఫీల్డ్‌కు మరో ఓపెనర్ అలీసా హీలీ 82 పరుగులతో తన సత్తా చూపించింది. చివరకిలో ఆష్లే గార్డనర్ 30, అన్నాబెల్ సదర్లాండ్ 23, అలానా కింగ్ 26 పరుగులుచేసినా నాటౌట్‌గా నిలిచింది. జార్జియా వేర్హమ్ 11 నాటౌట్‌లతో మెరుపు ఇన్నింగ్స్‌చేసి నిప్పులు చెరిగారు. భారత బౌలర్లలో శ్రేయాంక పాటిల్ మూడు వికెట్లతో రాణించగా అమన్‌జోత్‌కౌర్‌రెండు, పూజావస్త్రాకర్ దీప్తిశర్మ తలో వికెట్‌తీసారు. అనంతరం భారీ లక్ష్యఛేదనకు దిగిన టీమిండియా జార్జియా వేర్హమ్ 3/23, మెగాన్‌షట్ 2/23, అలానా కింగ్ 2/21, అన్నాబెల్ సదర్లాండ్ 2/9 ధాటికి 32.4 ఓవర్లలో 148 పరుగులకే భారత్‌జట్టు కుప్పకూలింది. భారత ఇన్నింగ్స్‌లో స్మృతి మంధాన 29, రిచాఘోష్ 19, జెమీమా రొడ్రిగెజ్ 25, దీప్తిశర్మ 25 పూజావస్త్రాకర్ 14 పరుగులు చేసి వీరుమాత్రమే రెండంకెలు నమోదుచేసారు. ప్రస్తుత భారత పర్యటనలో ఆసీస్ తదుపరి టి20 సిరీస్ ఆడుతుంది. జనవరి ఐదు, ఏడు, తొమ్మిదవ తేదీల్లో ఇరుజట్లమధ్య మూడు మ్యాచ్‌ల సిరీస్‌జరుగుతుంది. నవీముంబయి వేదికగా ఈ మ్యాచ్‌లు జరకుగుతాయి. వన్డే సిరీస్‌కుముందు రెండుజట్లమధ్యజరిగిన ఏకైక టెస్ట్‌మానయచ్‌లో భారత్ ఆసీస్‌ను 8 వికెట్ల తేడాతో చిత్తుచేసింది.

## కొత్తరకం షాట్‌ను పరిచయం చేసిన మ్యాక్స్‌వెల్

**సిడ్నీ:** ఆసీస్ విధ్వంసకర వీరుడు గ్లెన్ మ్యాక్స్‌వెల్ టోర్నీ ఏదైనా తన మార్కు షాట్లతో విరుచుకుపడుతుంటాడు. తాజాగా బిగ్‌బాష్ లీగ్‌లోనూ ఆతడు అలాంటి వినూత్న షాట్‌నే ఆడి అందరినీ ఆకట్టుకున్నాడు. స్కూప్‌షాట్‌ను రివర్స్‌లో ఉండే ఈ షాట్ ఆడి మ్యాక్సీ బౌండరీసాధించాడు. ఈ షాట్‌ను చూసి ఆతని అభిమానులు మ్యాడ్ మ్యాక్సీ అంటూ కామెంట్లు పోస్టుచేసారు. క్రికెట్‌లో ఇదొక కొత్తరకం షాట్ అంటూ కితాబునిస్తున్నారు. ఈ షాట్‌కు సంబంధించిన విడియో నెట్టింట వైరల్ అవుతోంది. మెల్‌బోర్న్‌రెనెగేడ్స్‌తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో మ్యాక్సీ ఈ వెరైటీ షాట్ ఆడాడు. మ్యాచ్ విషయానికొస్తే పలు మార్లు వర్షం అంతరాయం కలిగించడంతో 14 ఓవర్లకు కుదించిన ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన రెనెగేడ్స్ ఏడు వికెట్లనష్టానికి 97 పరుగుల నామమాత్రపు స్కోర్‌చేసింది. ఛేదనలో మ్యాక్సవెల్‌మెరుపు ఇన్నింగ్స్‌తో 15 బంతుల్లో 32 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. రెండుఫోర్లు, మూడు సిక్సర్లు విరుచుకుపడటంతో మెల్‌బోర్న్‌స్టార్స్ మరో 11 బంతులు మిగిలి ఉండగానే కేవలం రెండు వికెట్లుమాత్రమేనష్టపోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాక్స్‌వెల్‌తోపాటు థామస్ రోజర్స్ 46 నాటౌట్‌గా నిలిచాడు. స్టార్స్ ఇన్నింగ్స్‌లో డేనియల్ లారెన్స్ ఏడు, వెబ్‌స్టర్ 14 తక్కువ స్కోర్లకే ఔట్ అయ్యారు.




# కొత్త యేడాదిలో వారిద్దరిదే హవా

## భారత్‌కు కోహ్లీ మెగాస్టార్,పాక్‌కు బాబర్ ఆజమ్

### ఇంగ్లండ్‌మాజీ కెప్టెన్ నాజర్ హుస్సేన్ ఇన్‌స్టారీల్




**న్యూఢిల్లీ:** కొత్త ఏడాదిలో అత్యుత్తమ ఆటతీరును కనబరిచే ఆటగాళ్లెవరో కూడా ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ నాజర్ హుస్సేన్ అంచనావేసాడు. భారత స్టార్ బానయటర్ విరాట్‌కోహ్లీనినాజర్ మెగాస్టార్‌గా పోల్చాడు. పాకిస్థాన్ ఆటగాడు బాబర్ ఆజమ్ 2024లోను సత్తా చాటుతాడని ఇంగ్లండ్ మాజీ సారధి వెల్లడించాడు. ఇందుకు సంబంధించిన విడియోను ఐసిసి తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టుచేసింది. నాఫస్ట్‌ఛాయిస్ కోహ్లీ, ఆతడు మెగాస్టార్ ఎలాంటి అనుమానంలేదు. కోహ్లీ 2023లో అద్భుతంగా రాణించాడు. ప్రపంచకప్‌లో అదరేసాడు. ఎన్నో రికార్డులు బ్రేక్‌చేసి ఆకర్షించాడు. కోహ్లీలాగా టెక్నికల్‌గా బ్యాటింగ్‌చేసే మరో ఆటగాడిని ఇప్పటివరకూ చూడలేదు. నేను ఎంచుకునే మరో ఆటగాడు బాబర్ ఆజామ్ ఆతడికి పాక్‌కు ఇది చాలా గొప్ప ఏడాది. పాక్‌కు బాబర్‌కీలకం. ఆతడు కెప్టెన్సీని వదులుకున్నాడు. దీనితో ఆతడిపై భారం దిగిపోయింది. ఇపుడు పాక్ తరపున బారీగాపరుగులుచేయాల్సిన భారం ఆతడిపై ఉంది. వెస్టిండీస్,యుఎస్‌ఎలో టి20ప్రపంచకప్ జరగనుంది. పొట్టిప్రపంచకప్‌లో పాక్ గతంలో ఫైనల్‌కు వచ్చింది. మరోసారి ఆప్రదర్శన చేయాలంటే బాబర్ రాణించాల్సి ఉంటుందని ఇన ఇన్‌స్టారీల్‌లో వెల్లడించాడు.

# సిరీస్ సమం చేసేందుకు టీమిండియా తహతహ

## పక్కాప్లాన్‌తో నేటి రెండో టెస్ట్‌కు రెడీ



**కేప్‌టౌన్:** సఫారీ గడ్డపైటెస్టు సిరీస్ సాధించాలనే 31 ఏళ్ల టీమిండియా కల నెరవేరలేదు. తొలిటెస్టులో కనీస పోటీకూడా ఇవ్వలేకపోయింది. రెండో టెస్టులో అయినా విజయం సాధించాలనే టీమిండియా కసిగా సాధనచేస్తోంది. సిరీస్‌ను 1-1గా సమంచేయాలన్న పట్టుదలతో ఉంది. సెంచూరియన్ తొలిటెస్టు పొరపాట్లను సరిదిద్దేందుకు రోహిత్‌సేన పక్కా ప్లాన్‌తో రెండో టెస్టులోకి దిగుతోంది. తొలిటెస్టులో బ్యాటింగ్, బౌలింగ్ రెండు విభాగాల్లో దారుణంగా విఫలం అయింది. బ్యాటింగ్‌లో కెఎల్‌రాహుల్ 101, 4, విరాట్‌కోహ్లీ 38,76 పరుగులు మినహా మిగిలిన అందరూ చేతులెత్తేసారు. సఫారీ పేసర్లను ఎదుర్కొనలేకపోయారు. ఈ దృష్టితోనే కోహ్లీ భారీ షాట్లతోప్రాక్టీస్‌చేసాడు. శ్రేయస్ అయ్యర్ బౌన్సర్లతో సాధనచేసాడు. కోహ్లీ, రాహుల్ టీమిండియాకు భరోసా ఇస్తున్నా మిగిలినవారినుంచి సహకారం లేదు. రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్‌లు దారుణంగా విఫలం అవుతున్నారు. అజింక్య,రహానే, పుజారా జట్టులోకి తీసుకోవాలన్న డిమాండ్స్ వచ్చాయి. కాగా రరెండో టెస్టుకోసం యువప్లేయర్లతోపాటు కెప్టెన్‌రోహిత్‌కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాలి. బౌలింగ్‌లో బుమ్రా మినహా మరెవ్వరూ రాణించడంలేదు షమీలేని లోటు స్పష్టంగా ఉంది. బుమ్రాకు సిరాజ్ సహకారం ఇస్తున్నా పూర్తిస్థాయి సామర్థ్యంతో బౌలింగ్ లేదు. కొత్తకుర్రాడు ప్రసిద్‌కృష్ణ తేలిపోయాడు. ఆతడిస్థానంలో ముకేష్‌కుమార్‌ను తీసుకునే ఛాన్స్ ఉంది. శార్దూల్‌ఠాకూర్‌కు మరోఛాన్స్ ఇవ్వాలని టీమిండియా యోచిస్తోంది. కెప్టెన్సీలో ఇపుడు రోహిత్ దూకుడు పెంచాలి. స్పిన్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజాకోసం రవిచంద్రన్ అశ్విన్ తన స్థానం త్యాగంచేయవచ్చు. ఏడోస్థానంలో విలువైన పరుగులుచేసే జడేజావైపే రోహిత్, రాహుల్‌ద్రవిడ్‌లు మొగ్గుచూపుతున్నారు. రోహిత్‌కెప్టెన్సీలో మరింత దూకుడు పెంచాలి. తొలి టెస్టులో బౌలర్లకు మద్దతుగా ఫీల్డర్లనుంచి ప్రోత్సాహం రాలేదు. సూరనయడి ఎఫెక్ట్‌కు అందరూ నీరసంగా కనిపించారు. కానీ సఫారీ గడ్డపై దక్షిణాఫ్రికానోడించాలంటే కెప్టెన్ రోహిత్ జట్టులో జోష్ నింపాల్సి ఉంది. కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్, జస్‌ప్రీత్‌బుమ్రా, మహ్మద్‌సిరాజ్, ముకేష్‌కుమార్‌లు ప్రసిద్‌కృష్ణ, ఆవేశ్‌ఖాన్, అభిమన్యు ఈశ్వరన్‌లు ఉంటారు.


# ఎల్ఐసికి జిఎస్‌టి నోటీసులు!

**ముంబై, జనవరి 2:** దేశంలో ప్రభుత్వ యాజమాన్యంలో నడుస్తున్న ఇన్సూరెన్స్ సంస్థ ఎల్ఐసి. ఎన్ని సంస్థలు ఈ రంగంలోకి ప్రవేశించినా ఇప్పటికే నంబర్ వన్ స్థానంలో ఎల్ఐసి కొనసాగుతోంది. తాజాగా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా భారీ మొత్తంలో జిఎస్‌టి నోటీసులను అందుకుంది. మహారాష్ట్ర డిప్యూటీ కమిషనర్ ఆఫ్ స్టేట్ టాక్సెస్ నుంచి రూ.806 కోట్లకు సంబంధించిన నోటీసులను ఎల్ఐసి అందుకుంది. వాస్తవానికి ఇవి 2017-18 కాలానికి సంబంధించినవిగా తెలుస్తోంది. ఈ డిమాండ్ నోటీసులో రూ.365.02 కోట్ల జిఎస్‌టి చెల్లింపు బకాయిలతో పాటు రూ.404.7 కోట్ల పెనాల్టీతో పాటు రూ.36.5 కోట్ల వడ్డీ చెల్లింపులు ఉన్నాయి. జిఎస్‌టి అధికారుల ప్రకారం కంపెనీ సిజిఎస్‌టి నియమాలు 37, 38 ప్రకారం ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను రివర్సల్ చేయకపోవడం, రీఇన్సూరెన్స్ నుంచి పొందే ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్‌ను రివర్సల్ చేయడం వంటి వివిధ నియమాలను బీమా దిగ్గజం పాటించలేదని వెల్లడైంది. దీనికి అదనంగా జిఎస్‌టిఆర్-3బితో ఆలస్యంగా చెల్లింపు చేయడం, స్వీకరించిన అడ్వాన్స్‌పై వడ్డీ ఫలితంగా బకాయిలను జిఎస్‌టి అధికారులు వడ్డీని జోడించారు. ఈ నోటీసులను సవాల్ చేస్తూ కమిషనర్‌కు అప్పీలు దాఖలు చేయాలని ఎల్ఐసి నిర్ణయించింది. ఈ నోటీసులకు కారణంగా ఆర్థిక, వ్యాపార కార్యకలాపాలపై ఎలాంటి భౌతిక ప్రభావం ఉండబోదని వెల్లడించింది. ఇదే క్రమంలో ఎల్ఐసి ఇటీవలి కాలంలో బీహార్, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాలకు చెందిన పన్ను అధికారుల నుంచి కూడా నోటీసులను అందుకుంది. అయితే ఇది కంపెనీ లాభదాయకతపై ప్రభావం చూపుతుందనే ఆందోళన ఇన్వెస్టర్లలో రోజురోజుకూ పెరుగుతోంది. ఈ వార్తల నేపథ్యంలో మంగళవారం ఎల్ఐసి స్టాక్ స్వల్పంగా నష్టాల్లో కొనసాగింది.




# 71 లక్షల భారత్ ఖాతాలపై వాట్సాప్ వేటు

**న్యూఢిల్లీ, జనవరి 2:** ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సాప్ గతేడాది నవంబరు నెలలో 71 లక్షల భారతీయ ఖాతాలపై నిషేధం విధించింది. తాజాగా విడుదల చేసిన యూజర్ సేఫ్టీ రిపోర్ట్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది. అశ్లీ సమాచారం, నకిలీ వార్తల వ్యాప్తి, యూజర్స్ నుంచి అందిన ఫిర్యాదులు, వినతుల ఆధారంగా 71 లక్షల ఖాతాలపై చర్యలు చేపట్టినట్లు తెలిపింది. వీటిలో 19 లక్షల ఖాతాలపై ఎలాంటి ఫిర్యాదులు అందలేదని, సంస్థ నిబంధనలు అతిక్రమించిన కారణంగా వాటిపై నిషేధం విధించినట్లు వెల్లడించింది. మరోవైపు నవంబర్‌లో యూజర్ల నుంచి 8,841 వినతులు వచ్చాయని, వాటిలో స్పామ్ ఖాతాలకు సంబంధించిన ఫిర్యాదులు, ఖాతాలపై నిషేధం, ప్రొడక్ట్ సపోర్ట్ వంటివి ఉన్నాయని తెలిపింది. యూజర్లు ఫిర్యాదులు చేసిన ఖాతాలపై యూజర్ సేఫ్టీ రిపోర్టు ఆధారంగా వాట్సాప్‌లోని కృత్రిమ మేధ ఆధారిత సాంకేతిక వ్యవస్థ చర్యలు చేపట్టినట్లు తెలిపింది. అలాగే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, అసత్యాలను ప్రచారం చేస్తున్న ఖాతాలను గుర్తించి తొలగించినట్లు నివేదికలో పేర్కొంది. వాట్సాప్ ద్వారా నకిలీ సమాచార వ్యాప్తి, వ్యక్తిగత వేధింపులను అడ్డుకోవడం, యూజర్ల వ్యక్తిగత డేటాకు భంగం వాటిల్లకుండా మెటా చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఏఐ, ఆధునిక సాంకేతికత, డేటా సైంటిస్ట్‌లు, నిపుణుల భాగస్వామ్యంలో పనిచేస్తున్నట్లు తెలిపింది. భారత ఐటినిబంధనల ప్రకారం 50 లక్షల యూజర్స్ ఉన్న ప్రతి సామాజిక మధ్యమ సంస్థ నెలవారీ రిపోర్ట్‌ను పబ్లిష్ చేయడంతో పాటు వారి నుంచి వచ్చే ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారనే వివరాలను అందులో పొందుపరచాలి. ఇందులో భాగంగానే వాట్సాప్ తాజా నివేదికను విడుదల చేసింది.




# బిఎస్ఇ, ఎన్ఎస్ఇలే టార్గెట్: పన్నూన్ హెచ్చరిక

**ముంబై, జనవరి 2:** ఖలిస్తానీ వేర్పాటువాది, సిక్స్ ఫర్ జస్టిస్ వ్యవస్థాపకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూన్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఈ సారి ఏకంగా భారత స్టాక్ మార్కెట్లను టార్గెట్ చేస్తూ బెదిరింపులకు దిగారు. 1993 ముంబై పేలుళ్ల 31వ వార్షికోత్సవం సందర్భంగా మార్చి 12న బాంబే స్టాక్ ఎక్ఛేంజ్ (బిఎస్ఇ), నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ (ఎన్ఎస్ఇ)లను లక్ష్యంగా చేసుకోవడానికి తన అనుచరులకు పిలుపునిచ్చారు. వాస్తవంగా 1993లో వరుస బాంబు పేలుళ్లలో భాగంగా బిఎస్ఇ భవనంలో ఒక కారు బాంబు పేలిన విషయం విదితమే. భారత్ ఉగ్రవాదిగా గుర్తించిన గురుపత్వంత్ సింగ్ పన్నూన్ ప్రస్తుతం భారతదేశ ఆర్థికాన్ని లక్ష్యంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా భారతీయ ఈక్విటీ మార్కెట్లలో స్టాక్‌లను డంప్ చేయాలని పిలుపునిచ్చారు. దేశీయ మార్కెట్లలో పెట్టుబడులను విక్రయించి ఆ మొత్తాన్ని అమెరికన్ స్టాక్‌లలో పెట్టుబడి పెట్టాలని ప్రజలను కోరారు. పన్నూన్ బెదిరింపులు ప్రజాభిప్రాయ సేకరణ ప్రచారంలో విఫలమైన తర్వాత ఆర్థికంగా లబ్ధి పొందే పథకంలో ఒక భాగమై ఉండవచ్చని భారతీయ ఇంటెలిజెన్స్ అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఖలిస్తాన్ నాయకుడు పన్నూన్ ఇటీవలి కాలంలో రెచ్చగొట్టే చర్యల్లో పాల్గొన్నాడు. ఇందులో భారత పార్లమెంటుపై దాడి చేస్తానని బెదిరింపు, ఉత్తర ప్రదేశ్‌లోని ముస్లింలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీని లక్ష్యంగా చేసుకోవాలని కోరడం వంటివి ఉన్నాయి. దీనిని భారత ప్రభుత్వం, దర్యాప్తు సంస్థలు చాలా సీరియస్‌గా తీసుకుంటున్నాయి. ఇప్పటికే ఉగ్రవాది ఆస్తులను ఎన్ఐఎ జప్తు చేయగా, అతనిపై నాన్-బెయిలబుల్ వారెంట్లు జారీ చేసే చర్యలు తీసుకుంది. అలాగే భారత ప్రభుత్వం చట్టవిరుద్ధ కార్యకలాపాల చట్టం యుఎపిఎ కింద అతనిని 'వ్యక్తిగత తీవ్రవాది'గా పేర్కొంది. దీనికి ముందు నవంబరులో ఖలిస్తానీ ఉగ్రవాది ఎయిరిండియా విమానాన్ని పేల్చివేస్తానని బెదిరించాడు. నవంబరు 19న విమానయాన సంస్థలో ప్రయాణించవద్దని ప్రజలను కోరాడు. అలాగే కొన్ని నెలల కిందట కెనడాలో ఖలిస్తానీ వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జర్‌ను గుర్తు తెలియని దుండగులు హతమార్చడంతో బెదిరింపులు పెరిగాయి. 2001లో ఉగ్రవాదులు పార్లమెంట్‌పై దాడి చేసి వార్షికోత్సవం జరుపుకునే డిసెంబరు 13న లేదా అంతకంటే ముందు భారత పార్లమెంటుపై దాడి చేస్తామని గత నెలలో బెదిరించారు.





# కేంద్ర వినియోగ వ్యవహారాల శాఖ కొత్త ఉత్తర్వులు

**ముంబై, జనవరి 2:** భారత వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్యాకేజింగ్ కోసం మార్గదర్శకాలు, ప్యాకేజ్ చేయబడిన వస్తువుల తయారీదారులు, దిగుమతిదారులు యూనిట్‌కు ఉత్పత్తుల ధరను పేర్కొనడాన్ని తప్పనిసరి చేసింది. దీంతో అన్ని రకాల ప్రొడక్ట్‌లు తమ ప్యాకేజ్ చేయబడిన అన్నింటిపై ఉత్పత్తి ధరను మొత్తం గరిష్ట రిటైల్ ధరతో పాటు కచ్చితమైన నెల తయారీ సంవత్సరాన్ని పేర్కొనవలసి ఉంటుంది. కొత్త నిబంధన ప్రకారం, తయారీదారులు, దిగుమతిదారులు ఇప్పుడు కిలో లేదా లీటరు కంటే ఎక్కువ బరువున్న వస్తువులకు కిలో యూనిట్ ధరను పేర్కొనాలి. అదేవిధంగా కిలో లీటరు కంటే తక్కువ బరువున్న వస్తువులకు, యూనిట్ ధర గ్రాము, మిల్లీమీటర్‌కి పేర్కొనాలి. ఒక మీటర్ కంటే ఎక్కువ పొడవుతో ముందుగా ప్యాక్ చేసిన వస్తువులకు, యూనిట్ ధర మీటరుకు ఉంటుంది. ఒక మీటరు కంటే తక్కువ వస్తువులకు సెంటీ మీటరు ధర అని ఉంటుంది. 'సంఖ్య ద్వారా విక్రయించబడిన వస్తువుల కోసం యూనిట్ సంఖ్య, ముక్క, జత, సెట్, ప్యాకేజీలోని పరిమాణాన్ని సూచించే విధంగా తెలపాలని నోటీసులో పేర్కొన్నారు. ఆర్డర్ అమలులో మరింత జాప్యం కోసం ఇంకా అభ్యర్థనలు ఉన్నప్పటికీ, మేము వాటిని ఇకపై వేచి చూడలేమని సిద్ధంగా ఉన్నవారు ఇప్పటికే అవసరమైన మార్పులు చేశారని అధికారి తెలిపారు.

# వాణిజ్యం


## లోన్ డిఫాల్ట్ పెనాల్టీల వాయిదా..

**న్యూఢిల్లీ, జనవరి 2:** చాలా మంది బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక సంస్థల నుంచి అవసరాల కోసం తీసుకునే రుణాలను సకాలంలో తిరిగి చెల్లించడంలో పలుమార్లు విఫలమవుతుంటారు. ఇలాంటి వారికి ప్రస్తుతం రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తీసుకున్న నిర్ణయం కొంతకాలం ఊరటను కలిగించనుందని తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో చాలా మంది ప్రజలు వివిధ అవసరాల కోసం విరివిగా లోన్స్ తీసుకుంటున్నారు. వీటిలో ఎక్కువగా పర్సనల్ లోన్స్, హోమ్ లోన్స్ ఎక్కువగా ఉంటున్నాయి. అయితే వివిధ ఇబ్బందుల వల్ల సకాలంలో రుణ చెల్లింపులు చేయలేక డిఫాల్ట్ అయిన వారిపై కొత్త పెనాల్టీ ఛార్జీల నిబంధనల అమలును వాయిదా వేసింది. వాస్తవానికి జనవరి 1 నుంచి అమల్లోకి రావాల్సిన ఛార్జీలను ఏప్రిల్ 1కి వాయిదా వేయబడ్డాయి. అయితే ఈ రూల్స్ కొత్తగా లోన్ తీసుకునేవారికి మాత్రమే. కొత్తగా రుణాలు తీసుకునేవారికి నయా పెనాల్టీ రూల్స్ జూన్ 30, 2024 నుంచి అమలు చేయబడనున్నాయి. దీనికి సంబంధించిన వివరాలను రిజర్వ్ బ్యాంకు నోటిపై చేసింది. లోన్ పేమెంట్ చెల్లించలేక డిఫాల్ట్ అయిన సందర్భంలో బ్యాంకులు పెనాల్టీ వడ్డీరేట్లు విధించకుండా ఈ కొత్త నిర్ణయం ఉపయోగపడుతుంది. అంటే లోన్ చెల్లించలేని వారికి అదనపువడ్డీభారం మరో మూడు నెలల పాటు కొత్త రూల్స్ ప్రకారం ఉండదు. ఏప్రిల్ 1, 2024 నుంచి తీసుకునే కొత్త లోన్స్‌కి మాత్రమే ఈ రూల్స్ అమలు చేయాల్సి ఉంటుంది. అయితే ఇప్పటికే తీసుకున్న రుణాల విషయంలో ఈ సదుపాయం గురించి ఎలాంటి ప్రకటన చేయలేదు. లోన్ చెల్లించలేని వారిపై విధించే ఛార్జీలే పెనాల్టీ ఛార్జీలు. అయితే ఇవి వడ్డీ రూపంలో ఉండకూడదని, కేవలం పెనాల్టీగానే ఉండాలని రిజర్వ్ బ్యాంకు గత యేడాది విడుదల చేసిన మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. పెనాల్టీ ఛార్జీలపైనే మళ్లీ వడ్డీ లెక్కించకూడదు. అలాగే వ్యాపారేతర రుణాలను వ్యక్తులకు మంజూరు చేసినప్పుడు సంస్థలతో పోలిస్తే వారిపై విధించే ఛార్జీలు తక్కువగా ఉండాలి.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 379.46 పాయింట్లు క్షీణించి 71,892.48 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 76.10 పాయింట్లు నష్టపోయి 21,665.80 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ బ్యాంకు సూచి 473 పాయింట్లు, నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 83 పాయింట్లు నష్టపోయింది. అలాగే స్మాల్‌క్యాప్ స్టాక్‌లలో కొనసాగుతున్న బూమ్ విషయం కూడా ఇన్వెస్టర్లను కొంత ఆందోళనలకు గురిచేస్తోంది. ముందుగా బేర్స్ రంగంలోకి దిగడంతో ఆందోళనలు నెలకొన్నాయి. దీనికి తోడు మరి కొద్ది రోజుల్లో విడుదల కానున్న మూడో త్రైమాసిక ఫలితాలు ఆశించిన దానికంటే నిరాశకు దారితీయొచ్చని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. అలాగే ఎర్ర సముద్రం అంతరాయాలపై దీర్ఘకాలిక ఆందోళనలు ప్రపంచ సరఫరా గొలుసుకులు, సరుకు రవాణా ఖర్చులకు స్వల్పకాలిక నష్టాలను కలిగిస్తుందన్నందున అధిక స్థాయిలలో ప్రాఫిట్-బుకింగ్ కనిపించిందని కూడా మార్కెట్ నిపుణులు వెల్లడించారు. ఎన్ఎస్‌లో దివీస్ ల్యాబ్, అదానీ పోర్ట్స్, సన్‌ఫార్మా, కోల్ ఇండియా, సిప్లా, డాక్టర్ రెడ్డీస్, బజాజ్‌ఫైనాన్స్, టాటాకన్స్యూమర్, హిండాల్కో, ఓఎన్‌జిసి, ఎయిర్‌టెల్, బిపిసిఎల్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఐటిసి, ఎస్‌బిఐ లైఫ్, యుపిఎల్ వంటి కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐషర్ మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్అండ్‌టి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, విప్రో, హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, గ్రాసిమ్ ఇండియా, ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, మారుతి సుజుకి, టిసిఎస్, యాక్సిస్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హీరోమోటోకార్ప్ వంటి కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.